ఆంధ్ర సచిత్ర వార పత్రిక

40. పైసె

29-1-7





అందరికీ మొనగాడు'లో భారతి

కాలానికి అందని కోణంగా ఈ వారం రాజధాని కబుర్లు వెయ్య లేక పోతున్నాము. —సం

'కాకులు' కర్తకు జవాబు

'కాకులు' కథల పుస్తకం సమీక్షపై కర్త గారి లేఖ [22—1—71] చూశాను. కథ టెక్నిక్కు, అంతర్యం బోధించారు., మంచిది. తమని 'ఉత్తమ' కథావిశలని చెప్పుకోవటంలోనే రచయిత కీర్తికాంక్ష వెల్లడవుతున్నది. కథల్ని గురించి ఉన్న దున్నట్టు చెబితే వారు బాధపడటం సహజం. ఇంతకు మించి వారి మనస్తత్వాన్ని పట్టి చూడ వవసరం లేదు. వారన్నట్టు— వాది 'తెలిసీ తెలి యని ప్రాయమే కావచ్చు.

బాధతో రచయిత వన్నేమన్నా ఇబ్బందిలేదు కాని, ఆయన పత్రికాధిపతులకు చేసిన హెచ్చరిక వినం గానే తప్పుదోవ పట్టింది. మాటకు మాట తెగులు కాబట్టి కర్తగారి బాబుకి జవాబివ్వటం దండుగ.

ఉత్తరాలు

ఈ కథకుడు ఇక ముందు తన 'ఉత్తమ' సాహి త్యాన్ని పత్రికలకి పంపేటప్పుడు 'అనుకూలమైన సమీక్షనే అపేక్షిస్తా' అని అర్థించడం అగత్యం.

—శివకుమార్

తిక్కన కాంస్య విగ్రహం

తిక్కన కళానమితివారు తిక్కన కాంస్య విగ్ర హమును ప్రతిష్ఠించ బూనుకొనుట ముదావ హము. యీ కీర్తి యింతవరకు ఎవ్వరికి దక్క లేదు. అయితే నాకు క్రిందటి వారపత్రికలో ప్రకటించిన లేఖలోని పేర్లు చూడగా అందులో స్థానికంగా గుంటూరులో ప్రసిద్ధులైన మాధవ రాయశర్మ, డా. యస్వీజోగారావు, ప్రభృతుల పేర్లుగాని విశ్వనాథవారి పేరుగాని కనిపించుట లేదు.

కోసం తెలియజేస్తున్నాను.

వి. యస్. నారాయణ [బందరు]

*   *   *

తిక్కన సోమయాజి కాంస్య విగ్రహ ప్రతిష్ఠ చేసే ఆశయంతో గుంటూరులో 'తిక్కన కళా భారతి' అనే సాహిత్య సంస్థ స్థాపించబడినట్లు మీ పత్రికలో చదివి చాలా సంతోషించాను. ఈ సందర్భంలో నాకు తోచిన సూచనలు కొన్ని చేయ దలిచాను.

ఆధునికాంధ్ర దేశంలో శిల్పకళ హీనదశలో ఉంది. ఏ వూరు వెళ్ళి చూసినా బోడితలల గాంధీ తాత విగ్రహాలు, ఆకారం సరిగా లేని స్థానిక కాంగ్రెసు నాయకుల విగ్రహాలు తప్ప ఎన్నదగిన శిల్పం ఎక్కడా కనిపించడంలేదు. ఈమధ్య విశాఖ పట్నంలో కొత్తగా కట్టిన సినిమా థియేటరు ముందు వుంచిన గ్రీకుయోధుని భారీవిగ్రహాన్ని చూస్తే నాకు దుఃఖం ఆగలేదు. ఆ శిల్పంలో చేతులు, కాళ్ళు వుండవలసిన రీతిలో లేవు. పైగా మొహం థియేటరువైపు, వీపు మెయిన్‌రోడ్డు వైపు వుండేలా అమర్చారు. ఇప్పుడు కొత్తగా ఎవరైనా ఎక్కడైనా విగ్రహాలు నెలకొల్పదలిస్తే, అందులో చెయ్యి తిరిగిన వారిని సంప్రదించి, రూప నిర్ణయం చేసి భారీవిత్తున, ఆకర్షణీయంగా వుండేటట్లూ, అది పట్నానికే శోభను, వ్యక్తిత్వాన్ని సమకూర్చే విధంగా వుండేటట్లూ రూపొందించడం మంచిది. లేకుంటే పూర్తిగా మానెయ్యడమే మంచిది. బొంబాయి అంటే 'గేట్ వే ఆఫ్ ఇండియా' గుర్తుకు వచ్చినట్లు, ఢిల్లీ అంటే 'కుతుబ్‌మినార్' గుర్తుకు వచ్చినట్లు. హైదరాబాదు అంటే, 'చార్మినార్' గుర్తుకు వచ్చినట్లు వుండాలి. ఒక మంచి విగ్రహాన్ని చేయించి నాలుగు సందులు కలిసే చోట నెలకొల్పినా, ఒక పెత్త విగ్రహాన్ని ప్రసిద్ధ మైన హాలులో నెలకొల్పినా కూడా అభాసు పాలు అవుతుంది. ఇప్పుడు ఆంధ్రప్రభుత్వం ఆంధ్రలోని ముఖ్యపట్టణాలలో ఆడిటోరియంలను నిర్మించడానికి పూనుకుంటున్నట్లు వార్తలు వస్తు న్నాయి కాబట్టి, గుంటూరులో కట్టబోయే ఆడిటోరియంకు 'తిక్కన కళాభారతి' అని పేరు పెట్టి దాని ముందు బ్రహ్మాండమైన విగ్రహాన్ని నెలకొల్పితే ఇంకా బావుంటుంది. సినిమారంగంలో వున్న వాళ్ళు కదిలి ఒక కార్యక్రమాన్ని రూపొం దించుకుని పనిచేస్తే భారీవిత్తున విధులు సమ కూడగలవని నా అభిప్రాయం.

కేయుల్మూర్తి [హైదరాబాద్]

సినిమా

ఈవారం 25—12—70 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో హీరో అక్కినేని యింటర్‌వ్యూ చదివి చాలా ఆనందపరచింది. హీరో అక్కినేని నాగేశ్వరరావుగారు నిజజీవితంలో, నటనలో ఎంత హుందాగా వుంటారో 'యింటర్వ్యూ'లో కూడా అంత హుందాగా జవాబు లిచ్చారు— 'జియో నాగేశ్వరరావ్ హజార్ బరస్'

శ్రీమతి అల్లచెర్వు అన్నపూర్ణ [గుంతకల్లు]






చెట్టా పట్టా లేసుకుని చెల్లీ నేనూ వెళ్లాము
కొట్లో మిఠాయి చూశాము కొందామని అనుకున్నాము
న్యూట్రీన్ నావల్టీ నే నడిగా **న్యూట్రీన్** కాండీ తన కంది
తగవు తెమలక యిద్దరమూ దెబ్బలాట మొదలెట్టాము

తియ్యని పాఠం

న్యూట్రీన్ చెవులాయ్ వచ్చి చూసింది
తగవుకూడదని చెప్పింది
కాండీ, టాఫీ, క్రంచ్, నావల్టీ
న్యూట్రీన్ లోగల వెన్నో వెరైటీ
దేనికదే మీ నోటికి విందు
న్యూట్రీన్ తయారులన్నీ పసందు
చెవులాయ్ చెప్పిన మాటే సత్యం
న్యూట్రీన్ మిఠాయి తినండి నిత్యం



nutrine

న్యూట్రీన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు (ఆం.ప్ర)

NCM-14 TR.

ఉత్తరాలు

ముఖచిత్రం

ఈ వారం దేవానంద్ ముఖచిత్రంగా వచ్చిన వారపత్రిక చాలా బాగుంది. వింత వింత వార్తలు మాకు అందిస్తున్నారు. కథల స్థాయి కొంచెం పెరిగిందనే చెప్పాలి. 'సన్యాసి స్వగతం' 'ఇది కథ కాదు' ప్రత్యేక స్థాయిగా ఉన్నాయి. పాఠకులు ప్రేమ కథలతో విసిగిపోయారు. ఇది కథకాదు—నిజంగా కథ కాదేమో. నేటి సమాజంలో మనకు రోజూ కనిపించే మనుషులే ఉన్నారు. ఒక్క చక్రవర్తి పాత్ర (నేను) తప్ప తక్కిన పాత్రలన్నీ చాల చిన్నవే అయినా సజీవంగా ఉన్నాయి. చక్రవర్తి పాత్ర మాత్రం కలకాలం నిలుస్తుంది. ఆ పాత్ర ద్వారా రచయిత చెప్పిన మతసామరస్యం ఆచరణ యోగ్యంగా ఉంది. సమాజానికి దారి చూపగల ఇలాంటి కథలు కావాలి.

టి. విజయలక్ష్మి, కె గోపాలరావు, కె. సుశీల, [విజయనగరం]

వ్యాసాలు

25—12—70 వారపత్రిక చదివిన తర్వాత ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది. స్వప్న [దేవి] గారి లేఖ చాలా విడ్డూరంగా ఉన్నది. ఒక విజ్ఞాన శాస్త్రవేత్త గురించి ఒకనటుని ద్వేషించడం మంచిదికాదు. వ్యాసంలో డా. సి. వి. రామన్ గారికి సాహిత్యం అంటే ఇష్టం అని స్వప్నగారు పేర్కొన్నారు. ఆమెకు ఈ విషయం తెలియదట! చదువుకున్న ప్రతి విద్యార్థి విద్యార్థినిలకు రామన్ గారి గూర్చి తెలుసు. భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు ఇచ్చి సత్కరించి, ద్విశత చిత్రపరి పూర్ణుడైన, ముక్కోటి ఆంధ్రులకు ప్రియమైన, ప్రపంచ చలన చిత్ర పరిశ్రమలో కళామతల్లి సేవ, ప్రజాసేవ మొదలగునవి ఏనటుడు చేయని కార్యాన్ని తలపెట్టిన ఒక ఆంధ్ర కళాకారుడుని విమర్శించటం చాలా విచారం. ఇక స్వప్నగారు నటుడు ప్రజాసేవ మొదలు పెట్ట లేదన్నారు. పరిశ్రమలో తానొక్కడే ఏకాకియై జోలిపట్టి నిధులని ప్రోగుచేసి శాస్త్రిజీకి సమర్పించిన విషయం జగమెరిగిన సత్యం. ఇది ప్రజాసేవకాదా? శాస్త్రిజీ, నెహ్రూ, విశ్వేశ్వరయ్యగార్లు మరణించినప్పుడు 15 రోజులు సంతాప దినాలు అని వ్యాసకర్త పేర్కొన్నారు. నిజానికి ఒకరోజుకూడా సెలవు యివ్వలేదు.

మేకా కృష్ణమూర్తి, [కోరుకొల్లు] ●

పై వారమే:
పాఠకుల ప్రశ్నలకి
జయలలిత
జవాబులు!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 29—1—'71

శ్రీసాధారణనామ సం॥ మాఘమాసం॥ శుద్ధ తదియ

సంపుటము: 64 సంచిక: 22

స్థాపితము: 1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	26 00
6 మాసముల చందా	13 00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం
"జవాబ్" చిత్రంలో శీనాచందావాకర్

కథలు:


చల్లనిమంట	— 12
మూగవోయిన మురళి	— 17
ఎవరు నీచులు?	— 32
కోరిక	— 48

సీరియల్ నవలలు:

అతని లక్ష్యం	— 24
మల్లెలు-ఎర్రగులాబీలు	— 40

వ్యాసాలు, శీర్షికలు. సినిమా:

ఉత్తరాలు—2, ఈమెన్ కార్టూన్ — 5, పొగతాగటంవల్ల ప్రమాదాలు! — 6, ముగ్గురు మూర్ఖులు — 8, ఒకవారం విపరీతం — 11, మీరు–మీ మనస్సు — 15, ప్రశ్నావళి—16, ప్రైమరీ కాంప్లెక్స్ — 23, డైమండ్ బ్యూజ్ —30, వారఫలం—39, లేదేదీ కవితా వస్తువు [గేయం] — 46, ధర్మపథం— 47, డాక్టర్ కబుర్లు — 53, చిత్రసమీక్ష — 55, విజయలలితతో ఇంటర్వ్యూ—56, సినిమా — 57, ఒకే ఊరిలో వియ్యమందుతున్న హీరోలు—58, మీకు తెలుసా? సినిమాడైరీ — 60, వాణిశ్రీ ఇంటికి వైజయంతిమాల విజయం—62, పిచ్చాపాటీ, అవీ..ఇవీ—64.



ఈ పాత డొక్కు బస్సు ఇంకా ఎంత కాలం పని చేస్తుంది?
కామన్‌వెల్తు
జాతికి సంబంధించిన ఉద్రేకాలు
పరస్పర మాత్సర్యాలు
1971 లో
కాశ్మీర్ పరిస్థితి
గ్రామీణ రాజకీయవాదులకి మనం ఇప్పుడు ఆటబొమ్మలంగా తయారయ్యాము
మాజీ సంస్థానాధీశ్వరులు — అప్పుడు
40 నుంచి 45 నియోజకవర్గాలలో పోటీ చేసి విజయాన్ని సాధిస్తాము
ఇప్పుడు

పొగ తాగటం వల్ల ప్రమాదాలు

* భారతదేశం ప్రపంచంలో పొగాకు ఉత్పత్తి చేసే దేశాలలో మూడవది—అమెరికా, చైనాల తర్వాత.

* 1967—68 లో భారతదేశంలో ఉత్పత్తి అయిన పొగాకు మొత్తం 34.4 కోట్ల కిలోగ్రాములని అంచనా.

* భారతదేశంలో పొగాకు ఉత్పత్తిలో అగ్రస్థానం ఆంధ్రప్రదేశానిదే. (15.5 కోట్ల కిలోగ్రాములు.)

* మండిపొగాకు ఎగుమతివల్ల 1968—69 లో రు. 33.2 కోట్లు వచ్చాయి.

* 1968 లో భారతదేశంలో 6000 కోట్ల సిగరెట్లు తయారు అయ్యాయి. బీడీల సంఖ్య దీనికి నాలుగురెట్లు.

పొగతాగటం గురించి తెలుగులో వ్రాయ వలసి వచ్చినప్పుడెల్లా గిరీశం ఉదహరించిన పద్యంలో 'పొగతాగనివాడు దున్నపోతై పుట్టున్' అన్న పంక్తి గుర్తుకి వస్తుంది! అమృతమ్ పొంగి భూమిమీద పడి పొగచెట్టయి జన్మించి ఉండవచ్చు కాని ఆధునిక పరిశోధనలవల్ల మనకి క్రమ క్రమంగా తెలిసే దేమిటంటే — పొగచెట్టువల్ల మృతులసంఖ్య పెరుగుతూ వస్తోంది, అని...

ఒకప్పుడు పొగాకుకి మందుగుణాలు ఉన్నాయని నమ్మేవారని చదువుతాము. ఇప్పటికీ ఆఫ్రికాలో కొందరు 'చుట్ట కాల్చ' మంటారు. (ఇది పనిచేస్తుందో లేదో ఎవరికీ తెలియదు!) కాని ఈ రకంగా ఆలోచించేవారి సంఖ్య బాగా తగ్గిపోతూ రావటమేకాక అసలు పొగతాగటం వల్లనే 'కాన్సర్' లేక పుట్టకురుపువ్యాధి వచ్చే అవకాశాలు హెచ్చుఅన్న నమ్మకం క్రమంగా బలపడుతూ వచ్చింది.

ఈ నమ్మకం సరయినదికాదని వాదించే వారు లేకపోలేదు. పొగ వ్యాపారం చేసే సంస్థలకి సంబంధించిన వారు వారిలో అధికులు అయిఉండవచ్చు; అసలు పొగ తాగేవారిలోనే చాలా మంది తమకి నచ్చని దానిని కాదనేందుకు ఈ విధంగా వాదించటానికి పూనుకుంటూ ఉండవచ్చు!


ఈ నెలలో బ్రిటన్‌లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్‌వారు వెలువరించిన నివేదిక ఒకటి స్పష్టంగా పొగతాగటంవల్ల, ప్రత్యేకంగా సిగరెట్లు కాల్చడంవల్ల వచ్చే ప్రమాదాలని వివరించింది. (ఇది ఆ సంస్థ మొదటి నివేదికకాదు. 1962 లోనే ఒక నివేదిక వెలువరించింది.)

ఆ నివేదికలోని ముఖ్యాంశాలు కొన్ని ఈ పేజీలలోనే మరొకచోట కనిపిస్తాయి. మరికొన్ని అంశాలు.

* సిగరెట్లు కాల్చేవారు కాల్చని వారి కన్నా త్వరగా జబ్బులకి గురిఅవుతారు.

* సిగరెట్లు కాల్చేవారికి ఊపిరితిత్తుల జబ్బులు కాల్చనివారికన్నా అధికం.

* * ఎన్నో సంవత్సరాలు పొగ తాగినా,



బ్రిటన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిసిషియన్స్ నివేదిక!

రాయల్‌కాలేజ్ ఆఫ్ ఫిసిషియన్స్ నివేదికలోని కొన్ని అంశాలు:

* ఏటా బ్రిటన్‌లో 35-64 సంవత్సరాలలో చనిపోయే మగవారిలో 20,000 మంది పయిగా సిగరెట్లు కాలవటంవల్ల మరణించేవారు ఉన్నారు.

* పొగతాగని వారికన్నా సిగరెట్లు కాల్చేవారు మధ్యవయస్సులో చనిపోయే అవకాశం రెండురెట్లు.

* బాగా పొగతాగేవారిలో 40 శాతం 65 సంవత్సరాలలోగా చనిపోతారు.

తర్వాత మానినట్లయితే కేన్సర్ ప్రమాదం తగ్గుతుంది.

* * పయిప్‌లు; చుట్టలు సిగరెట్లంత ప్రమాదకరం కావు.

* కడుపుతోఉన్న ఆడవారు పొగతాగితే వారికి పుట్టేపిల్లలు కొంచెం తక్కువ బరువు ఉంటారు.

* కేన్సర్ మాత్రమేకాక గుండెజబ్బు కూడా సిగరెట్లు కాల్చేవారిలో అధికం.

ఇంత సమాచారం వెలువడినతర్వాత సిగరెట్ల వాడకంతగ్గే ఉద్యమాలు పెరుగుతాయని కొందరు అనుకోవచ్చు. కాని, బ్రిటిషు ప్రభుత్వం ప్రస్తుతం 'పొగతాగటంవల్ల వచ్చే ప్రమాదాల'ని గురించి కేవలం ఒక లక్ష పవున్లు మాత్రమే మంజూరుచేసింది. (రోడ్లమీద ప్రమాదాలని గురించి 130 కోట్ల పవున్లు కర్చు అవుతున్నాయి!) అంతేకాక, పొగాకు పరిశ్రమ చాలా పెద్దది, దాని ప్రతినిధులు ఎంతో పలుకుబడి కలవారు. అందుచేత, ప్రస్తుతానికి పొగాకు కంపెనీలవారిని ప్రభుత్వం కోరబోయేది ఏమయి ఉంటుందంటే, 'సిగరెట్టు పాకెట్లమీద లోపలి పొగాకులో నికోటిన్ శాతం ఎంత ఉంటుందో ప్రకటించ'మని.

బహిరంగ ప్రదేశాలలో సిగరెట్ల ప్రకటలు కూడా తగ్గించవచ్చు. బస్సులలో, రయిలుబళ్లలో, స్టేషన్‌లలో నిషేధించవచ్చు. సిగరెట్టు పాకెట్లతో కూపన్లుపెట్టి బహుమతులు ఇచ్చే 'స్కీమ్‌'లని తగ్గించవచ్చు


ఇక 'రాయల్ కాలేజ్' వారు భీమా కంపెనీలు కూడా పొగతాగేవారి పాలిసీలమీద ప్రీమియమ్‌లు పెంచాలని కూడా సూచించారు.

అమెరికా; బ్రిటన్‌వంటి దేశాలలో పొగతాగటం భారతదేశంకన్నా హెచ్చు. కాని, అక్కడ ఎందరో ఈ ప్రమాదాలని గుర్తించి తగిన చర్యలు తీసుకొనటానికి ప్రయత్నిస్తున్నారు.

మన భారతదేశంలో పరిస్థితే వేరు; ప్రజల శ్రేయస్సుని గురించి నిరంతరం మాట్లాడే నాయకులు దీనిని గురించి పట్టించుకున్నట్లు కనిపించదు (శ్రీ రాజాజీగారుమాత్రం 'స్వరాజ్య' పత్రికలో తరచు సిగరెట్ల వాడకాన్ని ఖండించే బొమ్మలు వేయిస్తున్నట్లు తోస్తుంది.)

వీరి ఉదాసీనమయిన ధోరణి ఇలా ఉండగా భారతదేశంలోని సిగరెట్టు కంపెనీలవారు తమ వ్యాపారమే కాని ప్రజల ఆరోగ్యం ప్రధానం కాదన్నట్లు ప్రకటనలు చేస్తున్నారు...


—ఒక విలేఖరి



ముగ్గురు మూర్ఖులు

కాదు సుమా కథ కాదు సుమా

* మహేష్ *



'నువ్వు చెప్పినమాట దినేష్‌సింగ్ విషయంలో నిజమే అనుకో. అయినా 'ప్రమాదో ధీమతా మపి' అని పెద్దలు అన్నట్లుగా బుద్ధిమంతులుకూడా ఒక్కొక్కసారి పొరబాటు చేయవచ్చును. అందుచేత నువ్వు దినేష్‌సింగ్ యేదో ఒకసారి అన్న మాటను తీసికొని మొత్తం మంత్రులందరను ఈ విధంగా అనడం బాగాలేదు.

'మంత్రులందరూ యిలాగే ఉన్నారు' అని నేను అనలేదు. మంత్రుల్లో యిటువంటి వారుకూడా ఉన్నారు' అనే నేను అంటున్నాను. అయినా 1969 వ సంవత్సరంలో జరిగిన అధ్యక్షపదవికి జరిగిన యెన్నికలో వోటింగు వివరాలను చూసినట్లయితే నువ్వు నా మాటకు అడ్డు చెప్పవు' అన్నాడు చూడామణి.

'ఏమిటి ఆ వోటింగు వివరాలు ? అని చంద్రలావు ప్రశ్నించగా చూడామణి తిరిగిచెప్పడం ప్రారంభించాడు.

'1969 వ సంవత్సరంలో జరిగిన అధ్యక్షపదవి యెన్నికలో 745 మంది పార్లమెంటు సభ్యులు వోటింగులో పాల్గొన్నారు. అందులో 9 వోట్లు చెల్లలేదు. అంటే పార్లమెంటు సభ్యుల్లో తొమ్మండుగురికి వోటు చెయ్యడంకూడా తెలియదని దీనివల్లను రుజువు అవుతున్నది కదా!

ఆ ఎన్నికలో చెల్లని వోట్ల వివరాలు

	మొత్తం వోట్లు	పోలైన వోట్లు	చెల్లని వోట్లు
పార్లమెంటు	747	745	9
ఆంధ్రప్రదేశ్	286	282	9
అస్సాం	115	112	6
బీహార్	318	317	4
గుజరాత్	168	168	1
హర్యానా	78	78	–
జమ్ము—కాశ్మీరు	71	70	2
కేరళ	130	127	3
మధ్యప్రదేశ్	291	277	4
మహారాష్ట్ర	268	268	2
మైసూరు	214	214	6
నాగాలాండు	52	50	7
ఒరిస్సా	139	133	5
పంజాబ్	104	101	3
రాజస్థాన్	182	180	6
తమిళనాడు	233	230	6
ఉత్తరప్రదేశ్	425	422	6
పశ్చిమ బెంగాల్	279	274	1
			80

మన దేశంలోని పార్లమెంటు సభ్యుల్లోను, రాష్ట్రాల అసెంబ్లీ సభ్యుల్లోను వోటు వెయ్యడం చేతకానివాళ్లు 80 మంది వున్నారు.

వోటు వెయ్యడం తెలియని సభ్యులు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తొమ్మండుగురు ఉన్నారు. ఈ విషయంలో ఆంధ్రదేశ్ మిగిలిన రాష్ట్రాలకు నాయకత్వం వహిస్తున్నది. ఇది ఆంధ్రులందరూ గర్వించదగ్గ విషయం'

అందుచేత ఈ సారి వోట్లు వేయమని యే అభ్యర్థి అయినా వోటర్ల వద్దకు వచ్చినప్పుడు వోటర్లు అభ్యర్థిని ఈ ప్రశ్న వేయడం మంచిది.

'అయ్యా! మా వోట్లను నీకు వేయమని అడుగుతున్నావు కాని అసలు నీకు

వోటువేయడం వచ్చునా ?'

సరే ఈ విషయం యిక్కడతో అవు. వోటువెయ్యడం చేతకానివాళ్ళు పార్లమెంటులోను అసెంబ్లీల్లోను ఉన్నారు కదా! అటువంటప్పుడు నేను యిదివరకు చెప్పిన కథల్లో మాదిరిగా మంత్రులు ప్రవర్తించడంలో ఆశ్చర్యం యేమిటి ఉన్నది? అని ప్రశ్నించాడు చూడామణి.

'నువ్వు మంత్రులగురించి చెప్పిన విషయాలు కేవలం కథల్లాగ ఉన్నాయి. కాబట్టి వాటినినమ్మడం కష్టం' అని ఖచ్చితంగా అన్నాడు చంద్రరావు.

'ఎలాగ అయితే నమ్మకం కలుగుతుంది ?'

'మేము కొన్నికథలు, సంఘటనలు చెపుతాము. ఆ కథల్లో మాదిరిగా ప్రభుత్వం, మంత్రులు ఎప్పుడు ప్రవర్తించారో నువ్వు చెప్పినట్లయితే మాకు నమ్మకంకలుగుతుంది' అని చిదంబరం అన్నాడు మధ్యవర్తిగా.

'అలాగే చెప్పండి' అని చూడామణి చిదంబరం చెప్పిన షరతుకు అంగీకరించగా, చంద్రరావు చెప్పడం ప్రారంభించాడు.

'పూర్వం ఒకరాజు ఉండేవాడు. ఆ రాజుకు ఒక మంత్రి ఉండేవాడు. ఒకప్పుడు రాజు తీర్థయాత్రకు రాజ్య పరిపాలనను మంత్రికి అప్పగించాడు. ఆ రాజుకు అయిదారేళ్ళ వయస్సుగల కొడుకు ఉన్నాడు. ఆ రాజపుత్రుడు తండ్రితో తీర్థయాత్రకు వెళ్ళలేదు.

ఆ సమయంలో రాజపుత్రుణ్ని ఒక పాము కాటువేసింది. వెంటనే మంత్రి వైద్యులకు కబురు పంపించాడు.

పాము కాటువేస్తే యేమిటి జరుగుతుంది ? అని మంత్రి 'వైద్యుల్ని ప్రశ్నించాడు.

'ఆ పాముకాటు విషం తలకు యెక్కుతుంది.'

'సర్వేషు గాత్రేషు శిరః ప్రధానం' అన్నారు పెద్దలు. అన్ని అవయవాల్లోను తల ముఖ్యమైనది. కాబట్టి తలకు విషం యెక్కకుండా ముందుగానే రాజపుత్రుని తలను ఖండించి దూరంగా పెట్టడం మంచిది' అన్నాడు మంత్రి.

'తలను ఖండిస్తే ప్రాణమే పోతుంది. ప్రాణం పోయినా తరువాత తలతో ప్రయోజనం యేమిటి ఉంది? అని అక్కడ ఉన్న వారు మంత్రిని ప్రశ్నించారు

'ప్రాణం పోయినాసరే తలకుమాత్రం విషం యెక్కకూడదు' అని మంత్రి మొండి పట్టుపట్టి రాజపుత్రుని శిరస్సును ఖండించివేశాడు.

చూశావా? 'తలకు విషం యెక్కకుండా చూడాలి' అని మంత్రి మొదట అన్నమాట సరియైనదే. అసలు తలకు విషం యెక్కకుండా చూడడం దేనికి? ప్రాణరక్షణకే కదా! శిరస్సును ఖండించడంవల్ల ప్రాణమే పోయినప్పుడు తరువాత తలతో నిమిత్తం యేమిటి? ఈ వివేకంలేకుండా ఆ మంత్రి ప్రవర్తించాడు.

ఆ మంత్రిమాదిరిగా మన ప్రభుత్వం యెప్పుడు ప్రవర్తించిందో వివరించు అన్నాడు చంద్రరావు.

'మనదేశంలో సోషలిజాన్ని స్థాపిస్తానని ప్రధాన మంత్రిణి ఇందిరాగాంధీ అంటున్నది. ఆ మాట బాగానే ఉన్నది కాని సోషలిజాన్ని స్థాపించడం ప్రజల శ్రేయస్సుకే కదా! అయినప్పుడు ప్రజల ప్రాణాల్ని రక్షించడం సోషలిజాన్ని స్థాపించడంకంటే ముఖ్యమైనది కదా!

పశ్చిమ బెంగాల్లోను ముఖ్యంగా కలకత్తా పట్నంలోను ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది రోజాకు మూడు నాలుగు హత్యలు జరిగిపోతున్నాయి. కాని ఆ విషయం గురించి ప్రధాన మంత్రిణి పట్టించుకోవడం లేదు.

పశ్చిమ బెంగాలు ప్రస్తుతం అధ్యక్షుని పరిపాలనలో అనగా కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో ఉంది. కేంద్రప్రభుత్వంలో ఇందిరాగాంధీయే దేశీయాంగమంత్రి అందు చేత కలకత్తాలో ప్రజల ప్రాణాల్ని రక్షించడం ఆమె బాధ్యత కాదా? అయినా ఆమె యీ విషయంలో తగిన శ్రద్ధ తీసికొనకుండా సోషలిజాన్ని గురించి ఉపన్యసించడం లేదా?

ఈ పరిస్థితిలో

'ప్రాణం పోయినా సరేగాని తలకు విషం యెక్కకుండా చూడాలి' అని అన్న ఆ మంత్రికీ —

ప్రజల ప్రాణరక్షలలో సరియైన శ్రద్ధ తీసికొనకుండా, సోషలిజాన్ని గురించి ఉపన్యాసాలు యిస్తున్న ప్రధాన మంత్రిణి ఇందిరా గాంధికి — ఉన్న తేడా యేమిటి? అని చూడామణి ప్రశ్నించగా చిదంబరం యింకో సంఘటనను గురించి చెప్పడం ప్రారంభించాడు.

'ఒక పాఠశాలలో డ్రాయింగు క్లాసు జరుగుతున్నది. అప్పుడు ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని ఒక బొమ్మగీసి మర్నాడు తనకు చూపించమన్నాడు. ఆ విద్యార్థి ఆటల్లోపడి బొమ్మను గీయడం మరచిపోయాడు. మర్నాడు మామూలుగా ఆ విద్యార్థి పాఠశాలకు వెళ్ళాడు.

'నేను గీయమని చెప్పిన బొమ్మయేది? అని ఉపాధ్యాయుడు విద్యార్థిని ప్రశ్నించాడు.

'ఇదిగోనండి' అని అంటూ ఆ విద్యార్థి ఒక తెల్లకాగితాన్ని ఉపాధ్యాయునికి యిచ్చాడు.

'ఇది యేం బొమ్మ?

'ఆవు గడ్డిమేసిన బొమ్మ'

'గడ్డియేది?

'ఆవు తినివేసింది'

'ఆవు యేది?'

'గడ్డి తినివేసి యెక్కడకో వెళ్ళిపోయింది అని విద్యార్థి సమాధానం యిచ్చాడు.

ఈ సంఘటనలో విద్యార్థి తన లోపాన్ని యుక్తిద్వారా కప్పిపుచ్చడానికి ప్రయత్నించాడు. ఈ మాదిరిగా యే మంత్రి ప్రవర్తించాడు? అని చిదంబరం ప్రశ్నించాడు.

'1968 వ సంవత్సరం ఫిబ్రవరి మార్చినెలల్లో మహారాష్ట్రలో బియ్యం వాడకంమీద రాష్ట్రప్రభుత్వం ఒక నిషేధం ప్రకటించింది. ఆ నిషేధం ప్రకారం ఒకవారంలో రెండురోజులు బియ్యం వాడకూడదు. 25 మందికంటె యెక్కువ అతిథులకు భోజనం పెట్టరాదు.

ఆ సమయంలో ప్రముఖ సినిమానటి మాలాసిన్‌హా వివాహం జరిగింది. ఆ సందర్భంలో ఆమె ఒక పెద్దవిందు చేసింది. ఆ విందుకు సుమారు 1200 మంది అతిథులు హాజరు అయ్యారు. ఆ అతిథుల్లో మంత్రులు పోలీసు అధికారులు కూడా ఉన్నారు బియ్యంతో తయారు చేసిన కోడిబిరియాని ఆ విందులో వడ్డించారు. ఇది చట్టవిరుద్ధం. అయినా ప్రభుత్వం ఈ విషయంలో యేమీ చర్య

ముగ్గురు మూర్ఖులు

తీసికోవలేదా?

రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు ఈ విషయాన్ని గురించి ప్రశ్నించారు

'కోడి బిరియాని బియ్యంతో తయారు చెయ్యలేదు. బియ్యంలాగ కన్పించే మరొక గింజలతో బిరియాని తయారు చెయ్యబడింది' అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ సమాధానం యిచ్చాడు.

'అయితే ఆ 'మరొక గింజలు' శాంపిల్ చూపించండి' అని ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రిని ఒత్తిడి చేశారు.

దానికి ముఖ్యమంత్రి నాయక్ సమాధానం యేమీ యివ్వలేదు. అంటే ఆ 'మరొక గింజలు' యింకా యెక్కడ ఉన్నాయి? అప్పుడే తినివేశాం' అనేగదా దానికి అర్థం.

'గడ్డి తినివేసి ఆవు వెళ్ళిపోయింది' అన్న ఆ విద్యార్థికి—

'అవి బియ్యం కావు. అటువంటివే మరొకగింజలు' అని సమాధానం చెప్పిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి వాటి తాలూకు శాంపిల్ చూపించలేక పోయాడు కదా! ఈ పరిస్థితిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్‌కు—ఉన్నతేడా యేమిటి?'

అని చూడామణి తిరిగి ప్రశ్నించగా చంచ్రలావు యింకో సంఘటనను గురించి చెప్పడం ప్రారంభించాడు.

ఒక షావుకారుకు ఒక కొట్టు ఉంది. ఒకరోజు మధ్యాహ్నం షావుకారు భోజనం చేసేనిమిత్తం. యింటికివెళ్ళాడు. అప్పుడు కొట్టువద్ద ఒక బంట్రోతు కావలా ఉన్నాడు. ఆ కొట్లో ఒకపటం మేకుకు తగిలించిఉన్నది ... ఆ సమయంలో మేకు జారిపోవడం వలన పటం కిందపడి అద్దం పగిలిపోయింది.

తరువాత కొంచెంసేపటికి షావుకారు కొట్టువద్దకు తిరిగివచ్చాడు. అద్దం పగిలిన పటాన్ని అతను చూశాడు.

'అద్దం యెందుకు పగిలిపోయింది? అని షావుకారు బంట్రోతును ప్రశ్నించాడు.

'మేకు జారిపోవడంవలన పటం పడిపోయింది' అంటూ బంట్రోతు యేదో చెప్పబోయాడు.

'నేను అద్దాన్నిగురించి అడుగుతున్నాను కాని మేకునుగురించి అడగటంలేదు' అంటూ షావుకారు బంట్రోతుమీద కేకలు వేశాడు.

చూశావా? మేకు జారిపోవడంవలన పటం పడిపోయింది. అద్దం పగిలింది. మేకు జారిపోవడమే అద్దం పగలడానికి కారణం. అందుచేత బంట్రోతు మేకు జారిపోవటాన్ని గురించి చెప్పాడు కాని షావుకారు అవివేకంగా బంట్రోతుమీద కేకలు వేశాడు.

'మన మంత్రులు యెప్పుడు ఈ విధంగా ప్రవర్తించారు? అని చంచ్రలావు ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

1969 వ సంవత్సరం ఏప్రిల్ నెలలో న్యాయశాఖ ఉపమంత్రి యూనస్ సలీమును న్యాయశాఖ కార్యదర్శిలాగే అవమానించినట్లుగా చెప్పుకోవడం జరిగింది.

'సలీమ్‌గారూ! మీరు మంత్రివర్గానికే అవమానం' అని న్యాయశాఖా మంత్రి గోవిందమీనన్ యెదుటనే న్యాయశాఖ కార్యదర్శిగే ఉపమంత్రి యూనస్ సలీముతో అన్నాడు' అని బాబూభాయ్ చినాయ్ రాజ్యసభలో చెప్పాడు.

'గౌరవనీయుడైన ఒక ప్రజాప్రతినిధిని ఒక ప్రభుత్వోద్యోగి అవమానించాడు.' అని తెలియగానే పార్లమెంటు సభ్యులందరికీ గేమీద చాలా కోపం వచ్చింది. ఈ విషయంమీద లోక్‌సభలో కాలింగు అటెన్షన్ తీర్మానం ప్రవేశపెట్టబడింది.

స్వతంత్రపార్టీ సభ్యుడు లోక్-కమిశ్రా ఆ సందర్భంలో లోక్‌సభలో న్యాయశాఖామంత్రికి యీ ప్రశ్నలు లేచాడు.

లక్నోకు చెందిన భార్గవా బ్రదర్సు అనే వారికి సంబంధించిన వ్యవహారంలోనే యీ గొడవ అంతా జరగలేదా?

న్యాయశాఖ ఉపమంత్రి యూనస్ సలీమ్ యెలాగైనా సరే భార్గవా బ్రదర్సుకు సహాయం చెయ్యడానికి ప్రయత్నించలేదా?

భార్గవా బ్రదర్సుకు న్యాయశాఖ ఉపమంత్రి చేయతలచిన సహాయంవల్ల భారత ప్రభుత్వానికి తొమ్మిదిలక్షల రూపాయలు నష్టం వచ్చేదికాదా?

'న్యాయశాఖ కార్యదర్శి కాకుండా, న్యాయశాఖ సంయుక్త కార్యదర్శి యీ విషయంమీద 'నోటు' ఉంచాలని ఉపమంత్రి కోరలేదా?

'ఈ వ్యవహారాన్ని రక్షణశాఖ కార్యాంద్ర ఆలోచన నిమిత్తం పంపాలని ఉపమంత్రి కోరలేదా?

'దీనికి న్యాయశాఖామంత్రి యెదుట న్యాయశాఖ కార్యదర్శి తన అభ్యంతరాన్ని తెలియచేయలేదా?

ఇవి నిజమైనట్లయితే న్యాయశాఖ ఉపమంత్రి ప్రవర్తనమీద న్యాయశాఖ మంత్రియొక్క అభిప్రాయం యేమిటి?

ఈ ప్రశ్నలకు న్యాయశాఖమంత్రి గోవిందమీనన్ యిలాగ సమాధానం యిచ్చాడు.

'ప్రస్తుతం జరుగుతున్న చర్చ న్యాయశాఖ కార్యదర్శి ప్రవర్తననుగురించేకాని, న్యాయశాఖ ఉపమంత్రి ప్రవర్తనను గురించికాదు.'

'చూశావా యిక్కడ మంత్రి గోవిందమీనన్ అవివేకం?'

'వాదంకోసం న్యాయశాఖ కార్యదర్శి న్యాయశాఖ ఉపమంత్రిని అవమానించాడు' అనే అనుకొందాం.'

'అయితే న్యాయశాఖ కార్యదర్శి న్యాయశాఖ ఉపమంత్రిని అవమానించడానికి గల కారణాన్ని గురించి ఆలోచించాలికదా!

ఆ పరిస్థితిలో న్యాయశాఖ ఉపమంత్రి ప్రవర్తన గురించి కూడా పరిశీలించవలసి ఉంది కదా!

'న్యాయశాఖ ఉపమంత్రి ప్రవర్తనకు, న్యాయశాఖ కార్యదర్శి ప్రవర్తనకు కార్యకారణ సంబంధం ఉంది. ఒకటి కారణం అయితే రెండవది కార్యం. ఒకటి విత్తనం అయితే రెండవది చెట్టు అవుతుంది.

ఈ పరిస్థితిలో

న్యాయశాఖ కార్యదర్శి ప్రవర్తనను గురించి చర్చిస్తున్నప్పుడు, దానికి కారణమైన న్యాయశాఖ ఉపమంత్రి ప్రవర్తనను గురించి సమాధానం చెప్పడానికి నిరాకరించిన మంత్రి గోవిందమీనన్‌కు—

మేకు జారిపోవడం వలన పటం కిందను పడి, అద్దం పగిలిపోయింది. ఆ పరిస్థితిలో అద్దాన్ని గురించే మాట్లాడాలి కాని మేకును గురించి మాట్లాడకూడదు' అన్న షావుకారుకు—తేడా ఏమిటి ఉన్నది? అని చూడామణి తిరిగి ప్రశ్నించాడు.

(ఇంకా ఉంది)

14 ఏళ్ల బాలుని నోట్లో ప్రేలిన రాకెట్!

కోపెన్ హాగన్‌లో 14 ఏళ్ళ డేనిష్ కుర్రాడొకడు స్కై-రాకెట్ (దీపావళి ప్రేలుడు బాంబువంటి దనవచ్చు). నొకదాన్ని నోట్లో పెట్టుకుని దానికి నిప్పంటించమని వో స్నేహితునికి పురమాయించాడట. సమయానికి దాన్ని వుమ్మేద్దామంటే కుదరక, అది నేరుగా అతనినోట్లోకి వెళ్ళి, అక్కడ ఢాం అని ప్రేలిందట. ఆశబ్దం తోటే కుర్రాళ్లు విన్నారట కూడా. వెంటనే ఆ కుర్రాళ్లు ఆసుపత్రిలో జేరుస్తే డాక్టర్లు ఆపరేషను చేసి, విషయంచూసి, అదృష్టంకొద్దీ ఊపిరి తిత్తులకు, గుండెకు ఏ దెబ్బా తగలలేదు అనీ, గుండెకు కాస్త ఎడంగా ఉసోఫాగస్‌భాగం బాగా దెబ్బ తిన్నదనీ అన్నారట. అన్నీ—అడ్డమైనవన్నీ నోట్లో పెట్టుకుంటే వచ్చే చిక్కులిలాటివే!!

జనాభా!

ఘడియకోసారి దేశం జనాభా లెక్కలు చూసి



ఆశ్చర్య పడుతుంటుంది. భారతదేశం జనాభా 555 మిలియనులు దాటి పోయిందని, యీ లెక్కన పెరుగుతూ పోతే రెట్టింపై పోతుందని లెక్కలు తేల్చారు. మేసిద్దరం— మాకిద్దరే— అనే పాట జనం యింకా బాగా వొంటికి పట్టించు కుంటే తప్ప కష్టమని ఆ శాఖ వారన్నారుట.

వీపున గడియారాలు!

బెంగుళూరు నుంచి మద్రాసు చేరుకుంటున్న టూరిస్టు బస్సును కస్టమ్స్ శాఖ వారాపి నిశితంగా పరీక్ష చేస్తూ గుమ్మనో కేరళ ఆసామి వీపును పట్టుకున్నారట— కిమర్థం— ఆయన తనవీపుకు బోలెడు గడియారాలను కట్టుక్కూర్చున్నాడట. ఈ శ్రీవళ్ళిపుత్తూరులో జరిగింది.

ఒక వారం విపరీతం శాలూర్యుడు

సగంకాలిన శవం


వారణాసి బెనారస్ హిందూవిశ్వవిద్యాలయం వైద్య కళాశాల క్యాషియరు నావల్ కిషోర్ శవం విపరీతమైన గాయాలతో సంకట్ మోచన్ ఆలయ ప్రాంతంలో దొరికిందట. శవం కొన్ని భాగం కాలిపోయికూడా వుందట.

ఆత్మహత్యకి కారణం?

మాండ్య కాలేజిలో లెక్చరరు కేశవమూర్తి అనే ఆయన శలవలకు తన సొంత ఊరు షిమోగా తిరిగి వచ్చి విషం త్రాగి, తన ఇంట్లో మరణించారట. నా చావుకు ఎవరూ కారణం కాదు. అని ో చీటీ రాసి పెట్టాడట. కానీ ఏది కారణమో మాత్రం రాయలేదు.

పొగ తాగరాదు!

పొగత్రాగుట వలన బ్రిటిష్ దేశపులెక్కల ప్రకారం ఆ దేశంలో సాలుకు 30 వేల మంది చనిపోతున్నారని, వీరిలో 35 నుంచి 64 వయస్సు వారెక్కువ మందున్నారని, కనుక పొగత్రాగరాదు అనే సంఘాన్ని నియమించి యీ విషయాన్ని, పొగత్రాగుటవలని నష్టాలనూ పది మందికి తెలియ జేయాలని రాయల్ కాలేజి ఆఫ్ ఫిజిషియన్స్ చెయిర్మన్ లార్డ్ రొసెన్‌హెయ్ అన్నారట దూనాటన్మేక్.



[illegible]

బెంగుళూరులో ఒకామె, ఆమె కొడుకూ సినిమా చూసి [రెండోఆట] ఇంటికి వస్తూండగా శ్రీరామపురం ప్రాంతంలో వో పోలీసు కానిస్టేబుల్ వారిని అడ్డగించి, ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కోడానికి విశ్వప్రయత్నం చేశాడట. ఆమె తన శక్తినంతా కూడ గట్టుకుని అతనితో పోట్లాడుతుంటే ఆమె కొడుకు పరుగున వెళ్ళి పోలీసులను పిలుచుకు వచ్చాడట. కబ్బన్‌పార్కు పోలీసు స్టేషనుకు చెందిన ఆకానిస్టేబుల్ని తత్కాలంగా పని నుంచి తొలగించారట.

లైట్స్ ఆన్


కంకత్తా నార్త్ ఈస్ట్ ప్రాంతంలో వొంయిద్దర్ని ఎవరో పొడిచి చంపేశారట. నార్త్ కలకత్తాలో నక్సలైటులు— సి. పి. యం. పనివారు బాంబుల తోనూ తదితరమారణాయుధాలతోనూ ఒకర్నొకరు ఢీకొన్న సందర్భంలో 6 మగవాళ్ళు 4 గురాడ



వారు, ఒక కుర్రాడూ విపరీతంగా గాయపడ్డారట. జోరాబాంకో పోలీసు స్టేషను ప్రాంతంలో యస్. పి. బాగ్చే అనే వ్యాపారి నెవరో పొడిచి చంపేశారట మొన్న 5వ తేదీన. అదే రోజున ఫూలీ బాగన్ ప్రాంతంలో వో 28 ఏళ్ళ కుర్రాణ్ణి ఎవరో పొడిచి చంపేశారట. [illegible] కాలేజి మీద నక్సలైటులు దాడి చేశారట. 4వ తేదీ రాత్రి, 5 వుదయం [illegible] బెంగాలులో [illegible] [illegible] నేరాలు తేల్చారు. [illegible] వో వ్యక్తి [illegible] స్టేషను మీద దాడి చేసి, 800 రూపాయలు పట్టుకు పోయాడట [illegible] అనే నక్సలైటు [illegible] విశ్వప్రయత్నం చేసి, చివరికి కాల్పులు సాగించినా అతను కాస్తకూడా గాయపడకుండా పారిపోయాడట. సెంట్రల్ కలకత్తాలో వో సినిమాహాలు వెనుకభాగంలో 60 ఏళ్ళ శివప్రసాద్‌బాగ్ అనే వ్యక్తిశవం దొరికిందట.

చల్లని మంట

ఎమ్.ఎన్.రావ్



[illegible] రాధ మరికాస్త [illegible] [illegible] పోయింది. రాజారావ్ విసుగ్గా అన్నాడు. 'ఉన్నదే [illegible] చెప్తావు ఇంకా ఎందుకు?'

అసలు సాయంకాలంనుంచీ మనస్సు చికాగ్గా ఉంది అతనికి. కంచం ముందు కూర్చున్నాడే కాని వద్దించిన్నంకూడా తినలేకపోయాడు. అప్పటికీ రాధ ఒకటి రెండుసార్లు కొసరి కొసరి వడ్డించబోయింది. దానివల్ల చికాకు హెచ్చిందే కాని మనస్సు స్థిమిత పడలేదు.

మజ్జిగపోస్తూ 'మన ప్రక్కింటి వాళ్లు ఈ ఊరు వదలి వెళుతున్నారట. వాళ్లమ్మాయి లక్ష్మి చెప్పింది. పాపం వాళ్ళకి ఇక్కడ గడవటమే కష్టంగా ఉందిటండీ' అంది రాధ. పరధ్యాన్నం కొద్దిగా వదిలినట్లయింది రాజారావ్‌కి.

'ఏం! ఎందుకుట?'

'ఏం చేస్తారండీ! తిండికి గడవటమే కష్టమైతే. ఉదయమునగా వెళ్లి నాయన చీకటిపడేవరకు రానేలేదుట. చూచి చూచి ఇంతకుముందే వచ్చి లక్ష్మి ఒక శేరు బియ్యం తీసుకెళ్లింది. అప్పటికీ వంటింటో కెక్కడి నిల్వుందిగని ఎంతకీ అడగలేరంటే నాకు తెలుసు కాబట్టి నేనే అడిగి ఇచ్చాను. నెమ్మదిగా అడిగితే ఇంత మాత్రం చెప్పింది. మరీ అభిమానం గల పిల్ల.'

అతను బాధపడ్డట్టు చూచాడు. ఇంతకూ లక్ష్మి అనేపిల్ల ఇంటి ప్రక్కన వారి అమ్మాయి. ఆ ఉదయమనగావెళ్లి నాయన ఆ పిల్లతండ్రి. ఏదో నాలుగు ఇళ్లకు తిరిగి ప్రైవేట్లు చెప్తూకూ ఇంతకాలం వెళ్ళబుచ్చాడు. కొద్ది రోజులుగా కాలం ఆట్లా వెళ్ల మారటం లేదు. ప్రైవేట్లు తగ్గటంవల్ల కాబోలు

నలుగురు ఉన్నకుటుంబం ఆ కొద్దిపాటి సంపాదనతో గడవాలి.

రాజారావ్ రెండు మజ్జిగ ముద్దలు నమిలాడు. ఆలోచనలతో మనస్సు పరిపరి విధాలుగా పోతోంది.

గొంతు తగ్గించి రహస్యంగా చెప్పింది రాధ. 'వాళ్ళు విన్నంతా పస్తే టండీ. ఆ పాడుపిల్ల నిన్ననే చెప్పింది కూడా. అంతమాత్రం ఆదుకోలేమా?' మంచి నీళ్ళు గ్లాసునిండా పోసింది.

ఇక అతను ఒక్కముద్ద నోట్లో పెట్టుకోలా. కడుపులో ఏదో కెలికినట్టుయుంది.

'ఇంకా మజ్జిగ కొద్దిగా పోయనా?' అంటూ కంచంలో మజ్జిగ కుమ్మరించింది రాధ

'పాపం వాళ్ళు ఇదివరకు బాగా బ్రతికిన వాళ్ళేనట. చేసేచేసే నిక్షేపంలాంటి ఉద్యోగం ఊడిపోయిందిట. పాపం వాళ్ళకి కష్టాలు దాపురించాయి. ఆయన టండీ...అయ్యయ్యో అదేమిటండీ...'

గ్లాసుడు నీళ్ళతో తినే తినే కంచంలో చేతులు కడుక్కున్నాడు అతను.

'అన్నం తినేటప్పుడు ఇటువంటి దౌర్భాగ్యపు కబుర్లు చెప్పవద్దని ఎన్నిసార్లు చెప్పాలి నీకు బుద్ధుండాలి మనుష్యులకు' అంటూ చివ్వున లేచిపోయాడు.

విశ్చేష్టయ్యింది రాధ.

* * *

అయితే ఇంత కలవరమూ సారథివల్లే కలిగింది రాజారావ్‌కి: సారథిచేసిన తప్పు కూడా ఏమీలేదు

ఆనాటి సాయంకాలం అన్యమనస్కుడై బజారుకు వెళ్తున్న రాజారావ్‌ని పనిమాలా పిలిచి పలకరించాడు సారథి. బాల్యస్నేహితుడుకదా అని, ఆ స్నేహం బాల్యదశలోనే వదలక ఇరవయ్యేళ్ళు వచ్చేదాకా తమని బంధించి ఉంచింది కదాయని. ఆమాటకొస్తే ఇప్పటికీ మనస్సులో గూడు కట్టుకున్నదేమీ ఆప్యాయంగా పిలిచి క్షేమం అడిగాడు.

రాజారావ్ ముఖంలో సంతోషరేఖ ఒక్కసారి తళుక్కున వెలిగింది. వెల్లని [illegible] కడిగిన ముత్యంలా ఉన్నాడు సారథి

చనువుగా భుజంమీద చేయివేసి ఎదురు ప్రశ్న వేశాడు: 'ఏరా సారథి కులాసా ఆ...అరెరె...ఎన్నాళ్ళ కెన్నాళ్ళకి కలిశాం! ఇన్నాళ్ళెక్కడ ఉన్నావ్? ఏం చేస్తున్నా విక్కడ?'

'నీకు ఉద్యోగంవచ్చి నీవు వెళ్ళిన దగ్గరనుండి వంటరివాణ్నయాను మరి. నువ్వు ఇప్పుడు పెద్దవాడివై పోయావు గదా!' చిన్నగా నవ్వాడు సారథి 'కొన్నాళ్ళు అటూ ఇటూ తిరిగాను. తరువాత పొట్టగడవటమే కష్టమైంది. సరే ఏమయితే అయిందని టౌనొచ్చి హోటల్లో సర్వర్‌గా చేరిపోయాను.'

'ఆహా!' అన్నాడు రాజారావ్. వెలుగుతున్న కొవ్వొత్తి ఆరిపోతే ఎట్లా ఉంటుందో అట్లా అయింది అతని ముఖం.

జేబులోనుండి సిగరెట్లు రెండు తీశాడు సారథి ఒకటి రాజారావ్‌కి అందించబోయాడు.

'లేదులే' మానేశాను.'

సిగరెట్టు అంటించుకుంటూ నవ్వాడు సారథి.

'అబ్బా! రాముడు బుద్ధిమంతుడు. ఇంతకీ నీ సంగతి చెప్పలేదే!'

'ఏముందిలే...నీకు తెల్సుగా! ఒక కంపెనీలో మేనేజరుగా ఉంటున్నా ప్రస్తుతం. అంతకంటే చెప్పుకోతగిన విశేషాలేమీ లేవు. వస్తా! అవతల బజారులో కొద్దిగా పనుంది మళ్ళీ కలుద్దాం!'

రాజారావ్ తొందరతొందరగా మనుష్యులలో కలిసిపోయాడు.

* * *

సారథి కన్పించటం దానికితోడు రాధ మీద కోపం రెండూ జోడై రాజారావ్‌ని ఆరాత్రి చాలాసేపు నిద్రపోనీలేదు ఎంతోసేపు అటూ ఇటూ పొర్లుతూ మేల్కొనే ఉన్నాడు. రెండో ఆట సినిమా వదలటం కూడా అతనికి తెలుసు. తర్వాత అతనికి తెలియకుండానే నిద్రపట్టింది.

* * *

మర్నాడు ప్రొద్దున ఆఫీసుకెళ్ళి ఫైళ్ళలో మునిగిన రాజారావ్ ఒక్కసారి తలెత్తి చూచాడు ఉలిక్కిపడి గుమాస్తా ఒకడు రొప్పుతూ రోజుతూ వచ్చి నుంచున్నాడు.

'ఏం!' అన్నట్లు తలూపాడు రాజారావ్ 'సార్! కామేశం ఆత్మహత్య చేసుకున్నాట్ట సార్!' గుమాస్తా ఇక ఏడుస్తాడేమో అనిపించింది.

రాజారావ్ ఒక్కక్షణం రాయిలా ఉండిపోయాడు.

'ఎవరూ క్లర్కు కామేశ్వరరావా? ఎందుకట?'

'ఏముందిసార్! అతని భార్య చాలా రోజులనుండి మెంటల్లీ పర్వర్టెడ్. పెద్దపిల్ల పెద్దదై గుండెలమీద కుంపటిలా కూర్చుంది సార్! ఆయన చిన్నకొడుక్కి పోలియో వచ్చింది. ఇంతమంది ఈయన సంపాదనమీదే ఆధారపడి ఉన్నారు సార్. తల్లికి మధ్యన ఏదో ఆపరేషన్‌చేస్తే ...'

తక్కున ఆపేశాడు గుమాస్తా. అప్పటికే రెండు మూడుసార్లు వెళ్ళి పొమ్మని సౌంజ్ఞచేశాడు రాజారావు.

ఆఫీసులో నలుగురూ కలిసి కామేశ్వరరావ్ మృతికి సంతాపం తెలిపారు కామేశ్వరరావ్ ఫామిలీకి ఆర్థికంగా సహాయం అందేటట్లు చూట్టానికి రాజారావ్ ప్రయత్నిస్తానన్నాడు.

అన్నీ పూర్తిచేసుకుని ఇంటికి బయల్దేరిన రాజారావ్‌కి తన ఇంటి గుమ్మం ముందే నిల్చుని పట్టెడు మెతుకుల కోసం దీనంగా వేడుకుంటున్న బిచ్చగాడొకడు కన్పించాడు. విసురుగా ఇంట్లోకి వెళ్ళాడు.

'వాడెవడో బిచ్చగాడు గొంతు చించుకుని అరుస్తుంటే విన్పించడంలా! పడేస్తే కాస్త అన్నం పడేయరాదా! లేకపోతే పొమ్మనరాదా! నీ నోరేమయిపోయింది.'

రాధమీద విరుచుకుపడ్డాడు.

'అయ్యయ్యో! రాంగానే ఇదేం గొడవండీ! నిన్నటినుండీ చూస్తున్నాను. ఏమైంది మీకు?' రాధముఖం ముడుచుకు పోయింది.

'ఒళ్ళు పొగరెక్కింది. కళ్ళు నెత్తిమీద కొచ్చాయి. ఇదీ అయింది సరేనా?'

రాజారావ్ బూట్లువిప్పి మూలకు విసిరేసి గదిలోకి పోయాడు.

* * *

అసలు రాజారావ్‌కి సారథికి మధ్య మామూలు స్నేహంగాక అవినాభావ సంబంధమే ఉండేది అయితే అది ఇప్పటికీ నిల్చి ఉందని చెప్పలేం. స్కూల్‌ఫైనల్ ఇద్దరూ కలిసి చదివి పాసైనారు ఉన్న ఒక్క దిక్కూ రాజారావ్‌కి తల్లే. సారథి

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తి పేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

చల్లని మంట

మేనమామ ఇంట్లో ఉండి చదువుకునేవాడు.

'మ్యాట్రిక్' చదువు ముగియగానే ఇటు రాజారావ్ తల్లి, అటూ సారథి మేనమామ కాడికిందకు పారేశారు. ఇక చదువులు చెప్పించటం తమవల్ల కాదని, ఉన్న చదువే తమ నుద్ధరిస్తుందనే ఆశతో కొంతకాలం గడిపారు మిత్రు లిద్దరూ. అయితే రోజులు సంవత్సరాలైనాయి, కాని స్నేహితుల్లో మటుకు చలనం లేక పోయింది. ఇంట్లో తిని ఊరికాలవ కట్ట మీద షికార్లు కొట్టటం, తోడివారితో తగువులు పడటంతో సాగిన వారి దిన కృత్యం ముదిరి ఊళ్లో 'కాకివెధవ' అనే బిరుదు వచ్చేవరకు సాగింది. రాజారావ్ తల్లి పనిపాటా చేసి ఎంతోకాలం పోషించలేక పోయింది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అతని స్థితి తన్నగానే బూర్లెబుట్టలో పడ్డట్టయింది. ఎవరు తన్నినా బూర్లెబుట్టమాత్రం చలమయ్యగారి తాలూకుది. సాంప్రదాయంగా అంతమంచి పేరు లేని కుటుంబంలోని చలమయ్యగారు రాజారావ్‌కి కాళ్ళు కడిగి కన్నెనిచ్చారు. తరువాత తన స్నేహితుని సహాయంతో ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగంకూడా వేయించాడు. నాల్గయిదేళ్లలోనే రాజారావ్ పెరిగి మేనేజరయ్యాడు.

అయితే ఇంతటి 'శుభం' అందరికీ జరుగదు. పైగా సారథికి 'అశుభమే' జరిగింది. రాజారావ్ వెళ్ళిన కొంతకాలం తరువాత సారథినికూడా ఏదైనా పని చూసుకోమని మేనమామ పోరు పెట్ట సాగాడు. ఆయన బయటకు గెంటక ముందే జాగర్తపడ్డాడు అతను. అక్కడక్కడ ప్రయత్నించి ఇక గత్యంతరంలేక బస్తీకెళ్లి ఒక హోటల్లో సర్వర్‌గా చేరాడు.

* * *

మొదటిసారిగా బజార్లో కనిపించిన తర్వాత రాజారావ్‌కి సారథి చాలాసార్లు కనపడ్డాడు. అయితే అన్నిసార్లు రాజారావ్‌కి ముఖాముఖీ తటస్థపడ్డాడని చెప్పలేం. ఎందుకంటే రాజారావే జాగ్రత్త పడేవాడు. చూచికూడా చూడనట్లుగా ఎటో చూస్తూ తప్పించుకునేవాడు. తప్పించుకోలేని ఒకటి రెండు సందర్భాలలో సైతం ఏడవలేక నవ్వినట్లు వెకిలినవ్వు నవ్వి మూడుముక్కలు మాట్లాడి ఏదో పనున్నట్లు వదిలించుకు పోయేవాడు. ఇది గమనించి సారథికూడా దూరం దూరంగానే ఉండసాగాడు. 'ఎంతైనా పెద్ద ఉద్యోగి. అతనితో సామ్యమా' అని సమాధానం చెప్పుకునేవాడు.

ఒకరోజు హఠాత్తుగా సారథి రాజారావ్‌ని ఆఫీసులో కల్సుకున్నాడు. ఆముందు రోజే రాజారావ్ ఇంటికెళ్ళాడు. అయితే రాజారావ్ ఇంట్లో లేనందువ ఆఫీసుకు రావటం తప్పనిసరి అయింది సారథికి. ఆర్థికస్థితి కల్పించిన అంతరంతో అసలే మొగమాటస్థుడయిన సారథి ఆఫీసు వాతావరణంలో మరింత బిగుసుకు పోయాడు. అయితే తన పరిస్థితి గుర్తుకు వచ్చి అతన్ని మరింత హడలగొట్టింది. సారథి పనిచేస్తున్న హోటలు రెండు మూడు రోజుల్లో మూత పడబోతోంది. తర్వాత అతను తన స్థితిని గురించి ఆలోచించలేక పోయాడు.

కనీసం ఆఫీసులో 'బాయ్'గా అయినా ఉద్యోగం చూడమని రాజారావ్‌ని అర్థించాడు. ఆ మాత్రం సహాయం రాజారావ్ చేయకపోడనే ఆశ అతనికుంది.

నిజంగా రాజారావ్‌కి అతనిపై జాలి కలిగింది. సారథికి సహాయంచేసే సోమత అతనికుంది. కష్టాన్ని చూడలేని మెతక మనసు అతనిది. కాని ఒక్కసారిగా అతనికి భయమయ్యింది. ఇబ్బంది కుర్చీలో కదిలాడు. మర్నాడు ఇంటికివచ్చి కల్సుకోమని సారథిని పంపివేశాడు.

* * *

టేబిల్ సొరుగులాగి నోట్లకట్ట తీశాడు రాజారావ్. ఆయిదొందలు లెక్కపెట్టి దిగాలుపడి నుంచున్న సారథి ముందుకు తోస్తూ అన్నాడు. 'ఇది ఉంచు. అవసరానికి ఉంటుంది. ఇప్పటికి నీకు ఉద్యోగం చూపించలేక పోయాననే బాధ నాకుంది. కాని వీలైనప్పుడు నేనే పిలుస్తాను. తెలిసిన వేరే కంపెనీలో ఏదో ఖాళీ ఉన్నుందని విన్నా. దానికి ప్రయత్నిద్దాం.'

ఆత్మవిస్మృతునిలా నిల్చుండి పోయాడు

సారధి. కాసేపు అతని చూపు హీనంగా కన్పించింది రాజారావ్‌కి. అశక్తతతో, దుర్నీతిపంక బలహీనుడు చూసే చూపది.

డబ్బు వద్దన్నాడు సారధి. తన దురదృష్టాన్ని నిందించుకున్నాడు. కడుపులో సుడులు తిరుగుతున్న బాధను అణచుకున్నా ముఖంమీద నిరాశని దాచలేకపోయాడు.

సారధి వెళ్ళిపోయినా చాలాసేపు రాజారావ్ అక్కడే కూర్చుండిపోయాడు. ఏదో తెలియని ఆవేదనతో మథన పడిపోయాడు. లోని మానవత్వాన్ని చంపిన తన పిరికితనం తనని ఇంకా కృంగతీస్తుందనిపించింది. చచ్చిపోతున్న మానవత్వం తన బలహీనతను కనిపెట్టి హేళనగా నవ్వినట్లయింది. అతని వ్యక్తిత్వం కుంచించుకుపోసాగింది. చూపు నిశ్చలతని నింపుకుంది. సారధిని వెనక్కి పిలుద్దామనుకున్నాడు. మాట పెగలలేదు. అతను కుర్చీలోంచి లేవలేదు.

* * *

ఇంత జరిగిన తర్వాతనైనా రాజారావ్‌లో పూర్తి మార్పు కలిగి మామూలు మనిషి అయ్యాడని చెప్పలేం. ఇప్పటికీ బిచ్చగాడికేక భయం కలిగించి అతన్ని బాధిస్తూనే ఉంది. రాధ ఇంటిప్రక్కవారి ప్రసక్తి తెచ్చినప్పుడల్లా అతను పూర్వంలాగా కోపగించుకోకపోవచ్చు. కాని లోపల అశాంతి పెంచుతువే ఉన్నాడు.

చిక్కని చీకటిలా, పిశాచంలా ఆవహించిన పేదరికంతో నిస్సహాయంగా పోరాటం సల్పుతున్న సాటి మానవునికి ఏ కొద్దిపాటి తోడ్పాటు ఇవ్వక విశ్చలంగా చూస్తూ నిలబడగల నాగరికుడతను. అతన్ని కట్టిపడవేసిన జడత్వం అంతటిది. పేదరికానికి, అతడు చాల దూరం.

పేదరికమంటే భయం అతనికి. విపరీతమైన భయం, వణుకు, తిండికి లేని వారంటే జాలీ ఉంది. కానీ బీదరికం దెయ్యంలా కన్పించి గుండెదడ కల్పించగల దశనిలో. ఆ బలహీనతని జయిద్దామని అనుకుంటూనే ఉన్నాడు. ప్రయత్నిస్తూనే ఉన్నాడు. కానీ అంత తొందరలో అదే రాజారావ్‌ని వదిలేటట్టు లేదుమరి ●



రాల్ఫ్ జేమ్స్ పిహెచ్.డి.

చిన్న పిల్లలతో మాట్లాడటం

సంభాషణ పెంచి చూడండి.

పెద్దవారు పరభాషని ఎలాగ నేర్చుకుంటారో పిల్లలూ తమ మాతృభాషని అలాగే నేర్చుకుంటారని అనుకునేవారు, శాస్త్రజ్ఞులు కూడా| అంటే, వ్యాకరణం నియమాలని నేర్చుకుని క్రమంగా వాటికి అలవాటు పడిపోతారని అనుకుంటూ ఉండేవారు.

ఈ మధ్య జరిగిన పరిశోధన దీనిని కాదంటోంది. పిల్లలు తమ నియమాలని తామే సృష్టించుకుని క్రమంగా మాట్లాడి, మాట్లాడి అవసరం వచ్చినట్లు, ఆ నియమాలని మార్చుకుంటారని పరిశోధకులు అంటున్నారు.

ఒకే ఒక భాషని శైశవంలో ఉన్నవారూ మాట్లాడవచ్చు, పెద్దవారూ మాట్లాడవచ్చు, అయితే, ఈ 'భాష' ల వ్యాకరణాలలో తేడాలు ఉంటాయి. ఇది పరిశోధనల వల్ల తెలిసిన విషయం.

బాగా చిన్న వయసులో పిల్లలు రెండేసి మాటలు మాత్రం ఉండే వాక్యాలు వాడుతూ ఉంటారు. ఈ వాక్యాలలో వ్యాకరణం లోపంచినా అర్థం సుస్పష్టంగా ఉంటూ ఉంటుంది.

వెయ్యి మాటలు

ఇంగ్లీషు మాట్లాడే చోట్ల జరిగిన ఈ పరిశోధనలవల్ల తెలిసినది ఇంకా ఏమిటంటే, రెండేళ్ల శిశువుకి సాధారణంగా పాతికమాటల దాకా వస్తాయి, నాలుగు సంవత్సరాలకి అదే బిడ్డకి వెయ్యిమాటల పయిగా వస్తాయి!

ఈ వయస్సులోనే పెద్దవారి వ్యాకరణం పద్ధతులు వంట పట్టటం మొదలుపెడ్తాయి.

మరి, చిన్న పిల్లలకి భాష బాగా రావాలంటే పెద్దవారు చెయ్యవలసింది ఏమిటి?

వాళ్లతో ఎక్కువ మాట్లాడటం, అంటారు. బాగానే ఉంది కాని ఎలాగ మాట్లాడాలి?

రెండు పద్ధతులు

హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో మనశ్శాస్త్రజ్ఞులు తమ పరిశోధనలనిబట్టి కొన్ని వింత విషయాలు తెలిశాయి.

రెండు జట్ల పిల్లలమీద కొన్ని ప్రయోగాలు చేశారు.

ఒక జట్టు పిల్లలు ఏదయినా అంటే వారి అసంపూర్ణ వాక్యాలని పూర్తి చేసేవారు.

ఉదాహరణకి ఒక శిశువు, 'పాప ఆకలి' అంటే— 'ఆ పాపకి ఆకలిగా ఉంది' అనేవారు.

రెండవ జట్టు శిశువు అదే 'వాక్యం' చెప్తే కేవలం పూర్తి వాక్యంతో ఆపక దాని మీద వ్యాఖ్యానం చేసేవారు. ఉదాహరణకి, 'అవును వాడికి [దానికి] తినాలని ఉంది.' అనేవారు.

పరీక్షలు

ఈ విధంగా ప్రయోగాలకి లోనయిన పిల్లలకి తర్వాత భాషా పరీక్షలు పెట్టగా రెండవరకం ప్రయోగానికి లోనయిన పిల్లలు బాగా సమాధానాలు ఇచ్చేవారుట.

దీనికి సరయిన, స్పష్టమయిన అర్థం చెప్పటం కష్టం. అయితే, ఎక్కువ రకాల వాక్యాలు విన్న శిశువుకి ఎక్కువ అర్థం అవుతుందని మాత్రం గ్రహించవచ్చు.

ఏది ఎలా ఉన్నా చిన్న పిల్లలతో సంభాషణలు పెంచినకొద్దీ, వారి వ్యాకరణాన్ని దిద్దేబదులు వారితో మాట్లాడినకొద్దీ వారు ఎక్కువ నేర్చుకొన గలుగుతారని మనం అనుకుంటే తప్పులేదు. మీరు చిన్న పిల్లలతో మాట్లాడి చూడండి!

(కాపీరయిటు)

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

కె. ఎల్. కె. ఆర్, ఏలూరు

సంస్కారం తెలియని భార్యకి పెత్తనం ఇస్తే, ఇల్లు ఎలా ఉంటుంది?

భార్యకి లేని సంస్కారం భర్తకి ఉంటుందా? అని నా ప్రశ్న. ఇల్లు కాఫీ హోటల్లా వాడే భర్తలున్నారు, ఇల్లు జైలు చేసే భర్తలున్నారు. అంచేత అటు నుంచి కూడా ఆలోచించి అడగండి.

పి. ఆర్. ఐ. వాల్తేరు

భర్తకు భార్యపై కృతజ్ఞత భార్యకు భర్తపై జాలి. ఇక ఆ సంసారం ఎలా ఉంటుందంటారు?

ఛఛ, వర్షంపూట పిల్లలు కల యిల్లులాగా ఉంటుంది. అయినా భార్యా భర్తల మధ్య కృతజ్ఞతలూ, జాలీ గట్రా ఏమిటి?... అక్కడ ఇచ్చి పుచ్చుకోడాలు ఆదరణ అనురాగాలు మీద నడుస్తాయి. అన్నం పెట్టినప్పుడల్లా థాంక్స్ అని భర్తా, కొత్త కోక కొన్నప్పుడల్లా మీకు జీవితాంతం కృతజ్ఞురాలనంటూ భార్యా అంటూంటారేమిటి— నాటకంలో లాగా......... భార్యాభర్తలు యిచ్చిపుచ్చుకోడానికి —కృతజ్ఞతలు తెలిపే విధానం వేరులే చిట్టి తల్లీ— నీకూ తెలిసి వస్తుంది— పెళ్ళి అయితే.

సి. పి. ఆర్, హైద్రాబాదు

వరకట్నం తీసుకోకూడదని ప్రభుత్వం వారు ప్రచారం చేస్తుంటే ప్రజలు యింకా ఎక్కువగానే తీసుకుంటున్నారేమండీ?

దొరికిపోయేలోగా దోచుకుందామన్న ఆత్రం. అంతకంటే ఏం లేదు.

కె. కె, వాల్తేరు

తప్పుచేసిన వ్యక్తులు తమ తప్పు తెలుసుకొని మంచివారుగా మారినా వారిని ఎవరూ నమ్మడంలేదు. ఏం చేయాలి!

ఏం చెయ్యనక్కరలేదు. అయినా మారినది లోకం కోసం కాదు— తమ కోసమే— అని తెలుసుకుంటే చాలు.

కె. వి. ఆర్, రూర్కెలా

మీ ప్రశ్నావళి చదువుతూంటే చాలా సరదాగా ఉంటుంది. కొస అయేసరికి అయ్యో అప్పుడే అయిపోయాయే అని పిస్తుంది. ఇంత చతురత్వం మీకెలా వచ్చిందండీ? స్వయంకృషా? వరప్రసాదమా?

స్వయంకృషికి తోడు— సరదా అయిన మనస్తత్వం జత కలిసింది. వదిలిందిరా బాబూ అనిపించేకంటే, అయ్యో అయిపోయిందే అనిపించితే చాలు— అలా ఎక్కడ ఆగాలో తెలుసుకోవడమే నేర్పు. అది— విద్యార్థులకు కాళ్ళు అదుపులో పెట్టి రాయ కల్గడంలో వుంటుంది. అదిగ్రహించలేక పోతే బోరుకొడతాం. ఈ యింగిత జ్ఞానం ఎలా వచ్చిందో— నాకే తెలియదు. మా నాన్నగారుంటే అనేవారు— అది కోటనందూరు మట్టిలో ఉందని!

ఆర్. ఎల్, విశాఖపట్నం

భార్యకూడా మనిషేననీ, ఆమెకు సహజమైన కోర్కెలు ఉంటాయనీ గ్రహించి ఆదరించే భర్తలెంతమంది?

అది సరే— భర్తకూడా మనిషే— అతగాడి సంపాదనకీ యింటి ఖర్చుకీ చాలా దగ్గర సంబంధం వుంటుందని గ్రహించే భార్యలెంతమంది? సహజమైన కోర్కెలు తీరడానికే సంసారం. రోజుకో సినిమా, చూసిన ముచ్చటైన చీరా, నగా, సినిమాలో లా షికార్లూ— యివా సహజమైన కోర్కెలు? ఈ కాలం ఆడపిల్లలు చాలా మేం విడిచి పూహా సౌధాలు నిర్మిస్తున్నారు. అది, అటు చేసుకున్న వాడికీ యిటు కట్టుకున్నదానికీ సుఖం కాదు. సంసారం అంటే కష్టసుఖాల సమ్మిళితం అది సమానంగా స్వీకరించాలి రియలిస్టిక్‌గా ఆలోచించడం అలవాటు చేసుకోవడం మంచిది అమ్మాయిలు. అంతేగాని భార్య మనిషేనని ఆలోచించడం లేదని సల్లిగా వాపోవడంతో — అర్థం లేదు. ఫలితం అంతకన్నా ఉండదు— చిట్టితల్లీ.

ఎస్. జె. ఎల్, హైదరాబాదు

మీ రచనపై మీవారి అభిప్రాయం?

ఎప్పుడూ అడిగి చూడలేదు. కాని మా పెళ్ళి కాకముందు నా కథల సంపుటికి పీఠిక వ్రాయమని కోరాను వారిని. ఆ కథల సంపుటి—విడదీసే రైలు బళ్ళు. చదువదగ్గ కథానికల సంపుటి అన్నారు. అంతే.

ఆర్. ఎస్, హైదరాబాదు

భాషేతర, మతాంతర, కులాంతర అమ్మాయిని ప్రేమించాడు.

ప్రేమకి ఈ గొడవలన్నీ ఎందుకు? చలంగారి భాషైనా తెలియదు చదివినట్టు లేదే!

సి. కె. ఎమ్. సాగర్ కర్నూలు


ఎవరినైనా ఒకమనిషి ఒకమాట అన్నప్పుడు అనిపించుకున్న మనిషికి ఆత్మాభిమానం వుంటేనే ఉక్రోషం కలుగుతుంది...కాదు. ఆత్మాభిమానం అడ్డు తగిలితేనే ఉద్రేకం వస్తుందని నా స్నేహితుడు అంటున్నాడు.

ఉక్రోషం రాడానికి ఏదైనా కారణం కావచ్చు— తప్పు చేయకపోవడం, చేత కాని తనం, తిరిగి కొట్టలేని అశక్తత— ఒకటేమిటి సవా లక్ష కారణాలుండొచ్చు జవాబు చెప్పక పోవడానికి. అంతమాత్రం చేత ఆత్మాభిమానం లేదని నిర్ణయించేయకండి. పరిస్థితులకి కట్టుబడి పిల్లనిచ్చిన తండ్రి ఆత్మాభిమానం చంపుకోవచ్చు, భర్త కొట్టినా తిట్టినా ఆడది అభిమానం చంపుకుని పడి ఉంటుంది. అంతమాత్రం చేత వారికి ఆత్మాభిమానం లేదని నిర్ణయిస్తారా?......ఇంకో వింత చూశారో లేదో— నిజంగా ఆత్మాభిమానం పౌరుషం ఉన్నవాళ్ళు సమయాసమయ చింతనతో ఊరుకుంటారు. అది వారి హుందాతనం పెంచుతుందేగాని తగ్గించదు. ధర్మరాజు ఆత్మాభిమానం లేనివాడా? మెత్తని పులిగాని!

ఎస్. వి. ఆర్, వ్యాఘ్నేశ్వరం

'ఇటీవల సినిమా షూటింగు చూడడం జరిగింది. షూటింగు జరుగుతున్నంత సేపూ దర్శకుని వేళ్ళు హీరోయిన్ వంటి మీద నాట్యం చేస్తున్నాయి. అతగాడి చేష్టలు చూస్తుంటే నా వంటిమీద తేళ్ళు జెర్రులూ పాకాయి. ప్రపంచంలో ఉండే నికృష్టత, ప్రతిభలేని తనంవల్ల కళ్ళే బాధలు, ఏనాడో చేసుకున్న పాపం యివన్నీ స్వయంగా చూడాలంటే ఒక్క సినిమా షూటింగు చూస్తే చాలు' అంటూ వర్ణించేరు.

కృత్యాద్యవస్థలో ఉన్న కావ్యాల్లాగా, షూటింగులో ఉన్న సినిమా చూడమని ఎవరు చెప్పారు మీ స్నేహితునికి? ఒక రాజుగారికి కొత్తగా కిరీటం చేయించుకోవాలని కోరిక కల్గి కంసాలిని పిలిపించారట. కంసాలి వెళ్ళినదగ్గర నుంచీ, నా కిరీటం అయిందా? అంటూ కబుర్లు పెట్టి సారి చూడొచ్చా? అంటూ ప్రాణాలు తీశారట. కంసాలి ఏవేవో సాకులు చెప్తూ వచ్చాట్ట. చివరికి ప్రాణం విసిగి సరే చూడండి అన్నాట్ట. రాజుగారు ఆత్రంగా పరుగెత్తి తన కంటపడ్డదాన్ని చూసి విస్తుపోయి— ఇదేమిటి ఉప్పరితట్ట నాటంగా ఉంది అంటూ హుంకరించారట. అంతే మహారాజా, పూర్తిగా ఆకారం తేలితేగాని అందుకనే చూపించనని ప్రాధేయపడ్డాను అన్నాడు. అలాగ్గా తీస్తున్న సినిమా—ఇలా ఉప్పరితట్ట నాటంగానే ఉంటుంది. ●



కళ్ళు తెరిచేటప్పటికి తల అంతా భారంగా ఉంది. పరిసరాలన్నీ క్రొత్తగా వున్నాయి. ఏమిటిదీ? హాస్పటలు వార్డులోకి ఎలా వచ్చాను?

నెమ్మదిగా గుర్తు చేసుకోవటానికి ప్రయత్నించాను. నిన్న ఆఫీసునుంచి రాంగానే జ్వరం వచ్చినట్లుండి· అలాగే కండ్లు మూసుకొని పడుకున్నాను. అదృష్టం బాగుండి లలిత వచ్చి హాస్పటలులో చేర్పించి ఉంటుంది.

బాలభానుని బంగారు కిరణాలు కిటికీగుండా వార్డులోకి ప్రసరిస్తున్నాయి. లేత ఎండలో ఉల్లాసంగా ఊగుతున్నాయి విరగబూచిన గన్నేరు కొమ్మలు. దూరంగా వస్తున్న లలిత కనిపించింది. మెత్తటి చిరునవ్వు చిందిస్తూ స్టూలు మంచం దగ్గరగా జరుపుకున్నది లలిత.

'అక్కా! ఎలా ఉంది జ్వరం?' అంటూ చేయి పట్టుకుని చూసింది.

'కాలిపోతున్నదే' దిగులుగా నా వంక చూసింది.

'అనారోగ్యంగా ఉంటె నాకు కబురు చేయకూడదా?' చిరుకోపం నటిస్తూ నా వంక చూచింది లలిత.

దగ్గరగా కూర్చున్న లలితచేతిని నా చేతిలోకి తీసుకుంటూ 'నీకు దివ్యజ్ఞానం ఉందని, ఈ అక్కకి ఏం జరిగినా నీకు తెలుస్తుందని' కంఠం బొంగురుకావటంతో మరి మాట్లాడలేక పోయాను. ఒక్కసారి వెల్లువలాగ ఉప్పొంగిన ఆ ప్రేమాతిరేకంలో ఎంతసేపు అలా వున్నామో...

'ఇంటికి లెటరు వ్రాయమంటావా' లలిత—

'వద్దు. ఈ వేళ రాత్రికి నార్మల్‌కి వచ్చేయదూ, ఖంగారుపడుతుంది అమ్మ' అన్నాను.

'డాక్టర్ వస్తున్నారు' లలిత గొంతు తగ్గించి చెప్పింది. నాలుగు బెడ్స్ అవతల వున్నాడు డాక్టర్.

ఆ అతడు మాధవ్...సందేహం లేదు. అదే కంఠం. ఎన్నేళ్ళ తరువాత! తెలీని హాయితో మనసంతా నిండిపోయింది.

నా బెడ్ దగ్గరగా వచ్చాడు మాధవ్. నన్ను చూడగానే అతని వదనంలో మెరుపును స్పష్టంగా చూడగలిగాను.

నర్సు చేతిలో థర్మామీటరు తీసుకొని జ్వరం చూస్తూ—

'సాయంకాలానికి తగ్గిపోతుంది. మళ్ళీ వస్తాను' అంటూ, నర్సుకు ఏం వాడాలో చెప్పి కదలిపోయాడు మాధవ్.

'అక్కా!' ఆలోచనలో వున్న నేను లలిత పిలుపుతో ఈ లోకంలోనికి వచ్చాను.

'నీరసంగా ఉందా! ఏమయినా పుచ్చుకుంటావా?' లలిత—

'ఏం వద్దు! ఒక్కరోజు ఫరవా లేదులే' అన్నాను హృదయంలో చెలరేగే సంచలనాన్ని అణచుకుంటూ.

ఓ గంట కూర్చుని, కాలేజి టైమ్ అవుతున్నదని, లలిత వెళ్ళిపోయింది.

లలిత బి. ఎస్‌సి. సెకండియర్ చదువుతున్నది. ఎంతో సౌజన్యవతి. లలిత నిర్మల గంగానదీ ప్రవాహమంత స్వచ్ఛమైన హృదయం కలది. లలిత స్నేహమే లేకపోతే, ఏమయివుండేదో తను ఎంత వ్యధలోనున్నా, సమీరంలాంటి లలిత చల్లని పిలుపు హృదయాహ్లాదాన్ని కలుగజేస్తుంది. దూరంనుంచి ఎక్కడో... రికార్డులు వినిపిస్తున్నాయి.

'నిన్ను, నిన్నుగా ప్రేమించుటకు,
నీ కొరకే కన్నీరు నింపుటకు'

పాటలో భావాన్ని గ్రహిస్తూ వింటున్నాను.

'రాధా ఎలా ఉంది' మాధవ్ బెడ్ దగ్గరగా నిలబడి పిలుస్తున్నాడు.


'కూర్చో మాధవ్' ఎన్నిసంవత్సరాల తరువాత, ఆనందంతో మాటలు రావటం లేదు. మాధవ్ మరింత దగ్గరగా

కూర్చుంటూ, నా చేయి చేతిలోనికి తీసు
కుని కూర్చుండిపోయాడు.
'ఈ క్షణం నా జీవితంలో ఎంత విలు
వైనదని' అదేమాట బిగ్గరగా అన్నాను.
'రాధా' మాధవ్ కండ్లలో నీళ్ళు
నిలిచినాయి.
'ఆ ప్రేమ కూడా తెలియనివ్వకుండా
వున్నావెందుకని?' సమాధానంగా చిరు
నవ్వు నవ్వాను.
'అదిసరే! ఎన్నాళ్ళయింది ఈ ఊరు
వచ్చి.'
'మూడేళ్ళు' అన్నాను.
ఆశ్చర్యంగా నావంక చూసాడు.
'సరోజ కులాసా! పిల్లలో' నవ్వుతూ
అడిగాను. అంతకుముందున్న అన్యమనస్కత
అంతా ఎలా ఎగిరిపోయిందో మరి?
తల ఊపుతూ 'ఒక పాప పేరు అనూ
రాధ' మాధవ్ లేచి నిలబడుతూ 'ఇది
పొలాలు కదూ, మనలని ఇంత సన్నిహి
తంగా ఎవరూ చూడటం అంత మంచిది
కాదు.'
'మరి వెడతాను' అన్నాడు.
'పునర్దర్శనం'
'సాయంకాలం'
వెళుతున్న అతన్ని కనుమరుగయ్యే
వరకు చూస్తూ వుండిపోయాను.
మనస్సు గతంలోకి...ఆగకుండా పరు
గులు తీస్తోంది.

మూగవోయిన మురళి

మధురామృత ఘాతులతో, మమతలు
పందిళ్ళు వేసిన రోజులవి. మాధవ్ ఇల్లూ
మా ఇల్లూ ప్రక్క ప్రక్కనే. ఆటపాట
లతో ఎలిమెంటరీ స్కూలు చదువు ముగి
సింది. ప్రక్కఊరి హైస్కూల్లో చేరాం
ఇద్దరం.
ఆ రోజులు...గురువు, దైవం, వెలుగు
అన్నీ మాధవ్ నాకు. అతనికి ఒక అపు
రూపమైన చెలిని నేను.
మూడు మైళ్ళు నడచి వెళ్ళాల్సి
వచ్చేది. బండిలో వెళ్ళమని అన్నా నడిచి
వెళ్ళేందుకే సిద్ధపడే వాళ్ళం.
చిన్నతనంలో నడక అంటే అంతగా
లైక్ చేసేవాళ్ళం. పొలాల గట్లమ్మట
పడుస్తూ, పెసరకాయలు, అవి తింటూ,
అస్తమిస్తున్న ప్రకృతి అందాన్ని తనివి
తీర ఆస్వాదిస్తూ,... హాహా...ఆ జీవితం,
ఆనందం అనుభవైక వేద్యం.
ఊరిచివర శివాలయం మా శనాదివారా
లకు నిడిదిగా వుండేది. ఆ శివాలయంలో
చేరి ఎంతగొడవ చేసేవాళ్ళమో...
ఆ రోజు...ఒక శనివారం మధ్యాహ్నం
... ఆ రోజు అలా జరిగి ఉండకపోతే ...
మరి నా జీవితం ఎలా మలుపు తిరిగి
వుండేదో.
మాధవ్, నేనూ నిన్నట్లా శివాలయం

ఆవరణలో ప్రవేశించాం.
మాధవ్ ఆరోజు గంభీరంగా, రోజూ
కన్నా పెద్దవాడిలా కనిపిస్తున్నాడు.
'ఏం అలావున్నావు?' అన్నాను.
ఇవాళ నేను ఒక లే ప్లాన్ వేశాను తె
లిసితే ఆశ్చర్యపోతావు'
'ఏమిటది! చెప్పు మాధవ్'
అడవిమల్లె చెట్టుక్రింద కూర్చుంటూ
అడిగాను.
'రాధా! మనం చాలాసార్లు బొమ్మల
పెళ్ళిళ్ళు చేసాంకదూ! ఇవాళ మని
ద్దరం పెళ్ళి చేసుకుందాం. తలెత్తి ఆశ్చ
ర్యంగా మాధవ్‌వంక చూసాను. పదేళ్ళ
నా మనసు చురుగ్గానే ఆలోచించింది.
'పెళ్ళిఅంటే పెద్దవాళ్ళు చేస్తారు'
మాధవ్ నవ్వుతూ 'చిన్నప్పుడు చిన్న
వాళ్ళు చేసుకుంటే, పెద్దయ్యాక పెద్ద
వాళ్ళు చేస్తారుట.'
'ముందు మనిద్దరం కలిసి పూలు
కోసేద్దాం, తరువాత' ఆ సంవత్సరంలో
ఏమి ఆకర్షణ వున్నదో, అతనేదయినా
మాట్లాడితే కళ్ళు విప్పార్చి చూడటమే
గాని ఎదురు ప్రశ్నించడం అంత ఉండేది
కాదనుకొంటా.
ఇద్దరం కలిసి పూలు అందినవన్నీ
కోసేసి గుట్టగా పోసాం.
జేబులో మాదీదారం బయటకు తీసాడు
మాధవ్. ఇద్దరం కలిసి రెండు దండలు
గుచ్చాం.
'శివుడికి నమస్కారం చేసి, అక్కడ
దండలు వేసుకుందాం' అన్నాడు మాధవ్.
మంత్ర ముగ్ధలాగ తల ఊపాను.
తెలిసీ, తెలియని బాల్యంలో, లక్ష్మ
నాలీశ్వరుని సాన్నిధ్యంలో మానసికంగా
మాధవ్ అర్ధాంగినయ్యాను. ఆ క్షణం
ఎటువంటిదో! మాధవ్‌పై నాకనురాగము
ఎక్కువయిందంటే అతిశయోక్తి కాదను
కుంటాను.
కాలచక్రం వేగంగా పరుగులు తీస్తోంది.
నేనూ మాధవ్, ఇద్దరం యస్. యస్.
యల్. సి. ప్యాసయ్యాము.
అమ్మా, నాన్నగారి ఉద్దేశ్యం నన్ను
మాధవ్‌కిచ్చి చెయ్యాలనే.
వయస్సూ, ఊహాజ్ఞానమూ రెండూ
పెరిగినాయి.
మాధవ్ ఇంటికి చిన్నతనంతో లాగ



'నాకు రోజూ రాగి మొదటి ఆహారము!'



ఇనుము, క్యాల్షియమ్ మరియు అయోడిన్ తత్వములను కూడా అతను పొందును. వీటానికి, అతడు 8 ముఖ్యమైన ఖనిజములు మరియు 11 అత్యావశ్యకమైన విటమిన్లను పొందును. ఇవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ టేబ్లెట్‌లో వుంటాయి!

విమ్‌గ్రాన్‌లో నుంచి ఆరోగ్యము, శక్తి మరియు ఎక్కువ సహన శక్తికి అత్యావశ్యకమైన అన్ని విటమిన్లు, ఖనిజములు వున్నాయి. ఆహారములు, సరిగా రక్తము ఏర్పడుటకు, సహన శక్తి ఎక్కువగుటకు దానిలో రాగి వుంది. విమ్‌గ్రాన్‌లో ఇతర విటమిన్లు, ఖనిజములు వుండుట వలన, అతనికి చక్కటి చర్మము, నేత్ర దృష్టి, దృఢమైన పళ్లు మరియు ఎముకలు వున్నాయి.

ఇప్పుడు ● గుండ్రని ఆకారపు



విమ్‌గ్రాన్®

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు

ఒకే ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా వుంచును

SQUIBB
SARABHAI CHEMICALS

Shilpi VIM-11A/70 Tel

పిల్లా అన్నా వీండుకో అదోలా అని పిస్తున్నది.

మనస్సులో మాధవ్‌ని మరీమరీ చూడా లనిపిస్తుంది. కాని తలెత్తి అతనిని చూస్తుంటే, అతనూ నా కండ్లలోకి తదేకంగా చూస్తుంటే సిగ్గుతో, కను రెప్పలు రెండూ వాలిపోయేవి.

యస్ యస్. ఎల్. సి. మార్కులు వచ్చాయి. నాన్నగారికి నన్ను చదివించా లని ఉద్దేశ్యం ఏమీ ఉండేది కాదు. నన్ను కాలేజికి పంపించటం ఆయనకు సుత రామూ ఇష్టంలేదు. మాధవ్ పట్నం కాలేజి చదువుకు ఆ రోజే వెళుతున్నా డని తెలిసింది.

ఆ రోజు సాయం సమయం. విరిసిన గులాబీల వెచ్చని ప్రభాతపు కైవారంలా వున్నది మానసం. మాధవ్ స్మృతులు మదిలో తల ఎత్తుతుంటే. రేపు మాధవ్ పట్నం వెళ్ళిపోతాడంటే ఏదో విషాదచ్ఛా యలు చీకటిలా ముసురు కుంటున్నాయి. మాధవ్‌ని కలుసుకొని ఒక్కసారి కరువు తీరా మాట్లాడాలని వున్నది. ఎలా, చెల్లి వచ్చి మాధవ్ వచ్చాడక్కా అని చెప్ప టంతో పురివిప్పిన నెమలినే అయ్యాను ఒక్కక్షణం బయట నాన్నగారితో మాట్లాడుతున్నాడు మాధవ్. హాల్లో కాలుకాలిన పిల్లిలాగ తిరుగుతున్నాను.

మూగవోయిన మురళి

నాన్న వీధిలోకి వెళ్ళగానే లోపలికి వచ్చాడు మాధవ్.

'రాధా' మాధవ్ ఉత్సాహంగా పిలుస్తూ లోపలికి వచ్చాడు.

'నేను రేపు ఉదయమే వెళుతు న్నాను. నీకు చెప్పుదామని'

రాధా మాధవ్‌ల వదనంలో విచార రేఖలు తొంగి చూచినాయి. విభ్రాంత నయ్యాను ఒక్కక్షణం.

'ఏమిటీ' అన్నాను తెలీనట్లు.

'మొన్న నువ్వు ఒక ఫోటో పంపిం చావు, చూద్దాం ఒకసారి తీసుకురా' అన్నాడు మామూలుగా కొంటెగా నవ్వుతూ.

ఫోటో తీసుకువచ్చి మాధవ్ చేతి కిస్తుంటే ఫోటోతోపాటు నా చేతిని బంధిస్తూ.

'ఈ కొంటెపిల్లతో రోజూ మాట్లాడా లనే' నా పదిహేనేళ్ళ జీవితానికి సార్థకత లభించినట్లు ఫీలయ్యాను.

'మరి నీదో' అడగలేక అడిగాను.

కొంటె చూపులతో నా కాలు తొక్కుతూ,

'ఒహో ... పంపిస్తాలే మరి. నేనే ఇస్తాలే పోనీ' ఆ మాధవ్ ఫోటోని అతి రహస్యంగా. దాచాను నా పెట్టె అడుగున. నా హృదయ ఫలకంలో భద్రపరిచాను అంతకన్న జాగ్రత్తగా.

మాధవ్ పి.యు.సి. చదువుతున్న ఆ ఒక్క సంవత్సరంలో ఎన్నిమార్పులు! విధి నా వంక చిన్నచూపు చూసింది. కారు ప్రమాదంలో నాన్నగారి మరణం మా కుటుంబంలో అనేక మార్పులను తీసుకు వచ్చింది. మా అమ్మ మా ఆస్తిని అజమా యిషీలన్నీ లక్ష్మీనారాయణగారు (అంటే మా శ్రేయోభిలాషులు)కు అప్పగించి పట్నం వచ్చేసింది. మమ్మల్ని అందరినీ చదివించడమే మంచిదని సలహా ఇచ్చారు అందరూ. తరువాత నేను కాలేజిలో చేర డమూ, మా చిన్నతమ్ముడిని కూడా బడిలో వేయటమూ అన్నీ వెంట వెంట జరిగిపోయినాయి.

మాధవ్ తల్లితండ్రులు మా కుటుంబ విషయాలు ఏమీ పట్టించుకొనలేదు. మా అమ్మ మా వివాహ విషయం ఏమి ఆలో చించటం లేదు.


డాక్టరు కోర్సులో చేరిన మాధవ్ మాకు అందటం అసాధ్యమే కట్నాల విషయంలో చూసుకుంటే.

అందుకనే మాధవ్‌ని గురించిన ఆలోచనా తగ్గించాను. చదువుమీద దృష్టి కేంద్రీకరించాను.

పి. యు సి. పాసయి బి. ఏ. లో జాయినయ్యాను. నా తరువాతది మా చెల్లి ఇందిర ఫిఫ్త్‌ఫామ్ పాసయి జున్. యస్. ఎల్. సి. లోకి వచ్చింది. తమ్ముడు కూడా హైస్కూలుకు వచ్చాడు. కాలం ఎవరి కోసమూ ఆగదు. అదృష్ట వంతులకు అదృష్టాన్ని అందిస్తూ, దుర దృష్టవంతులకు దురదృష్టాన్ని అందించి పోతూ వుంటుంది.

విరిసీవిరియని నా లేతమనసుని మాధవ్‌కి అంకితం చేసాను ఇంకొకరిని ఆ స్థానంలో ఊహూ...ఊహించుకోలేను. ఆ భావనే నా మనస్సును వేయి కత్తులతో కోస్తు న్నట్లుగా వుంది.

మా మేనమామలు ఏవో మాకు అందు బాటులోఉన్న సంబంధాలు తీసుకువచ్చారు. నేను చేసుకోనని, ఉద్యోగం చేస్తానని చెబుతూ చదువు కున్నన్నాళ్ళు తప్పించు కుంటూ వచ్చాను. బి. ఏ. పరీక్షాఫలితాలు



తెలిసినరోజున వింత ఆనందాన్ని చెప్పలేను.

సెకండ్ క్లాస్ వచ్చింది. హిమాలయ పర్వత శిఖరాల నధిరోహించినంత ఆనందం కలిగింది. ఆ రోజు మాధవ్ మా ఇంటికి వచ్చాడు. బహుశా అదే అతనిని సరిగా చూడటము. తరువాత అతని దివ్య రూపాన్ని ఊహల్లోనే కాని కనులార సందర్శించే భాగ్యం కలుగలేదు.

కాఫీ చేసి ఇస్తూంటే,

'ఫర్దర్ ప్రోగ్రాం ఏమిటి?' అన్నాడు.

'ఏముంది హాయిగా ఉద్యోగం చేయటమే' అన్నాను నవ్వడానికి ప్రయత్నిస్తూ.

'చాలా సంబంధాలు వస్తున్నాయి. నాన్న కూడా తొందర పడుతున్నారు.'

మౌనంగా వింటున్నాను.

'నీకేమీ అనిపించడంలేదూ?' ఆశ్చర్యం అతని గొంతులో ప్రస్ఫుటమవుతున్నది.

'ఎందుకూ?'

ఒక్క క్షణం తడబడ్డాడు. వెంటనే రికవర్ అవుతూ —

'నీకు తెలీదా రాధా! చిన్నప్పటినుండి మనం కన్న కలలన్నీ కల్లలేనా! ఎందుకు నీ బాధ స్పష్టంగా చెప్పవు?'

సోఫాలో వెనక్కి వాలుతూ చిన్నగా చెప్పాను.

'మాధవ్! నీవేమో డాక్టరు కోర్సు చదువుతున్నావు. వేలకువేలు కాదంటే లక్షలకట్నం ఇస్తామంటూ ఎగబడతారు నీ కోసం ఆడపిల్లల తండ్రులు. మేము ఇవుడు సామాన్య సంసారులం. కట్నం లేకుండా నన్ను నీవు చేసుకోవటానికి మీ నాన్న ఇష్టపడతారా! నీవే ఆలోచించు నీకా ధైర్యం వుంటే నాకేమీ అభ్యంతరం లేదు'

మాధవ్ ఆలోచిస్తున్నట్లు అతని వదనమే చెబుతుంది.

'నీవేమో శ్రీ రామచంద్రుడివి! ఇంకెలాగ? నాకేమీ నమ్మకంలేదు' అన్నాను.

'మరి' అన్నాడు.

'ఏముంది! హాయిగా పెళ్ళి చేసుకొని జీవితంతో రాజీపడటమే' ఆ మాట లంటున్నప్పుడు మాధవ్ నా వంక ఆశ్చర్యంగా చూసాడు. బహుశా అతని ముందు చాలా పెద్దదానిలా కనిపించివుంటాము,

ఆ తరువాత తాలాసేపు ఏవేవో విష యాలు మాట్లాడుకొన్నాం.

తరువాత సంవత్సరానికి నేను నూజివీడులో పని చేస్తున్నప్పుడు, మాధవ్ వద్దనుంచి లెటర్ వచ్చింది.

ఇంటి దగ్గరనుంచి రీడైరక్టు చేసారు. ఆ లెటర్ నా కళ్లముందు నిలుస్తూనే ఉంటుంది.

'నా ప్రణయ సామ్రాజ్ఞి రాధకి,

నీలిమ ఆకాశాన్ని అంతటా ఆవరిస్తుంటే, కెరటాలు పైకి లేస్తూ, నెలరాజుని అందుకోమని దోబూచులాడుతుంటే, పిల్లతెమ్మెర నాకు సందేశమిస్తూ పారిపోయింది.

'లేవోయి మాధవా! మ్రోగింపవోయి మురళి రాధ నీకొరకే ఎదురు చూస్తూ, యుగ యుగాలుగా కూర్చున్నదోయి జమునా నది సైకతాల్లో' అని. లేచి నిలబడ్డాను. ఏదీ! నా ప్రణయదేవి సాక్షాత్కరించదే. నాకు రెక్కలుంటే ఎంత బాగుండును అని అనిపించింది. నీ సమక్షంలో వాలేవాడిని కదా!

మూగవోయిన మురళి

నేత్రాలు మూసుకొని వృక్షచ్ఛాయలో కూర్చుంటే కెరటాల అలల్లో విందుగా నీ రూపం సాక్షాత్కరించింది. పరుగెత్తాను అందుకొందామని, ఏదీ మాయమయిపోయిందే నీ మూర్తి.

రాధా! అమ్మా నాన్నగారితో సరోజను చూడటానికి వెళ్లాను. సరోజ వదనంలో రాధే కనిపించింది. రాధే...సరోజ...సరోజే రాధ.. ఇదేనా నీవు అన్న రాజీ.

ఒహ్ రాధా...

త్వరలో శుభలేఖ అందుకుంటావు. రాగలవా మరి.

నీతోనే
మాధవ్.'

తరువాత శుభలేఖ వచ్చింది. స్వహస్తాల్తో పెయింట్‌చేసి పెయింటింగ్ గ్రీట్ చేస్తూ పంపించాను.

తరువాత ఈ ఊరికి ట్రాన్స్‌ఫర్‌అయి మూడేళ్లయింది. మాధవ్ ఈ ఊళ్లోనే ఉన్నాడని తెలీదు. క్రొత్తగా వచ్చి ఉంటాడు.

ఎప్పుడు నిద్రావస్థలోకి జారిపోయానో!...మెలకువ వచ్చేటప్పటికి లలిత కూర్చోనుంది.

'ఎంతసేపయింది నీవు వచ్చి' అన్నాను.

'ఇప్పుడేనక్కా–నీవు నిద్రలో వున్నావు. రాట్స్ రాలేదని జావాలజి ప్రాక్టికల్స్ లేవు.'

ఆ మర్నాడు నార్మల్‌కి వచ్చేసింది.

'ఇంటికి వెళ్లిపోవచ్చు' అన్నాడు మాధవ్, వద్దని వారిస్తున్నా జీపులో మా ఇంటి దగ్గర దింపాడు మాధవ్.

'ఎప్పుడయినా వస్తూ వుంటాలే నువ్వు వద్దన్నా' అన్నాడు మాధవ్ వెళ్ళిపోతూ.

మళ్లీ మాధవ్ స్మృతులు. విలవిలయటం లేదు. ఊళ్లోనె ఉన్నాడుకదా! చూడాలనే కోరిక, తపన...అంతా అయోమయంలా ఉంది నాకు ఎలా ... ఎలా... మనిషిని మరీ చిక్కిపోయాను. ఎటు చూసినా...మాధవ్.

నా నిగ్రహం అంతా ఏమయిపోయింది? నామీద నాకే పుట్టేదు జాలీ, అసహ్యం వేసి కరుప్రతీరా ఏడ్చాను.

ఒకటే మార్గం. ఈ ఊరినుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకోవాలి.

ఇంకోఊరు బదిలీ చేయించుకొన్నాను. ఆర్డర్స్ వచ్చినాయి. ఇంటికి ఉత్తరం వ్రాసాను. మాధవ్‌కి లెటరువ్రాసి పోస్టు చేసాను.

లలిత సామాన్లు సర్దడానికి సాయం చేసింది. స్టేషను వరకూ వచ్చింది లలిత.


రైలులో సెకండ్‌క్లాసు టికెట్ కొనుక్కొని ఎక్కాను. లలిత కండ్లలో నీళ్లు.

ఓహ్...ఏనాటి అనుబంధం మాది, నా కండ్లూ చెమర్చినాయి.

'అక్కా...లెటరు వ్రాస్తూ వుండు.'

గార్డు విజిల్ వేసాడు.

రైలు కదిలింది. లలిత చేయి ఊపుతూ నిలబడింది. నా కన్నీటిలో లలిత రూపం అస్పష్టంగా కనబడుతూంది. ●



ప్రైమరీ కాంప్లెక్స్

పిల్లల్లో వచ్చే క్షయవ్యాధికి ప్రైమరీ కాంప్లెక్స్ అని ప్రత్యేకమయిన పేరు యివ్వబడింది. దీనికికొన్ని కారణాలున్నాయి. ప్రైమరీ కాంప్లెక్స్‌లో మొట్టమొదటగా క్షయవ్యాధి క్రిములు శరీరంలో ప్రవేశించిన ఆరు వారాల లోపుగానే వ్యాధి ప్రారంభం అవుతుంది. పెద్దల్లో వచ్చే క్షయ వ్యాధికి క్రిములు చాలాకాలం క్రితమే శరీరంలో ప్రవేశించి శరీరంలో వ్యాధినిరోధక శక్తి వున్నంతకాలం వ్యాధి లక్షణాలు కనబడకుండా అణచి వుంచబడి, శరీరశక్తి తగ్గినప్పుడు వ్యాధి పైకి వస్తుంది. చిన్నతనంలోని ప్రైమరీకాంప్లెక్స్ పూర్తిగా తగ్గకపోవటం కూడా కారణం కావచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే క్రిములు శరీరంలో ప్రవేశించిన వెంటనే వ్యాధి ప్రారంభం అయిందా లేక అంతక్రితమే ఎప్పుడో ప్రవేశించి కొంతకాలం అణచి వుంచబడి ఇప్పుడు పైకివచ్చిన క్రిములవల్ల వ్యాధి మొదలైందా అనేదే పిల్లల్లో ప్రైమరీకాంప్లెక్సుకు పెద్దల్లో క్షయ వ్యాధికి తేడా. ఇంతేగాక ప్రైమరీకాంప్లెక్స్‌లో మరి కొన్ని ప్రత్యేకతలున్నాయి. అవి: 1. రక్తం ద్వారా శరీరంలో అన్ని భాగాలకి క్రిములు తొందరగా చేర్చ బడతాయి. అలా జరిగితే ట్రీట్‌మెంటు లేకపోతే జీవించటం ఎక్కువకాలం జరగదు. 2. ఊపిరితిత్తులకు దగ్గరలో వున్న లింఫ్ గ్రంధులు పెద్దవిగా అవుతాయి. 3 వ్యాధి తగ్గినట్లయితే పూర్వం వ్యాధి మొదలైన చోట కాల్షియం లవణాలు చేర్చబడి గట్టిగా ఆ ప్రదేశం చేయబడుతుంది. పెద్దల్లో వచ్చే వ్యాధికి సాధారణంగా యీ మూడూ జరగవు.

క్షయ క్రిములు మనం త్రాగే పాలద్వారాను పీల్చే గాలి ద్వారాను శరీరంలో ప్రవేశిస్తాయి. క్రిమి శరీరంలో ప్రవేశించినంత మాత్రాన వ్యాధి వచ్చినట్లు కాదు. వ్యాధి సంక్రమించటం అనేది అనేక విషయాలపై ఆధారపడి వుంటుంది. 1. క్రిముల శక్తి—శరీరంలో శక్తిహీనత: క్రిములు ఎక్కువశక్తివంతం కానప్పుడు, శరీరంలో వ్యాధినిరోధకశక్తి అధికంగా వున్నప్పుడు క్రిములు నశిస్తాయి. 2. వయస్సు: వయస్సు తక్కువ అయినకొద్దీ ప్రమాదం ఎక్కువ. 3 సం. వయస్సులోపు పిల్లలకు యీ ప్రమాదం బాగా ఎక్కువ. తిరిగి, ఆడ పిల్లలో 12—16 సం. మధ్య, మగపిల్లల్లో 15—20సం. మధ్య యీ వ్యాధి వచ్చేందుకు అవకాశాలు ఎక్కువ. 3 సం. వయస్సులోపు పిల్లలకు వ్యాధి లక్షణాలు కనిపించకపోయినా మాంటోటెస్టు పోజిటివ్ అయితే వ్యాధి వున్నట్లు భావించి వైద్యం చెయ్యాలి.

[మాంటోటెస్టు— పి. పి. డి. అనే మందు కొంచెం చేతిమీద చర్మంలోకి ఇంజక్షన్ చేస్తారు. 48 గంటల తర్వాత ఆ ప్రదేశం నయాపైసంత మేర ఎర్రగాను, గట్టిగాను అయితే యీ టెస్టు పోజిటివ్ అని లేకపోతే నెగిటివ్ అని అంటారు. నెగిటివ్ అయితే క్షయక్రిములు అంతవరకు శరీరంలో ప్రవేశించలేదన్న మాట. పోజిటివ్ అయితే క్రిములు శరీరంలో అంతకుముందు ప్రవేశించినట్లు అర్థం. 3 సం.లోపు పిల్లలకు అయితే క్రిములు ప్రవేశించటమేగాక వ్యాధి వున్నట్లుగూడా అర్థం.]


3. మంచిపోషక పదార్థాలు గల ఆహారం లోపించటమేగాక, పొంగు, కోరింత దగ్గు మొదలైన వ్యాధులవలన శరీరవ్యాధి నిరోధక బలం తగ్గటం కూడా యీ వ్యాధికి కారణం కావచ్చు.

పెద్దల్లో వచ్చే క్షయ వ్యాధికి వుంటే 3 ముఖ్యలక్షణాలు, అనగా జ్వరం, దగ్గు, బరువు తగ్గటం, ఇవి ప్రైమరీకాంప్లెక్స్‌లో వుండక పోవచ్చు. పిల్లల్లో ప్రైమరీకాంప్లెక్సు కనిపెట్టడానికి పనికి వచ్చే లక్షణాలు యివి. 1. ఆకలి మందగించటం. 2. ఆటపాటల్లో సహజంగా వుండే ఆసక్తి లోపించటం. 3. నీరసం జలుబు, దగ్గు, కొద్ది జ్వరం. 4. పొంగు కోరింత దగ్గు మొదలైన వ్యాధులనుండి కోలుకున్నాక కూడా పూర్తి ఆరోగ్యం చేకూరక పోవటం. ఈ లక్షణాలు వుంటే ప్రైమరీకాంప్లెక్స్ అని అనుమానించి | మాంటోటెస్టు | రక్తపరీక్ష, ఎక్స్‌రే పరీక్షలు జరిపి నిర్ధారణ చెయ్యాలి. వీటిలో యే రెండు పరీక్షా ఫలితాలైనా రోగాన్ని సూచించితే వెంటనే వైద్యం చెయ్యించాలి.

ప్రైమరీ కాంప్లెక్స్ మందులవల్ల పూర్తిగా తగ్గే వ్యాధి. కాని మందును 6 నెలలదాకా వాడాలి. వైద్యుని సలహా లేకుండా ఇష్టం వచ్చినట్లు వాడితే రోగం తిరగబెట్టే ప్రమాదమే గాకుండా యీ క్రిములు మందులకు అలవాటు పడే ప్రమాదం కూడా వుంది. [రెసిస్టెన్సు డెవలప్ చేయడం]. ముఖ్యంగా దీనికి వాడే మందులు రెండు. అవి స్ట్రెప్టోమైసిన్ ఇంజక్షన్‌లు, అయిసోనికొటినిక్ ఏసిడ్ హైడ్రయిజడ్ బిళ్ళలు. ఇవికాక బలానికికూడా మందులు వాడాలి. ఇవన్నీ వాడే విధానం మీ వైద్యునికే తెలుస్తుంది.

ఈ వ్యాధి రాకుండా వుండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు: 1. కాచి చల్లార్చిన పాలనే వాడాలి పచ్చి పాలను వాడకూడదు. 2. పిల్లలకు మంచి పోషక పదార్థాలున్న ఆహారాన్నిచ్చి వ్యాధినిరోధక శక్తిని పెంపొందించాలి. 3. ఈ వ్యాధితో బాధపడుతున్న పెద్దల నుంచి దూరంగా వుంచాలి పిల్లల్ని. 4. 6 నెలలలోపు పిల్లలకు బి. సి. జి. టీకాలు వేయించాలి. 5. వ్యాధి లక్షణాలు కనపడగానే డాక్టరు వద్దకు తీసుకు వెళ్ళాలి. పరీక్షలు జరిపి వ్యాధి వున్నది లేనిది తేలాక తగిన సలహా పొందాలి.

— డా. ఎస్. పాండురంగారావు





అతని లక్ష్యం

గుళ్లపల్లి సుందరమ్మ

జరిగిన కథ

రఘు, రామం, వేణు ముగ్గురూ అన్నదమ్ములు. వాళ్ల ముద్దుల మరదలు సుధ. సుధ కుంటిపిల్ల. సుధ తల్లి జానకమ్మ. బర్మానుంచి బాధితురాలిగా వచ్చిన జానకమ్మకి ఆశ్రయమిచ్చారు శర్మగారు. ఆయన భార్య పార్వతమ్మకి సుధ అంటే ఎనలేని అభిమానం. సుధ తండ్రి యుద్ధానికి ఎలా బలి అయిపోయిందీ జానకమ్మ వివరించి చెబుతుంటే పార్వతమ్మ, వేణు ఆసక్తిగా విన్నారు తండ్రి మరణాన్ని తలచుకుని బాధపడింది సుధ. రాజమ్మగారు సుధని చూసినప్పుడల్లా కుంటిపిల్ల అని ఎత్తిపొడుపుగా మాట్లాడుతుంది సుధ బాధపడుతుంది. రఘు సుధ మీద ఎక్కువ అభిమానం చూపిస్తూ వుండడం రాధ కనిపెడుతూనే వుంది. రఘుని ఆకర్షించడానికి రాధ విఫల ప్రయత్నాలను చేస్తుంది. కార్యసాధనకు మంచిదని ట్రాన్స్‌ఫరయిన అన్నయ్య తిలక్ కుటుంబంతో హెచ్.బి. కాలనీ... (ప్రకటన) వద్దకి విశాఖ చేరుతుంది.

6

'అబ్బ ఆ వేడివేడి కాఫీ తాగితే మొహమంతా మళ్లీ చెమట పడుతుంది బాబూ! నువ్వు కాస్త దబ్బున కానీ...' అంది విసుక్కుంటూ రాధ.

'ఇదిగో, సామానింకా రాలేదేమో ఒక టుంబ్లె ఒకట్నేదు ఏం చెయ్యనూ' అని తన్లో తనే అనుకుంటూ ఎలాగో కాఫీ తయారుచేస్తుంది నిర్మల.

'బాబు'నిలా ఇచ్చి పనిచూసుకో అమ్మా. అంటూ అందుకుని దగ్గర కూర్చోపెట్టుకున్నారు పార్వతమ్మగారు. ఆవిడ రావడంతో పరమతృప్తి నిర్మలకి. ఈలోగా సామాన్ల లారీ రావడంతో ఇల్లంతా ఒకే హడావిడై పోయింది.

'ఏవేవి ఎక్కడ పెట్టించాలో త్వరగా చెప్పొదినా బరువు సామాన్లని మళ్లీ మళ్లీ మార్చడమంటే ఇబ్బంది' అన్నాడు హడావిడిగా లోపలికొచ్చిన మురళి.

'అయ్యో రామ చురుకుతనమన్నది ఏకోశాన్నా లేదు గదా?' అని సాధించుకుంటూ మేడ దిగొచ్చిన రాజమ్మగారు అక్కడ పావనాడిస్తూ కూర్చునున్న పార్వతమ్మగార్ని చూసి తెల్లబోయారు. ముస్తాబై సావకాశంగా కిందికి దిగొచ్చిన తల్లినీ, చెల్లెల్నీ చూసేసరికి మురళీకి ఒళ్లు మండిపోయింది.

వో మూర్ల ఇంట్లో ఇంత హడావిడి పడుతూంటే ఇప్పుడు సినీమాకేం తొందరొచ్చిందీ అనుకుని...'వదినె ఒక్కర్తే అలా అవస్థపడుతూంటే చూస్తూ అలా నిలబడతావేం రాధా! ఆ పనన్నా చూడు. లేకపోతే ఈ సామాన్లన్నా సర్దించు' అన్నాడు గద్దిస్తూ.

'పోనిద్దురూ, తనేదో పిక్చర్‌కి వెళ్లాలనుకుంటూంది...' అంది నిర్మల.

'అలాగైతే రండి. దారిలో దింపేసి వెళ్లిపోతా!' అంటూ తనూ లేచారు పార్వతమ్మగారు. ఇల్లున్న హడావిడిలో ఆవిణ్ణాట్టే ఆపడం ఇష్టం లేక బొట్టుపెట్టి తాంబూలం ఇచ్చింది నిర్మల. వో సారి బెట్టుచేశాకనే మరీ వాళ్ల కారెక్కారు రాజమ్మగారు. ఆవిడెదురుగా ఏమీ అనలేని మురళి వాళ్లు వెళ్లాక చాలా చిరాకుపడ్డాడు.

'మీ రిద్దరూ భోజనాలే చెయ్యలేకపోయారా' అంటూ లోపలికొచ్చాడు ఆలస్యంగా వచ్చిన తిలక్.

'ఇంతాలస్యమయిందేం కారు రిపేరా?' బల్లమీద భోజన సామగ్రి అమరుస్తూ అంది నిర్మల.

'మరే. ఈ చండాలపు రోడ్డులో ఇంత దూరం నడిచిందికదూ. కొద్దిగా ట్రబుల్ ఇచ్చింది.'

'ఈ నాలుగు రోజులకే ఇలా అయిపోయావేమిటి?' అన్నాడు నిస్రాణగావున్న నిర్మల మొహంలోకి చూస్తూ.

'ఏదో ఊరూ, ఇల్లూ అన్నీ కొత్తవడంవల్ల. నాలుగు రోజులు పోతే అదే సరిపోతుంది...'

'అన్నట్టు మురళేడీ?'

'ఇంతవరకూ సామాన్లన్నీ సర్దించి ఇప్పుడే స్నానానికి వెళ్లాడు.'

'సాయంత్రం పిక్చర్‌కి వెళ్దామా ?'

'నే రాను బాబూ'

'ఏం? ఎందుకనీ?' తడిచేతి నీళ్లని నిర్మల మొహంమీదికి విదిలిస్తూ అడిగాడు.

'ఏమందీ...' కళ్లు చికిలించుకుంటూ రెండు చేతులూ మొహాని కడ్డం పెట్టుకుంటూ అంది. ఈలోగా మురళి రావడంతో ముగ్గురూ భోజనంముందు కూర్చున్నారు.


'ఈ మార్పులో కాస్త మన పరిస్థితులకీ—అంటే స్వేచ్ఛా స్వతంత్ర్యాలకీ కాస్త మార్పుంటుందన్న ఆశతోనేగా, ప్రత్యేకంగా ప్రయత్నించి విజయవాణ్ణుంచీ ఇక్కడి కొచ్చేశాను! అందువల్ల, అక్కళ్లాగే ఇక్కడా నువ్వెప్పుడూ ఇంట్లోనే మగ్గుతానంటే ఒప్పేదిలేదు. తెలిసిందా.' నిర్మలని హెచ్చరించాడు తిలక్.

'మీ మాటెలా వున్నా, వదిన ఇక్కడికి రావడం నాకు మాత్రం చాలా లక్కీయే? అన్నట్టు, కారొచ్చేసింది గనక, మరి మనం ఎప్పుడు వెళ్దాం వదినా?' ఉత్సాహంగా అన్నాడు మురళి.

'ఏమో బాబూ. తల్చుకుంటేనే భయంగా వుంది నాకు.'

'అమ్మని గురించేనా, అమ్మెలాగా వెళ్లిపోతుందిగా? ఇక రాధా? మధ్యాహ్నమంతా అది ఇంట్లో వుండనే వుండదూ. అదీ

గాక ఇది ఏంతమాత్రం నరసి...
'చులాగ్గా చెప్పేస్తున్నారు. రాధ చాలా సూక్ష్మంగా అన్నీ పసిగట్టగలదు. ఇక మీ అమ్మగారిప్పటి మట్టుకు వెళ్ళితే మాత్రం మళ్ళీ ఈ కబురు మోసుకుని మనం ఆవిడ వద్దకేగా వెళ్ళాలి?'
'ఫరవాలేదు లెద్దురూ మిమ్మల్నెవరూ ఏమీ అనకుండా చూసుకునే పూచీ నాది. నరేనా' చెయ్యి కడుక్కొచ్చి మళ్ళీ తన కుర్చీలోనే కూర్చుని చేతులు తుడుచుకుంటూ అన్నాడు.
'ఆ అకాస్మాత్తుగా తిరగానే అమ్మగారితో



నహో మీరు 'హనీమూన్'కి వేంచేస్తారు. ఇక మీ అమ్మగారివద్ద చిక్కుకునేది నేను—'
'ఇంతకీ ఆ 'హనీమూన్' లేవిటో, ఆ వెళ్ళడాలేవిటో, నేనూ కాస్త తెల్సుకో వచ్చా!...ఏరోయి కొంపదీసి ఏ—'
'అలా వేసేసుకుంటే. ఈ గాలెన్నూ, ఈ బతిమాలింపులూ, ఎందుకు తిలక్, ఏదో మీ వంటి పెద్దల సమక్షాన్నా— వింటావ్ వదినా!' అన్నాడు నానుస్తూ మురళీ.
'అబ్బ, అంత తొందరైతే ఎలాగ కాస్త నిదానించండి' అంది తనూ భోజనం ముగించి భర్తకీ, మరిదికి వడ్డిస్తూ

అందిస్తూ.
'ఆ ఒకరికి చెప్పచ్చున్లెండి యెన్ని శ్రీరంగనీతులైనాను' అర్థంగా చూస్తూ అన్నాడు మురళి.
'ఏమన్నా మీ అంత తొందరపడలేస్తుమండీ మీ అన్నయ్యా'
'అయ్యో, ఆ వివరాలన్నీ నే నెరగనను కుంటున్నారు గావల్ను'
'అయితే మీరు విన్నది అబద్ధమై యుండాలి.'
'హోహో! అయితే ఆ తొందరపడ్డదంతా మీరే నన్నమాట'

'ఆహా నాకాపాటి ధైర్యం వుంటే ఇలా ఎందుకుంటానూ'
'సరి మేమే తొందరబుద్ధివాళ్ళం. ఇక అసలు సంగతి చెప్పండి.'
'చెప్పాగా భయమేస్తోందని'
'సరి మీమీద ఆశ పెట్టుకుని మేం వుంటే, మీరింత పిరికితనం చూపిస్తే ఎలా వదినా!'
'లేకపోతే నువ్వు దీని సహాయం కోరడమేమిటి. అందులో మా ప్రేమ సందేశాల నిమిత్తం. హు మేం మొదటిసారి విడిగా మాట్లాడుకున్నప్పటి దాని ప్రవర్తనని విన్నావంటే, ఇక దాని సహాయం కోరవు

పిరికిదా, 'మా ప్రయత్నాలన్నీ ఫలించేంత వరకూ దయచేసి మీరిందులో జోక్యం చేసుకోకండి వదినా' అని బతిమాలు కుంటావుకూడా—' ఇంకా అతనేదో చెప్ప బోతూండగా 'చాల్లు ఊరుకుందురూ' అని మందలించింది సిగ్గుతో నిర్మల.
'అయితే చెప్పుకుంటే, గొప్ప సిగ్గు అమ్మమ్మ అంటావ్ అంతేనా' అన్నాడు నవ్వుతూ.
'అంత సిగ్గుపడ్డానికేంవుందని! మహారాజులా చెప్పండి.'
'ఏమిటి? మళ్ళీ తరవాత నవ్వు నవా

యించ కూడదు'
'అలా పెంచుకు పోయేబదులు ఆ కాస్త రహస్యమూ చెప్పెయ్యరాదూ తిలక్ ను గ్గా?'
'అసలేవన్నా ఉంటే కదండీ, చెప్పేం దుకూ, అందుకే ఈ జంకు' నవ్వింది నిర్మల.
'ఆహా, అందాకా వచ్చిందీ కథా, అయితే వినరా మురళీ' అంటూ తీవిగా కాలుమీద కాలువేసి తొడమీద కొట్టుకున్నాడు తిలక్. నేనూ సిద్ధంగా వున్నానన్నట్టుగా నటిస్తూ, నోరు గట్టిగా మూసుకుని చేతులు కట్టుకుని బడిక్కురాళ్ళా కూర్చు

అతని లక్ష్యం

న్నాడు మురళి. మళ్ళీ వోసారి నిర్మల వేపు చూశాడు తిలక్.

'ఊఁ, కానివ్వండి నాకూ మళ్ళీ జ్ఞాపకం చేసినట్టవుతుంది' అంది ధైర్యంగా నిర్మల.

'వో సారేం?— ఆఁ! జ్ఞాపకం చేసుకోనీ'

'నా మొహంలాగే వుంది. నిజమైన రసికత గలవారైతే— మీకీ—'

'ఈ జన్మలో మళ్ళీ అనుభవించ తరంగాని ఆ మధురాతి మధుర సన్నివేశాన్ని మరుస్తానా?' అంటావ్. అంతేనా?' అంటూ, భార్య ప్రారంభించిన వాక్యాన్ని తనే పూర్తి చేశాడు తిలక్.

'ఆ, అదీ,' అంది దాన్ని ఆమోదిస్తూ నిర్మల.

'ఉష్! మన పెళ్ళికిముందు వో మంచి బహుమానాన్ని అతి రహస్యంగా నీకు తెచ్చిస్తే, అది పట్టుకెళ్ళి పదిమంది మధ్యా కూర్చున్న మీ అమ్మచేతుల్లో పెట్టినట్టూ! జ్ఞాపకం వచ్చేలోగా హడావిడిచేసి, నీ తెలివి తక్కువతనం చూపిస్తే ఎలాగా!' అన్నాడు చెప్పదల్చుకున్న రహస్యాన్ని ఉపమానం చెప్పినట్టుగా బయట పెడుతూ తిలక్.

'అబ్బబ్బ ఏ వబద్ధాలుగద,' అంది రోషంగా నిర్మల.

'పైగా ఇదోట్టా. అసలందువల్ల నేగా, అప్పట్నుంచీ మళ్ళీ మన పెళ్ళైన ఆరుమాసాలవరకూ, బహుమతులు కాదు కదా, మళ్ళీ ఎక్కడ వాళ్ళమ్మకిచ్చి చదవమంటుందో నన్న భయంతో చివరకి వొక్క ఉత్తరంకూడా రాయడం మానుకుంటూ' అన్నాడు కన్నుమీటుతూ హాస్యంగా తిలక్.

'మరీ ఇంతబద్ధాలాడేస్తే ఎలాగ తిలక్' అన్నాడు నవ్వుతూ మురళి.

'ఆ. అలా అడగండి' అంది తప్పట్లు కొట్టి నవ్వుతూ నిర్మల.

'నేనా అబద్ధమాడుతుంటా' అన్నాడు రోషంగా తిలక్.

'లేకపోతె ఏవిటి! పెళ్ళికి ముందల్లా నువ్వు రాసిన ఉత్తరాల్ని అతి రహస్యంగా పెప్పరేసింది! పుట్టినరోజూ వగైరాలకు నువ్వు కొన్న బహుమతుల్ని రహస్యంగా పార్సిల్ చేసినవాణ్ణి, నేనైతే ...ంగా అంతకోత కోసేస్తే! ఏవన్న మాటని? ఏవంటావ్ వదినా' నవ్వుతూ చల్లగా అంటించిన ఈ మాటకి ఎరుపెక్కిన మొహంతో నిర్మల తలొంచేసుకుంటే, 'నా పరువు కాస్త తీశేశావు కదురా?' అంటూ లేచాడు తిలక్.

'ఇంతకీ మీ విషయం తెముల్చుకోనే లేదు' అంది నిర్మల. అసలు ఊర్లో వున్నప్పుడుకూడా ఒక్క రాధ తప్పితే మిగతా వారంతా, రాజమ్మగారివద్దకన్నా వదినైన నిర్మలవద్దనే చనువుగా వుండడం అలవాటు.

'అన్నట్టు చెప్పడం మర్చిపోయాను. ఈ వారంలో నేను క్యాంపు వెళ్తున్నాగానీ! మీ పనులన్నీ నే తిరిగొచ్చేలోగా ముగించుకోండి. మళ్ళీ నే తిరిగి రావడంతోనే మా ఫేక్టరీ వార్షికోత్సవాలు ప్రారంభమైపోతాయి. అప్పుడింక ఊపిరి తీసుకుందుక్కూడా తీరుబడుండదు నాకు. తెలిసిందా' అన్నాడు తిలక్.

'రక్షించావ్. నువ్వే ఇలా వొక గడువంటూ పెట్టేశావంటే! ఇక వదినెను హెచ్చరించాల్సిన అవసరమేవుండదు నాకు' అంటూ తనూ లేచాడు మురళి. వాళ్ళిద్దరూ మళ్ళీ పనిమీద వెళ్ళిపోవడంతో బాబు లేచేలోగా మిగతా పన్లు పూర్తి చేసుకుందుకు తలపడింది నిర్మల. అనుకున్న ప్రకారం ఒక నాలుగు రోజులున్నాక రాధనిక్కడ వదిలేసి తను తిరిగి విజయవాడ వెళ్ళిపోయారు రాజమ్మగారు. ఆ రోజు నుంచీ రాధ లేని సమయం చూసి ఆలోచన్లు జరుపుతూన్న వదినా మరుదులిద్దరూ చివరకి నళినీ వాళ్ళింటికెళ్ళి రావడంకోసరం ఒక సాయంత్రాన్ని నిశ్చయపరుచుకున్నారు.

'నీ అభిప్రాయం ప్రకారం ఇవాళ నిన్ను మీ ఇంట్లో కల్సుకుందామా వదినొస్తుంది.' అన్నాడు విడిగా ఒక్కర్తే హాస్పిటల్ వేపు వెళుతూన్న నళినివద్దకెళ్ళి మురళి.

'అబ్బ, ఈ మిగతా ఏడాదీ అయ్యేలోగా ఎందుకో ఇంత తొందర.' తలొంచుకునే అంది నళిని.

'ఎవరో ఒకరు త్వరపడితేగా రెండోవారి ప్రయత్నం సులువవడం.'

'అయినా అపరిచితురాలైన మా ఇంటికి ఆవిడ్ని ముందుగా రమ్మనడం భావ్యం కాదు. కావలిస్తే బీచిలో కల్సుకుందాం.'

'ఇదీ వో మంచి ఐడియాయే. అలాగే చేద్దాం...అయితే రేపు సాయంత్రం ఈ బ్లాక్‌వద్దే సిద్ధంగా వుండూ.'

'అలాగే.' గబ గబా వెళ్ళిపోయింది నళిని.

నళినిది చాలా దూరాలోచన బుద్ధి. ఎంతో పరిశీలిస్తేనే గానీ ఎవ్వరితోనూ స్నేహం చెయ్యదు. ముక్కుకి సూటిగా పోవడమే తప్ప తిప్పించీ, మళ్ళించీ మాట్లాడ్డం అలవాట్లేదు. అందువల్లనే చిన్నప్పట్నుంచీ అదే ఊర్లో వుంటూన్నా, ఆవిడకున్న స్నేహితులు బహు కొద్దిమందే.

నళినితో చెప్పిన ప్రకారం మర్నాడు సాయంత్రం చెప్పిన టైముకి సరిగ్గా, నిర్మలతోసహా నళిని పనిచేస్తూండే బిల్డింగ్ వేపుకొచ్చి 'హారన్' ఇచ్చాడు మురళి. మరో అయిదు నిముషాలకల్లా గబ గబా మేడ మెట్లు దిగొచ్చి నిర్మలకి నమస్కరించి, నిర్మల పక్కనే తనూ కూర్చుని, తలుపు మూసింది నళిని. కారు బీచి చేరుకుని ముగ్గురూ వో నిడప్రదేశంలో కూర్చునే దాకా ఎవ్వరూ మాట్లాడలేదు.

'మీ బాబా?' పలకరిస్తూ బాబు నందుకుంది నళిని. 'ఈ ఒక్క పాపేనా?!'

'ఔనండీ వీడు నాలు. పదిమంది పెట్టు. ఏ పనీ చేసుకోనివ్వకుండా.'

'ఔనా బాబూ?' బాబు బుగ్గల్ని నిమిరింది నళిని.

'కొత్తన్న మాటే లేదు.'

'అదే చూస్తున్నా,' చనువుగా అంది నళిని.

కొత్తవారితో పరిచయం అందులోనూ ఇటువంటి విషయంలో చూడ్డానికని రావడం అన్నది తెలిసుండే ఉన్నదున్నట్టు అలాగే వచ్చేసిన నళిని నిరాడంబరత్వాన్ని మెచ్చుకుంది నిర్మల. రాధలాగ కొట్టొచ్చినట్టు కనిపించే ఆడంబరపు అందం గాకుండా నిరాడంబరంగా ఇంపితంగా సంసారపక్షానికి తగినట్టు ఆ చక్కని చామనచాయలో మరుగునపడి వున్నట్టుగా వుండే సౌందర్యం నళినిది. మొత్తానికి నళినికి నిర్మలా నిర్మలకు నళిని ఒకరకొకరుగా నచ్చినందున అరవ

మరికలేపీ లేకుండా సూటిగా నడిచింది సంభాషణ.

'రాధ! మీరింకా కొత్తనుకుంటా' అంది నిర్మల.

'అప్పటండీ అయినా ఆవిడ పద్ధతులు నాకంతగా నచ్చనందున మా ఇద్దరి పరిచయం ఎప్పటికీ పాతబడదనుకుంటా' అంది నళిని. కొంతసేపు మనుషుల తత్వాలపై విమర్శ నడిచాక 'సరే ఇక లేద్దామా? ఏదో ఈకాల పరిస్థితుల్ని బట్టి పిల్లల కెంత స్వేచ్ఛనిచ్చినా, పెద్దవారితో సంప్రదించడమన్నది ఒకటుందిగా! అదీగాక అలా చెయ్యడమే భద్రతా క్షేమంకూడా. అందువల్ల ఈ విషయం అత్తగారికి రాసి త్వరలో వారి అభిప్రాయం తెలియజేస్తాం' అంది లేస్తూ నిర్మల.

'అదే మంచి పద్ధతని నా అభిప్రాయం కూడా. అందుకే శేఖర్ మురళిని కూడా' ఏదో చెప్పబోయిందల్లా ఉబ్బిన నాలిక్కరుచుకుంటూ ఆగిపోయింది నళిని.

'పోనీలే నాతో చెప్పొద్దు. ఆ తొలి అనుభవాలూ అంతరంగిక రహస్యాలూ అలాగే నీ హృదయంలో పదిలం చేసుకున్నావంటే భవిష్యత్తులో ఏ కారణంవల్లనైనా కల్గుతూండే వేదనల్ను మరిచేందుకు ఆ మధుర స్మృతులు అమూల్యంగా పనిచేస్తాయి' అంది నళిని తలని ప్రేమతో నిమురుతూ నిర్మల. ఆ తరవాత మెల్లిగా ముగ్గురూ బయల్దేరారు.

మొత్తానికి ఒక రెండుగంటల కాలాన్ని వారక్కడ సంభాషణతో గడిపినా ముఖ్యమని తోచినపుడు ఏ ఒకటొ రెండు విషయాల్లోనో తప్ప మురళి కల్పించుకోలేదు.

'అబ్బ ఈ బీచికొస్తే, ఇదే అవస్థ. అంది దాన్లో కొసరించి పల్కరించిన ఒక రిద్దరు స్నేహితుల్ని చూసి నళిని.

'ఈ పాటికే ఇంత ఫీలైతే ఎలాగా. ఇంతకీ మనిద్దరం కలిసి తిరిగేస్తున్నామన్నది ఎవరెరగరనీ' అన్నాడు మురళి.

'అదే పొరపాటు. ఊరంతా ముంచడానికి ఏరంతా గండిపడాలా? ఒక్కచోట కట్ట తెగిందంటే చాలు. అంది కార్లో వెనకాల కూర్చున్న నళిని.

'ఏటి ఆసలిటువంటి ప్రచారాలకి దేనికి ఉంది ఆడవాళ్లూ, ఆనువిచ్చేది మొగవాళ్లూను, ఎక్కడా అంతే' అంది. నిర్మల.

వారు హాస్టల్ వద్దకి చేరుకునేసరికి, నళినీవాళ్ల కారక్కడే వుంది! సిద్ధంగా కూర్చునున్నాడు డ్రైవరు.

మురళినీ, నళినిని మార్చి మార్చి చూస్తూ ఓసారి నవ్వుకుని నళినికోసరం తలుపు తెరిచేడు డ్రైవరు. వెంటనే వీడ్కోళ్లు చెప్పుకుని ఎవరిదార్ని వారు వెళ్లిపోయారు.

ఇంటికొచ్చిన నళినిని చూడగానే ముసి ముసి నవ్వుల్నవ్వుకుంటూ వాళ్ల మేనమామ అవతలికెళ్లిపోతే! 'ఏమే మనవరాలా? ఇంకా అక్కడా, ఇక్కడా అని మేం సమ్మంధాల్ను వెతుకుతూంటే?'—అంటూ రాగంతీసింది నళిని అమ్మమ్మ అర్థభావంతో?

'అలా మీ కందరికీ అంతశ్రమివ్వడం ఎందుకనీ'—అని సూటిగా బదులిచ్చింది తల్లి చేతుల్లోని కప్పు సాసర్ల నందుకుంటూ నళిని.

'అబ్బో? నీకాపాటి తెలిసొచ్చిందంటే మాకింక కావలసిందేముందినా?' మరి ఆ నువ్వెందుకున్నవాడి కులం గోత్రం—

'నాకూ ఆపాటి తెల్సు నమ్మమ్మా. ఊళ్ళో అందరూ వినేలా తెలవకనే' విసుక్కుంది నళిని.


'అందరూ వినకుండా రహస్యంగా పెళ్లి చేసుకుంటావా అయితేనూ...' నళిని తల్లి మందలించింది.

'అబ్బబ్బ. అసల్సంగతి తొందరలేసిదాన్నూర్కే అలా అల్లరిపెట్టేస్తారేవిట్రా అంతాను...' అంటూ అక్కడకొచ్చిన జోగారావుగారు ఏవిటమ్మా అసలు విషయం అని లాలనగా అడిగారు పిల్లల ఆశయాలకి బాగా ప్రాముఖ్యత ఇవ్వాలనుకునే జోగారావుగారు.

'ఏమీ లేదు నాన్నా' నా క్లాస్‌మేట్ ఒకతను ఇప్పుడు నాతోటే పని చేస్తున్నాడు. అతడు తన అభిప్రాయాల్ని వాళ్ల వదినగారిద్వారా అడిగించాడు. నేనూ మా వాళ్లని కనుక్కుని సమాధానం పంపుతానన్నాను. అంతే

'మరి ఈ విషయాలేవీ నాతో చెప్పలేదేం?

'ఏదీ, సాయంత్రమే ఆవిడొచ్చి నాతో మాట్లాడరు రాత్రి మీకు ఈ విషయం చెప్పాలని అనుకున్నా, ఇంతలోనే ఈ చిచి మహాంమావయ్యగారి కబురుకి చిలవలూ, పలవలూ పెట్టి చెప్పుకుంటున్నాడు



వాళ్లంతా ఏకగొడవ చేసేస్తున్నారు.'

'వాళ్లతో కేంటివిట్నేగాని, నీ కతడు నచ్చాడా'

'ఆ, ఈ అయిదారేళ్ల పరిచయం లోనూ కొద్దిగా ముక్కోపం తప్పించి వేరే ఏవిధమైన లోపమూ అతన్లో నా క్కనిపించలేదు.'

'భేష్, ఇద్దరూ ఒకే చదువు ఒకే ఉద్యోగం ఒకర్నొకరు ఇష్టపడ్డారు. అంతకన్నా ఇంకేంకావాలి — '

'బాగుంది ఇక కులమూ, గోత్రమూ—'

'కులం బ్రాహ్మలే గోత్రాల గొడవ నాకు తెలియదు' — తల్లివేపు విసుగ్గా చూస్తూ అంది.

'అబ్బ ఊరుకుందూ. ఏదో నీ చెప్పు చేతల్లో ఇంట్లో వుండే పిల్లల్నన్నట్టంటావేవిటి దాన్ని' అని భార్యని కాస్త మందలించి 'చూడమ్మా, నీ వరకూ కుర్రవాడి వివరాలన్నీ నువ్వే ఎంచుకున్నావ్ గనక, నీ కభ్యంతరం లేదంటే నేనోమారు అతణ్ణి, వాళ్ల పెద్దవాళ్లనీ కల్సుకు మాట్లాడుతాను ఏమంటావ్.'

'అలాగే నాన్నా, అసలామాటే మీతో చెప్దామనుకుంటున్నా నేను. అతని అభిప్రాయంకూడా అదే నాన్నా. మన శర్మగారికేదో బంధువు లనుకుంటా కూడా వాళ్లు'—

'వారి దేవ్వూరో'—

'ప్రస్తుతం విజయవాడలో సెటిలయ్యారుట వాళ్ల నాన్న.'

'కొంపదీసి ఆ చక్రపాణిగారి వియ్యాలవారు కారుగదా ?'

అనుమానంగా అంది అమ్మమ్మ.

'వుండదమ్మా' వారిది బర్మాటకమూ' అంది నళిని తల్లి.

'అన్నట్టు పేరూ అట్నుంచొచ్చి సెటిలైవవారే అనుకుంటా.'

'పేరు తెలుసా' ఆలోచనగా అన్నారు జోగారావుగారు.

'ఏదో తమాషాపేరు నాన్నా ... ఆ ? విశ్వనాథదత్తు — దత్తుగా రంటా రనుకుంటా...'

'ఆ. అయితే వాళ్లే. ఎవరో అమధ్య చెప్పారుకూడా వారి రెండో అబ్బాయి వున్నాడని...అయినా ఆ రాక్షసితో ఎవరు పడ... బాబూ' తెంపుచేతులూ పైకెత్తి

అతని లక్ష్యం

ఒక్క దండం పెట్టేశారు నళినితల్లి...

'ఆ, ఆవిడ గయ్యాళితనం దాన్నేం చేస్తుంది లెద్దూ—

'అంతేకూడా కాదోయి ? ఆ కుర్రవాడెవరో పిల్లని ప్రేమించి దాన్నే చేసుకుంటాననికూడా అందరితోటీ స్పష్టంగా చెప్తున్నాట్టకూడా. ఆ సంగతెరక్క, ఈ వెర్రిఇల్లాలు పాతికవే లిస్తారా ? ఏభైవే లిస్తారా !' అంటూ బేరాల్చేస్తూందిట. తెలిసిందా. ఆవిడమాటలు విన్నాక జోగారావుగారేదో అనబోతూంటే తనడ్డొచ్చి 'ఆ, అతను చేసుకుంటా నంటున్నా 'ఆ ఎవతైనో' వేనే నాన్నా.' అంది పక పకా విరగబడి నవ్వుతూ నళిని.

'ఇదుగో అమ్మాయి. నువ్వు పెద్ద చదువుకున్నదానివే అయినా అమ్మాయ్‌గనీ ఇటువంటి విషయాల్లో తొందరపాటు పనికిరాదుసుమా' అంది మందలిస్తూ తల్లి.

'ఆ మాటా నిజమే నళినీ ? వాళ్లు చెప్పిందీ విన్నేనా? లేదు'—

'ఛా, నేనెరగనా నాన్నా ! ఇంతకీ నేనేమన్నా అజ్ఞానావస్థలో వున్న పిల్లనా మీరంత హెచ్చరించేందుకూ. లవిడ గయ్యాళిదన్నమాటేవో విజమే. అందుకే అంచేత ఫలితంగా మునుముందే గొడవలూ రకుండా వుండేటట్టు అతనేదన్నా ఏర్పాటు చేస్తానని మాటిచ్చాలని చెప్పేస్తా'—

'అవ్వ. నువ్వే అలా అడిగితే ఏమన్నా బాగుంటుందా.'

'అందుకని అలాటి మొహమాటా లన్నింటికీ పోయి ఇప్పుడు నోరు మూసుకుంటే తరవాత ఆ నరకం అనుభవించే దెవ్వరని' మాటిగా అడిగింది తల్లిని.

'చాలా బాగుందమ్మా. ఏవండీ విన్నారా'

'ఏం న్యాయమైన మాటే అందీ...అది చెప్పినట్టు ఇప్పుడు మెత్తగా ఊరుకుంటే తరవాత యాతన్లు పడాల్సింది అదా,నువ్వా. ఈ రోజుల్లో పిల్లలకి మనమేమీ చెప్పక్కర్లేదు. నువ్వూరుకో' మళ్లీ తన పని చూసుకుందుకు వెళ్లిపోయారాయన.

'ఎలా వుంటాడే బావా ?...' అంది అమ్మమ్మ పక్కనే కూర్చుని అన్నీ చక్కగా విని అర్థం చేసుకున్న ఎనిమిదేళ్ల పిల్ల దేవిక.

'ఆదికి ముందు'—నళిని ఏదో అనబోతూంటే—

'ఆదికి ముందుగా ఈ ఒరపేవిటే? 'అందాకా బావా' అను' అంటూ దిద్దాడు అసూయ పట్టలేక నళిని మేనమామ.

'నిన్నెవ్వరూ చెప్పమన్లే దిక్కడ' అంటూ గునిసింది నళిని చేయి పట్టుకుని ఊపుతూ.

'ఎలా వుంటాడా? నల్లగా, లావుగా, బొంగ్ర ముక్కూ, తుట్ట పెదిమెలూ, బుంగమీసాలూ'—

'ఛా ఛ? అయితే అచ్చంగా ఈ మావయ్యకిమల్లేనే వుంటాడన్న మాట. ఛ. నీకసలు ఎంచుకోవడమే తెలియదు. పో—'అంది. కళ్లూ, ముక్కూ పెట్టడంలో తన అయిష్టాన్ని వ్యక్తపరుస్తూ.

'పోనీలే. నువ్వు మంచి అందగాణ్ని చూసి ఎంచుకుందువు గాని ఏం?' చెల్లెలి చెంప మీద ముద్దుగా ఒక్కటంటిస్తూ అంది నళిని.

'ఛీ, నే నసలు పెళ్లే చేసుకోను, బాగా చదువుకుని నీకుమల్లే డాక్టర్నవుతాను.'

'మరి మీ అక్కయ్య అటు డాక్టరమ్మాయి ఇటు పెళ్లీ చేసుకుంటూందిగా' అన్నాడు. మళ్లీ ఆ అవకతవక మావయ్య.

'చెప్పాగా అక్కయ్య కేవీ తెలియదనీ నేనలాకాదు పెద్ద డాక్టరమ్మనై ఇన్నోసి మందుల్ని కనిపెట్టి నీలాంటి వాళ్లందర్నీ బాగుచేస్తా.'

'నాలాంటి వాళ్లేవిటేవ్. దుంగ ముక్కలా నేనుంటేనూ' అన్నాడు ధైర్యాన్ని ప్రదర్శిస్తూ హాస్యంగా మావయ్య.

'దుంగలా ఒళ్లుండగానే సరా మావయ్యా. కాస్తంత బుర్రకూడా వుండొద్దూ' అంది నవ్వుతూ నళిని.

'అమ్మమ్మా బుర్రకాదే, అంత పెద్ద బుర్రని ఇంత చిన్నవేలో ఎలా పెట్టుకోగల్నేనీ. ... గట్టిగా ... ంటుంది. ముక్కూ చెవులూ, పెదిమలూ, ఇలాంటివన్నీ మెత్తగానూ చిన్నవిగానూ వుంటాయి గనక, ఇలా పట్టుకుని ఎలా కావల్సి కొంతని వంచి ఇలా మిగతా అంతాకో సేసి కుట్టెయ్యొచ్చు.'

అంది మేనకోడలు ముక్కుని నిజంగానే పట్టుకుని. ఇన్నీ అభినయంతో చూపిస్తూ.

'అబ్బ వదలవే. ఇప్పుడేం చేతులో కత్తి లేదు, బతికిపోయాను. లేకుంటే అంతపనీ చేసేసుండేదానివే' అన్నాడు బలవంతంగా దేవిక చేతిపట్టు విడిపించుకుని, కందిపోయిన ముక్కుని తడుముకుంటూ మావయ్య.

'మరలా కోసేసి కుట్టేస్తే అసహ్యంగా వాత పడదూ?' అంది. అంత చిన్నపిల్లకి తోచినా అదీ ఓ మంచి 'ఐడియాయే' అనుకుంటూన్న నళిని, ఆపై ఇంకా ఏం చెప్తుందో తెల్సుకుందాం అన్న కుతూహలంతో.

'ఆహా! బాస్ నేను డాక్టర్నయ్యాక అలాంటివన్నీ తెలియకుండా సర్దుకునే ఆపాటి మందేదన్నా కనిపెట్టలేక పోతానా ఏం లేదూ. అంతగా కనిపెట్టలేకపోయినా ఇన్ని వంకర్లుండే కన్నా అసహ్యంగా వుండదుగదా ఆ గుర్తు' అంది. అతి సులువైన విషయంలా తీసిపారేస్తూ దేవిక.

'నా బంగారు తల్లివికదే. మీ అక్కయ్య డాక్టరయిందన్న మాటేగాని నువ్వన్నట్టుగా ఎందుకూ ప్రయోజనం లేదు. పోనీ నువ్వయినా దబ్బున పరీక్షలు ప్యాసై, నాక్కూడా లోపాలన్నీ తీర్చేద్దువుగాని' అన్నాడు అమాంతంగా మేనకోడల్నెత్తుకుని ముద్దాడి దింపుతూ. పాపం కావలసినంత ఆస్తికి ఏకైక వ్యక్తయ్యుండీ విద్యాబుద్ధులు లబ్బక మొద్దులా వుండిపోవడంతో పాటు అతి కురూపికూడాఅయిన ఆ మావయ్య 'నిజంగా ఇటువంటి వైద్యాలే గనక ఏ నిపుణుడన్నా కనిపెడితే తనవంటివారికి ఎంత ఉపయోగం వున్నా' అని అనుకుంటే 'నిజంగా మావయ్యన్నట్టు, తనంత చదువూ చదువుకున్నందుకు ఇటువంటి ముఖ్యవిషయాల్లో పరిశోధనలు జరపకపోవడం గొప్పలోపమే' అనుకుంది అదే సమయాన్న నళిని.

'పాపం పాపలేని వాడికి కూటి మీదే లోకం' అన్నట్టు. వేరే ఏవిధమైన వ్యాపకమూ లేని మావయ్యకి ఎప్పుడూ, తన పెళ్ళిగురించే ధ్యాస. అందుకోసరం ఎన్నెన్నో విధాల విశ్వప్రయత్నాలు చేసి, రహస్యంగానూ, బహిరంగంగానూ అనేక సార్లు అవమానంపాలు కూడా అయ్యాడు పాపం అతడు.

తన అక్కగారూ, తన తల్లీ తన కోసరం సుధని అడగాలని అనుకోవడం విన్న మావయ్య, ఒకసారి తన మేనల్లుడి కోసరం వచ్చిన వేణుతో పళ్ళికిలించుకుంటూ ఈ ప్రస్తావన తెచ్చేసరికి కోపంతో అతణ్ణి తన్నేంత పని చెయ్యడమే గాకుండా, తమ సుధని అంత తక్కువ బుద్ధితో ఊహించుకుంటూన్నందుగ్గాను తన స్నేహితుడితో సహా ఆ ఇంట్లో వారందర్నీ దులిపేసొచ్చాడు వేణు. అంతతో పోనివ్వకుండా తనుచేసిన పొరపాటుని ఒప్పుకునేటంతవరకూ మళ్ళీ వారింటి గుమ్మం తొక్కలేదుకూడా.

'అయినా, చక్కగా అందంగా ఎంతో బావున్న రఘు వుండగా, అతన్ని మానేసి మన్నీ బాగులేని బావనెందుకెంచుకున్నావక్కా!' అంది మావయ్య దింపగానే నళినితో దేవిక, మళ్ళీ.

'పోనిద్దూ ఇతనైతేనేం. నువ్వు డాక్టరువయ్యాకే. బాగా తయారు చేసేస్తావు' అంది. 'హుం మొదట్లో అతని కోసరం ఆశపడి అది అందరాని పండు కోసరం ఆశపడడంవంటిదేనని తెలిసి రాగానే ఆరంభంలోనే ఆ కోరికను తుడిచేసుకున్నానే తల్లీ' అని మనసులో అనుకుంటూ.

'ఏవిటే అప్పట్నుంచీ దీని గొడవ?', మళ్ళీ వచ్చింది అమ్మమ్మ.

'అబ్బే. ఏవీలేదు ఆ పిల్లా డెలా వుంటా'డని అని అడిగితేనూ పెద్దవాళ్ళందరికన్నా ఇది మేలే! దీనికైనా ముఖ్యమైన సంగతి, ఏదో దాన్ని గురించి మాత్రమే అడగాలని తోచిందీ అనుకుంటున్నాం' అంది నళిని మీరంతా అర్థం మాలిన సాంప్రదాయాల్ని గురించే అడిగారు గాని అసలు విషయం ఎవ్వరన్నా అడిగారా అన్న అర్థాన్ని ఆవిడకి తోచేటట్టు.

'ఆదా. అదిపిసిగ్రదీ. మధ్యముందుగా ఈ మాటన్నా నా చెవిని వేశావ్. అది ఆపాటికూడా చెప్పకుండా ఆ చేసుకున్నవాణ్ణి తీసుకొచ్చి ఏకంగా ఎదుట నిలబెట్టేస్తుంది. ఏమే' అంది ముసిముసి నవ్వుల్నవ్వుతూ అమ్మమ్మ అది తప్పన్నట బలంరుసూ!

'అయ్యో రామా సభ్యతగా ప్రవర్తించడమన్నది ఇంకా ఎప్పటికి తెల్సుకుంటారో మనవాళ్ళు' అనుకుంటూ లేచి తన గదిలోకి వెళ్ళిపోయింది నళిని.

(ఇంకా ఉంది)




డైమండ్ బ్లవుజ్


ఈసారి 'డైమండ్‌నెక్' బ్లవుజ్ చేసి చూడండి. ముఖ్యమైన సూచనలని జాగ్రత్తగా ఆచరిస్తే తప్పులంతగా రావు. 'ఫ్రంట్'లో డైమండ్ మాత్రం పలక వచ్చేచోట పెట్టే మడతని చాలా నీటుగా చూడాలి. అప్పుడే దాని అందం బహిర్గత మవుతుంది.


బొమ్మలోవున్న మాదిరి అంకెలు లెక్కించుకుంటూ కత్తిరించుకుని ముందుగా చేతి మడతలు చేతికుట్టుతో పూర్తిచేసుకుంటారు.


సాధారణంగా ఈ మాదిరి బ్లవుజు బటన్సు వెనక్కి పెట్టుకోవటమే సబబు. ఈ నేనిచ్చిన బ్లవుజు కొలతలు లూజా పెరిగినా బ్లవుజుని రిపేరు చేసుకో నక్కర్లేదు, రబ్బరు మాదిరిగా. క్రాసు ముక్క అవటంచేత అదే సాగిపోతుంది.

చాలా బాగా కుట్టేవాళ్ళుకూడ చేతు లతుక్కునే దగ్గర పొరపాట్లు చేస్తుంటారు. కాబట్టి షేపులు తీసినవయిపు ముక్క యెదురుభాగానికి అతుక్కునేలా చేసుకోవాలి. ఆలాగే డైమండతికిన తరువాత. మెడ కుట్టేటప్పుడు' పైపింగ్‌కి వేసినట్లే క్రాసుముక్కలు చేర్చుకుని కుట్టుకుంటే నీటుగా కరెక్టుగా వస్తుంది. కావాలనుకున్నవారు క్రింద క్రాసుపట్టీ అతుక్కుని చేతి పని చేసుకోవచ్చు, అక్కర్లేదనుకునే సెంటీ మీటర్లు బట్టనుంచి వేరు చెయ్యండి. $6\frac{1}{2}$ అంగుళాలు (షోల్డరు) భుజాలకి, మార్కు చెయ్యండి. 5 అంగుళాల చేతి కత్తిరింపుకి (చంకలు) మార్కు చెయ్యండి. $3\frac{1}{2}$ అంగుళాలమెడ ప్రక్క భాగం (షోల్డరువైపు) మార్కుచెయ్యండి. మెడదిగువభాగం (ఈ వేసుకునేది వెనుక భాగంగా గుర్తించగలరు) 4 అంగుళాలుంటే చాలా బాగుంటుంది. 'యెందుకంటే!' ఎదుటిభాగం పూర్తిగా మూసి వుంటుంది కాబట్టి అక్కర్లేదనుకున్న వారు—ఒక్కఅరంగుళంమాత్రమే తగ్గించవచ్చును. భుజాలు కొద్దిగా షేపులు తీసి









వున్నంకావి పొడుగా, పొట్టికాని మధ్యరగతి అతివలకి సరిపోతుంది. బట్ట కూడ అరవై సెంటిమీటర్లలో కుల్లవ్తంగా కుట్టుకోవచ్చును. ముందుగా వెనకభాగం తీసి మిగిలిన బట్టలోంచి చేతులెటు వస్తాయో, ఎదురుభాగంలో క్రాసు యెలా వస్తుందో చూసుకోవాలి—క్రాసుగా వచ్చేందుకు తప్పనిసరిగా వీలు చూసుకోవాలి. ఈ యెదురుభాగం క్రాసు తియ్యాలనే సంగతి జాకెట్లు కుట్టుకుని తొడుక్కునే చాలామందికి తెలియదు. కాని—వెనక భాగం కరెక్టుగా తీసేసి, దానికన్న ఒక అరంగుళం యెక్కువ పెంచుకుని యెదురుభాగం కాసులో తీస్తే ఉత్తరోత్తా శరీరం వారు మామూలుగనే వెనకభాగం మాదిరి సాఫీగా (క్రాసులో) తీసి, రెంటిని క్రమ పద్ధతిగో కత్తిరించుకుంటే— ఆ తరువాత, యెవరికి వచ్చినరీతిని వారు కుట్టుకోవచ్చు. ఈ దిగువలో. 36—అంగుళాల బ్లవుజాకి కొలతలివ్వబడుతున్నాయి. కావలసిన వారు కొంచెం హెచ్చుతగ్గులతో—పెద్దా—చిన్నా—సైజులు తయారు చేసుకోవచ్చు. చేతులు, నడుం పొడవు. మార్చుకుంటే చాలు. వంటిలూజా యేలాగా మారుతుంది. కత్తిరింపే కుట్టుకి ప్రధానం. అది సరిలేకపోతే యెంత చక్కగా కుట్టినా నిరుపయోగమే.


'19 అంగుళాల వెడల్పు. 12 అంగుళాల పొడవు. ఒక ముక్కని అరవై కత్తిరించేసుకుని. దాన్ని మిగిలిన బట్ట మీద (రెండు మడతలమీద మాత్రమే) క్రాసుగా వచ్చేటట్లు పంకరగ పేర్చుకుని చూసుకోవాలి. ఈ క్రాసుతీత దగ్గర చాలా శ్రద్ధ అవసరం. చేతులు తీసుకో లేదన్న సంగతి మరచిపోకుండా ఎటు నుండి వస్తుందో అటే తీసుకుని, వెనక భాగం మాదిరే షోల్డరు—చేతుల కత్తిరింపుమాత్రం మార్కు చేసుకుని జాగ్రత్తగా ముక్కమీద ముక్కవుంచి కత్తిరించుకుని తీసుకోవాలి. అలా తీశాక యిక మిగిలేది మెడభాగం, దానిలోవున్న డైమండూను.

దిగువ బొమ్మల్లో యిచ్చిన ప్రకారం

యెదురుభాగం మెడ 3½ అంగుళాల మెడ ప్రక్కవరకు మార్కుచేసి దిగువ మాత్రం 2½ అంగుళాలే కత్తిరించండి—అంతకన్న యెక్కువయితే డైమండ్ చెయ్యటానికి బట్ట మిగలదు. తరువాత యెటు చూసినా ఒకటిన్నరంగుళం మాత్రమే స్క్వేరు వచ్చేటట్లు పెన్సిల్ మార్కు చేసుకుని స్క్వేరు కత్తిరించినట్లయితే (డైమండ్ యాంగిల్‌తో) మనవని పూర్తవుతుంది. ఇక పోతే 6½—పెట్టిన యెదుటి భాగం భుజాల కత్తిరింపుని మెల్లగా కొంచెం కొంచెంతోనే ప్రారంభించి వంపులోకి వచ్చేటప్పటికి అరంగుళం మేర 'షేపుకోసం' కత్తిరించుకురావాలి. ఆ విధంగా వెనకభాగంకన్న యెదురుభాగం చాలా భేదం వచ్చేస్తుంది. అలాగే చేతులూను. మన కిష్టమైనంత పొడవు పెట్టుకోవచ్చు చేతులు. ఆయినా కావలసిన కొలతలిక్కడ సూచిస్తున్నాము. కరెక్టుగా తీసుకుంటే చాలా బాగుంటుంది.

పొడవు 6½ అంగుళాలు వెడల్పు 13 అంగుళాలు తియ్యండి పొడవులోంచి ఒక అంగుళం అంచుల మడవటానికి సరిపోతుంది. మిగిలింది పూర్తయాక ఐదు మాత్రమే వుంటుంది. 6½ పొడవున్న చేతులకి దిగువ చేతులకోసం తీసే షేపుని తప్పనిసరిగా 3½ అంగుళాలకి వుంచాలి. నాలుగు మడతలమీద 3½ తీసిం తరువాత పై రెండు పొరలు ఒత్తర కందించి కత్తిరింపు చెదరకుండ అక్కడినుండి ప్రారంభించుకుంటూ అరంగుళంమేర వంపుగా (యస్. మాదిరిగా) షేపు తియ్యండి. అటువంటివిధానం బొమ్మలో చూసుకోగలరు. ఇక కత్తిరింపు చేతి చివరిభాగం ఒకంగుళం తీసేయండి కత్తిరింపు పూర్తవుతుంది. కుట్టటానికి టయిమ్ చూసుకుంటే స్వంతంగా కుట్టుకున్న తృప్తి, మూడురూపాయలు మిగిలాయన్న గర్వం మనకి లభిస్తాయి... తయారుచేసి తప్పొప్పులకి మాకు వ్రాయవచ్చు ... విధానాన్ని ఒకటికి రెండుసార్లు బొమ్మల్లో చూడటానికి ప్రయత్నించండి

— కృష్ణప్రియ



మల్లు సుబ్బారెడ్డి

ఆ వారానికి చేయవలసిన 'రికార్డు వర్కు'ను పూర్తిచేసి, ఏదో పెద్ద బరువు దిగిపోయినట్లు అనుభూతి చెందాను. ఎదురుగా ఉన్న, టైమ్‌పీస్ వైపు చూశాను. ఎనిమిదన్నరయింది. కాలేజికి ఇంకా గంటన్నర టైముంది. 'బుక్ షెల్ఫ్'లో నుండి ఫిజికల్ కెమిస్ట్రీ టెక్స్టు తీశాను. ఏదైనా చదువుదామని కాని బుర్ర పనిచేయడం మానివేసింది. 'రిలీఫ్' కావాలనిపించింది. కుర్చీలో నుండి లేచి పరళగదికి వెళ్ళాను. వీక్లీ తీసుకొని, మరలా నా గదికివచ్చి కుర్చీలో కూలబడ్డాను. పుస్తకం తెరిచి మొదటగా కనిపించిన కథ చదవడం ప్రారంభించాను. అధికారములో ఉన్న ఒక రాజకీయవేత్త దురహంకారం వలన ఒక కుటుంబం పడిన కష్టాలను, ఆ కథలో చక్కగా వర్ణించాడు రచయిత. కథ చాలా బాగుంది. కాని ముగింపులో రచయిత వెలిబుచ్చిన అభిప్రాయం మాత్రం ఆక్షేపణీయంగా ఉన్నది. 'మనదేశంలోని రాజకీయ వేత్తలంతా పరమ కిరాతకులు. పడగ విప్పి కాటు వేయడానికి సిద్ధపడ్డ కాలసర్పాన్నైనా నమ్మవచ్చును. కాని వీరిని మాత్రం నమ్మరాదు.' అన్న రచయిత అభిప్రాయంతో ఏకీభవించలేకపోయాను.

'మేధావులందరికీ రాజకీయ నాయకులను, ముఖ్యంగా పదవిలో ఉన్నవారిని అధిక్షేపించడం అలవాటయింది. నిజంగా మన నాయకులంతా దుర్మార్గులయినట్లయితే, అందుకు బాధ్యులు ఎవరు? 'యథా రాజా తథా ప్రజా' అన్న రోజులు పోయాయి. మనది ప్రజాస్వామ్యం. ఈ వ్యవస్థలో 'యథా ప్రజా తథా పాలకా.' మన నాయకులను సరియైన త్రోవలో పెట్టాల్సిన బాధ్యత ప్రజలది కాదా?' ఇలా సాగినవి నా ఆలోచనలు.

అగాధంవంటి రాజకీయాలను గురించి ఆలోచిస్తూ ఉంటే, కాలం విలువ తెలియకుండా పోతుందని మనసు హెచ్చరించడంతో ఆ ఆలోచనలకు స్వస్తి చెప్పి, కుర్చీలో నుండి లేచాను బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ.

ఇంతలో, గేటు తెరచిన చప్పుడయింది. కిటికీలోనుండి తొంగిచూశాను. నీరసంగా అడుగులు వేస్తూ లోపలికి వస్తున్న మామయ్య కనిపించాడు.

సంతోషంతో ముఖం విప్పారగా, 'ఊరి నుండేనా రావడం? అంతా క్షేమమే కాదా?' అని అడిగాను. ఆయనకు ఎదురు వెళ్ళుతూ.

'ఆహా'' అంటూ అలవాటు చొప్పున డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు.

ఆయన కెదురుగా కూర్చుంటూ 'ఏమిటి మామయ్యా, అలా ఉన్నావు?' అన్నాను ఆయన ముఖంలోనికి చూస్తూ.

'అనువైన ప్రదేశంలో కట్టించవయ్యా

అని నే చెప్పినమాట వినకుండా, 'ప్రశాంతంగా ఉండాలి' అంటూ, గాంధీ కాలనీకి దగ్గర. ఇల్లు కట్టించాడు మీ నాన్న. ఇక్కడకు రావడానికి మంచి రోడ్డు కూడా లేదు. గతుకుల రోడ్డుమీద రిక్షాలో వచ్చేప్పటికి, తలప్రాణం తోకకు వచ్చింది. ఒళ్ళంతా ఒకటే 'నొప్పి' అన్నాడు ఆయాసంగా. ఆయన మాటల ధోరణికి అలవాటుపడ్డ నేను చిన్నగా నవ్వుకున్నాను

'ఒక మంచిరోడ్డు వేయించకూడదట్రా మీ నాన్న. ఊళ్లో బాగా పలుకుబడి గల వ్యక్తి. పైగా మునిసిపల్ కౌన్సిలర్. ఆ మాత్రం చెయ్యలేడా' అన్నాడు.

'తలచుకుంటే చెయ్యగలరు. కాని ఎందుకో ఆ ఆలోచన కలగలేదు ఆయనకు' అన్నాను.

'మీ నాన్న మనసులో ఏముందో ఎవరికి తెలుసు?' అర్థవంతంగా నవ్వారాయన.

నేను ఏమి అనలేదు.

ఒక్కక్షణం ఆగి, 'ఏమిట్రా ఇంట్లో ఎవ్వరూ లేరా ఏమిటి? నిశ్శబ్దంగా ఉంది' అని అడిగాడు.

'అమ్మా నాన్న, ఏదో పెళ్లి ఉందని కడప వెళ్లారు మొన్న. ప్రొద్దుటికల్లా తిరిగి వచ్చేస్తామన్నారు. కాని ఇంతవరకూ రాలేదు. సరళ, లోపల పనిచూసుకుంటుంది' అని లోపలకు వెళ్లాను సరళను పిలవడానికి. వంటగదిలో 'ఫీట్స్' వేస్తూంది సరళ.

'సరళా! మామయ్య వచ్చాడు' అన్నాను.

'వెధవ విట్లు వెయ్యకురా బాబు. ఇక్కడ పని తెమలక ఛస్తూ ఉంటే,' విసుక్కుంది.

'ఎప్పుడు 'విట్లు' వెయ్యాలో ఆ మాత్రం తెలియదనుకున్నావా ఏమిటి? నిజం చెప్తుంటే నమ్మకపోతే ఎలా? 'డ్రాయింగ్ రూమ్'లో ఉన్నారు వచ్చి చూడు' అంటూ అటువైపు అడుగులు వేశాను.

నా వెనకాతలే వచ్చిన సరళ, మామయ్యను చూడగానే సంబరపడిపోతూ 'ఇదేనా రావడం? అంతా బాగున్నారు కదా?' అంటూ కుశల ప్రశ్నలు వేసింది.

చిన్నగా నవ్వారు మామయ్య సమాధానంగా.

'కాళ్లు చేతులు కడుక్కొని రా మామయ్యా. టిఫిన్ తీసుకొందువుగాని' అంది సరళ.

'ఇప్పుడేమి వద్దమ్మా. ఇంతకుముందే తీసుకొన్నాను రంగారావుగారింట్లో.'

'అదేమిటి? అక్కడి కెందుకెళ్లావు మామయ్యా?' అని అడిగాను.

'సూట్‌కేస్ పెట్టడానికి వెళ్లాను.'

'అక్కడెందుకు పెట్టడం?'

'హైదరాబాదు వెళ్లవలసిన పని ఉన్నది. ఒకమారు మిమ్మల్ని చూసి వెళదామని ఇలా వచ్చాను. వెంటనే వెళ్లిపోవాలి. 'సూట్‌కేసు'ను ఇంత దూరం మోసుకురావడం ఎందుకనిపించి, బస్సు దిగగానే, సరాసరి రంగారావుగారింటికి వెళ్లి, దానిని అక్కడ పెట్టి వచ్చాను' అన్నాడు వివరిస్తూ.

'ఇప్పుడు వెళ్ళడానికి బస్సు కూడా లేదు. ట్రెయిన్ నాలుగింటికి కదా?' అన్నాను.

'తెనాలిలో ఒక స్నేహితుడిని కలుసుకోవాలి. టాక్సీలో తెనాలి వెళ్లి, అక్కడనుండి రాత్రికి 'ఎక్స్‌ప్రెస్'లో హైదరాబాదు వెళతాను.'

'ఇంతకీ హైదరాబాదు ఎందుకు వెళ్ళుతున్నట్టు?' అని అడిగాను.

'ఆమధ్య, 'అసిస్టెంట్ ఇంజనీర్' ఉద్యోగానికి 'అప్లై' చేశాడు మీ బావ. 'ఇంటర్వ్యూ'కు రమ్మని పిలుపు వచ్చింది సర్వీస్ కమీషన్‌నుండి. ఈ విషయంలో, మంత్రిగారిని కలుసుకోడానికి వెళ్ళుతున్నాను' అన్నారు

'బావకు 'రికమెండేషను' ఎందుకు మామయ్యా. ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడుగా? ఆ ఉద్యోగం తప్పకుండా వస్తుంది' అన్నాను.

'ఓరి పిచ్చిముండా! ఈ కాలంలో 'మెరిట్'మీద ఆధారపడితే లాభం లేదురా? గట్టి 'రికమెండేషన్' ఉండాలి. ఆ ఉద్యోగం తప్పకుండా వస్తుందన్న ధీమాతో ఏ ప్రయత్నము చెయ్యకుండా ఇంట్లో కూర్చుంటే, మరెవడో పలుకుబడి ఉపయోగించి, తన్నుకు పోతాడు. అప్పుడు ఏడవాల్సి వస్తుంది' అన్నాడు, ప్రస్తుత పరిస్థితిని సమీక్షిస్తూ.

'అయితే ఇంతకీ మంత్రిగారిని ఇబ్బంది పెట్టడానికి వెళుతున్నావన్నమాట' అన్నాను.

'ఇందులో, ఏముందిరా ఆయన ఇబ్బంది పడడానికి? ఆ మాత్రం చేయలేడా ఏమిటి? ఎన్నికలు సమీపిస్తున్నాయికదా? రేపు పొద్దుట ఏ ముఖం పెట్టుకొని నా దగ్గరకు వస్తాడు? నీకు తెలియనిది కాదుగా, మా ప్రాంతంలో నాకున్న పలుకుబడి. నన్ను కాదని ఆయన తలెత్తుకు తిరగగలడా?' అన్నాడు మామయ్య కొంచెం గర్వంగా.

ఏమీ మాట్లాడలేకపోయాను నేను.

రెండు నిముషాలు గడిచాయి.

'ఇక వెళతానురా' అంటూ లేచాడు మామయ్య.

'ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం బాగా లేదు మామయ్యా. కనీసం నాలుగురోజులు ఉంటావనుకున్నాను' అన్నది సరళ నిష్ఠురంగా.

'పదిరోజుల తర్వాత నేను మీ అత్తయ్య కలిసి వస్తాము. అప్పుడు నాలుగు రోజులు కాదు, వారంపాటు ఉంటాము. సరేనా' అన్నారు నవ్వుతూ.

'ఐదు నిముషాలు ఆగు మామయ్యా. బట్టలు మార్చుకొని వస్తాను. స్కూటర్ మీద వెళదాం' అన్నాను.

'నీ కంత శ్రమ ఎందుకురా? తిరిగి వచ్చేంతవరకు ఆగమని రిక్షావాడితో చెప్పాను. అందులోనే వెళతాను' అన్నారు.

మామయ్య వెళ్ళిన తరువాత, ఐదు నిముషాల్లో తయారయ్యాను.

'ఇవాళ గూడా కాలేజికి గైరుహాజరన్న మాట' అన్నాను సరళనుద్దేశించి.

'మరి ఏమి చెయ్యమంటావు?' అన్నది నిట్టూరుస్తూ.

'సరే. నే వెళుతున్నాను. ఇల్లు జాగ్రత్త.' అంటూ స్కూటర్ స్టార్టు చేశాను.

కాలేజి ఆవరణలో ప్రవేశించేప్పటికి ఫస్ట్‌బెల్ మోగుతోంది. స్కూటర్‌ను షెడ్లో పెట్టి చుట్టూ చూశాను

'నా క్లాస్‌మేట్స్' ఎవ్వరూ చెట్టు కింద లేరు. 'కాంటీన్'లో గాని, 'లై

[బరీ'లో గాని చివరకు, 'ఆఫీస్' వద్ద గాని లేరు. 'ఏమన్నార్యరు చెప్మా?' అనుకుంటూ క్లాస్‌రూమ్'కు వెళ్లాను.

అక్కడ, గుంపుగా నిలుచుని మాట్లాడుకుంటున్నారు.

సుబ్బారావు కాబోలు; 'రాత్రితో ఆయన పాపం పండింది గురూ' అంటున్నాడు. విషయమేమిటో అర్థం కాలేదు.

ప్రక్కనేఉన్న ఉమాపతిని అడిగాను 'ఏమిటో గొడవ' అని.

'మాథమేటిక్సు లెక్చరరు మాధవరావు గారు, రాత్రి 'బృందావన్ లాడ్జి'లో రాస క్రీడలో మునిగివున్న సమయములో, పానకంలో పుడకలాగా పోలీసులు వచ్చి అరెస్టు చేశారట. ప్రస్తుతం, శ్రీ కృష్ణ జన్మస్థానంలో అతిథి మర్యాదలతో సత్కరిస్తున్నారు' అన్నాడు హేళనగా.

అతడి మాటలు విని, బరువుగా నిట్టూర్చాను. ఇలాంటివి తరచుగా జరుగుతున్నాయి.

భావి భారత పౌరులకు వెలుగుబాట చూపించ వలసిన ఉపాధ్యాయులే, ఇలా నైతికంగా పతనమయితే, దేశం బాగుపడే దెప్పుడు? ఇలాంటి ఉపాధ్యాయులనుండి విద్యార్థులు నేర్చుకునే దేమిట? అయినా, అవసరమైన విద్యార్హతున్న ప్రతి ఒక్కడినీ, మిగతా గుణాలతో నిమిత్తం లేకుండా అధ్యాపక వృత్తిలో నియమిస్తే, దేశం, అధోగతి పాలుగాక మరేమవుతుంది?

ఎవరికు నీచులు?

ఇంతలో 'థర్డ్‌బెల్' మ్రోగడంతో, ఆలోచనలకు స్వస్తిచెప్పి, 'కెమిస్ట్రీ లాబ్' వైపు దారితీశాను. ఉదయం పూట కెమిస్ట్రీ ప్రాక్టికల్సు ఉన్నాయి. హాజరువేయించుకొని, రికార్డు 'సబ్‌మిట్' చేసి, నా సీటువద్దకు వెళ్లాను. సొరుగు తాళంతీసి, పరికరాలన్నీ తీసి 'వర్క్‌బెంచ్' మీద పెట్టాను. త్వరత్వరగా పరికరాలన్నీ శుభ్రం చేయసాగాను. ఇంతలో 'డిమాన్‌స్ట్రేటర్' వచ్చి ఆ రోజు చేయవలసిన ప్రయోగముగురించి క్లుప్తంగా వివరించాడు. అప్రయత్నంగా నా కళ్లు, ప్రక్కసీటులో ఉన్న ప్రభాకరరావు మీద పడ్డాయి. అతను 'బ్యూరెట్' ను చేతిలో పట్టుకొని, దాని వైపు చూస్తున్నాడు. ఒక్కక్షణం ఆగి, 'అటెండర్' తగ్గరకు వెళ్లాడు.

'ఇదిగో సామ్యూల్, దీన్ని తీసుకొని మరో 'బ్యూరెట్' ఇవ్వు. 'స్టాప్ కాక్' వదులైపోయింది. 'లిక్విడ్‌ఫ్లో'ను 'రెగ్యులేట్' చెయ్యలేక చస్తున్నాను. ప్రయోగం చెయ్యడం బాగా ఆలశ్యమవడమేకాకుండా, ఫలితం కూడా సరిగ్గా రావడం లేదు' అన్నాడు అసహనంగా.

'మీకు ఎన్ని మార్లు చెప్పాలండి, 'బ్యూరెట్లు' లేవని—అందరికీ, తలకొకటి చొప్పున ఇచ్చాము. మీ ఖర్మ కొద్దీ ఇలాంటిది దొరికింది. ఎలాగో తంటాలుపడండి' నిర్లక్ష్యముగా సమాధాన మిచ్చాడు సామ్యూల్.

'క్రొత్తబ్యూరెట్లు' ఉన్నాయుట గదా: నీ అసిస్టెంటు క్రిష్ణమూర్తి చెప్పాడు,' ప్రభాకరరావు కోపంగా అన్నాడు.

'అవి వాడవద్దని 'హెడ్' చెప్పారండి' విసుగ్గా అన్నాడు సామ్యూల్.

కోపముతో వూగిపోయాడు ప్రభాకరరావు.

'ప్రభుత్వ కళాశాలల్లో వసూలు చేసే ఫీజు కన్నా దాదాపు రెట్టింపు 'ఫీజు' వసూలు చేస్తున్నారు. కాని, ఒక్కటీ సరియైన పరికరం లేదు. 'వైర్‌గాజు' తుప్పుపట్టి ఉన్నాయి. చాలా వాటికి మధ్యలో చిల్లులు ఉన్నాయి. 'ఫన్నెల్స్' అంచులు విరిగి ఉంటాయి 'బర్నర్స్' సరిగ్గా పనిచేయవు. 'ఫ్లేమ్ ప్రొటెక్టర్లు', 'టెస్ట్ ట్యూబ్ హోల్డర్లు' అసలే లేవు. 'బ్రష్షు' నాలుగో, ఐదో ఉన్నాయి. 'క్లే పైప్ ట్రయాంగిల్స్' మధ్యమధ్య విరిగిపోయి అతుకుల బొంతల్లాగా ఉంటాయి. స్టాండులు సరియైన ఆకారంలో ఉండవు 'బ్యూరెట్లు' ఇలా తగిలబడ్డాయి. 'టెస్ట్ ట్యూబులు' జిడ్డుగా ఉంటాయి. గడచిన రెండు సంవత్సరాలు ఇలాగే అవస్థపడ్డాము. ఇంకా ఎన్నిరోజులు అవస్థ పడమంటారు?' అక్కసునంతా వెళ్లగక్కాడు.

అతడు చెప్పినదాంట్లో అసత్యం ఏమీ లేదు. కాని నిజం ఎప్పుడూ నిష్ఠూరంగానే ఉంటుంది. అతడి మాటలు విన్న 'అటెండరు' రెచ్చిపోయ్యాడు.


'నోటిని అదుపులో పెట్టుకోండి. అనవసరంగా మాట్లాడితే మర్యాదగా ఉండదు' హెచ్చరించాడు.

ఇంతలో 'డిమాన్‌స్ట్రేటరు' పరుగెత్తుకుంటూ వచ్చాడు.

'ఏలాగో సర్దుకుపోవాలయ్యా. ఇలా గొడవచేస్తే, ఒరిగేదేమీ ఉండదు.' 'హెడ్' వింటే కొంప మునుగుతుంది' అంటూ సర్దిచెప్పి, ప్రభాకరరావును అతని సీటు వద్దకు తీసుకువచ్చారు.

బరువుగా నిట్టూర్చి ప్రయోగం చెయ్యడంలో నిమగ్నమైపోయ్యాను.

'స్టాండర్డ్ ఆగ్జాలిక్ యాసిడ్'ను



తయారుచేసి, దాని సాయంతో 'పొటాషియం పర్మాంగనేటు'ను 'స్టాండర్డైజ్' చేశాను. 'డిమాన్‌స్ట్రేటరు' తయారు చేసి ఇచ్చిన 'ఆగ్జాలిక్ యాసిడ్'ను 'ఎస్టిమేట్' చేద్దామని వంద సి. సి. ఫ్లాస్కు చేతిలోకి తీసుకుంటూ ప్రభాకరరావు వైపు చూశాను.


అతడింకా 'పొటాషియమ్ పర్మాంగనేటును' స్టాండర్డైజ్ చెయ్యలేదు. వేడిచేసిన 'కానికల్ ఫ్లాస్క్'ను 'బ్యూరెట్' కిందపెట్టి, 'పొటాషియమ్ పర్మాంగనేటు'ను 'ఫ్లాస్క్'లో ఉన్న ఆగ్జాలిక్ మరియు డైల్యూట్ సల్ఫ్యూరిక్ యాసిడ్ల మిశ్రమానికి, బొట్లు బొట్లుగా కలపబోయాడు. కాని 'స్టాప్ కాక్' వదులైనందున, అతని ప్రయత్నం ఫలించలేదు. 'పర్మాంగనేటు' ఒక్కసారిగా ధారగా కారసాగింది. ప్రక్కనే ఉన్న గుండా వచ్చింది 'వర్క్ బెంచ్' పాడవుతుందన్న గాభరాలో 'స్టాండ్'ను ముందుకు లాగాడు. అసలే మనసు సరిగా లేదేమో కాస్త బలంగా లాగినట్టున్నాడు 'స్టాండ్'ను. స్టాండ్ దానితోబాటు 'కానికల్ ఫ్లాస్కు' క్రింద పడ్డాయి. 'బ్యూరెట్' ఫ్లాస్క్ రెండూ పగిలిపోయాయి. ఏదో పనిమీద 'లాబొరేటరీ'లోనికి వచ్చిన 'హెడ్ ఆఫ్ ది కెమిస్ట్రీ డిపార్టుమెంటు' 'డిమాన్‌స్ట్రేటరు—అటెండరు' పరుగెత్తుకు వచ్చారు, 'ఏం జరిగినదంటూ' అక్కడి దృశ్యాన్ని చూసి 'ఒళ్ళుదగ్గర పెట్టుకొని చెయ్యాలయ్యా ఎక్స్పెరిమెంటు' అన్నాడు హెడ్.

ఆయన మాటలు వినగానే, నాకు అరికాలి మంట నడినెత్తికెక్కింది.

'ఇదంతా మీ నిర్లక్ష్యంవల్లనే జరిగిందండి. పనిచెయ్యని పరికరాలు ఇవ్వకపోతే ఇలాగే జరుగుతుంది' అని చెప్పాలనుకొని నోరు తెరవబోయాను.

ఇంతలో 'బ్రేకేజ్‌నోట్ చేసుకొని సంతకం చెయ్యండి, శామ్యూల్' అన్న హెడ్ మాటలు వినిపించాయి.

ఆ పగిలిపోయిన పరికరాలు ఎంత పాతవైనప్పటికీ వాటి పూర్తి ఖరీదుకు, 'జనరల్ బ్రేకేజి ఫైన్' కలిపి వసూలు చేస్తారు. అందుకే ప్రభాకరరావు 'అలవి చేయకండి సార్ చాలా బీదవాడిని. ప్రతి ఏడూ, 'జనరల్ బ్రేకేజ్' కింద మీరు విధించే 'ఫైన్'నే చెల్లించలేకపోతున్నాను,



అల్లినట్లు కన్పించే 'హోడ్కా' బాడీ, జట్టీలతో లిస్ట్రగే. మురురంగు కల పాందర్యానికి మైన 'జిన్' బాడీ, జట్టీలని ధరించిన లిసీ, రెండూ నైలాన్‌తో తయారుచేసినవే. (—నా ఫైన్)

ఈ 'ఫైన్' అసలే చెల్లించలేను. ఏం చేస్తున్నారో తెలియని అయోమయావస్థలో ఇలా జరిగిపోయింది' అంటూ దీనంగా అర్థించాడు.

అదనుకొరకు ఎదురుచూస్తున్న పాణ్యాల్, ఇంత క్రితం 'బ్యూరెట్' విషయంలో తమ మధ్య జరిగిన సంభాషణను వివరించి చెప్పారు. హెడ్‌కి దానితో. అసలే కోపిష్టి అయిన 'హెడ్' మరీ రెచ్చిపోయారు.

'ఏమోయ్, ఇందాక అలా అన్నావుట? 'పేదవానికోపం పెదవికి చేటు' అన్న సంగతి తెలియదా? తోక తెగ్గోస్తాను జాగ్రత్త' అన్నారు.

ఒక్కసారి చుట్టూ కలయజూశాను. అందరి ముఖాల్లో అసహ్యం, క్రోధం, ఇత్యాది భావాలు ప్రస్ఫుటమవుతున్నాయి. ఆ ముఖాల్లోని భావాలు నాకు ధైర్యాన్నిచ్చాయి. 'అసలికి తోక లేదండి మీరు తెగ్గొయ్యడానికి' అన్నాను కోపంగా.

'హెడ్' నావైపు తిరిగి 'ఓహో! మీరా గోపాలరావుగారు! ఒక కొత్త సత్యాన్ని చెప్పినందుకు కృతజ్ఞుణ్ని. కాని అనవసరంగా జోక్యం చేసుకొని, హద్దు మీరితే పరిణామాన్ని అనుభవించవలసి వస్తుంది' అన్నారు హేళనతో కూడిన తీవ్రస్వరంతో.

'నేనేమీ హద్దు మీరడం లేదు. అనవసర జోక్యం చేసుకొంటున్నారు కాలేజీలో చేరినప్పుడు, వందలకొద్దీ డొనేషన్లు వసూలు చేశారు. ఫీజులు రూపంలో చాలా డబ్బు వసూలు చేశారు, చేస్తున్నారు. కాని విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు మాత్రం శూన్యం. మన 'లాబ్'లో ఉన్న పరికరాల సంగతి మీకు తెలుసు. కాని వాటితో విద్యార్థులెలా అవస్థపడే సంగతి మీకు అవసరం లేదు. 'మేనేజిమెంట్'లో చెప్పి, కావలసిన పరికరాలు ఎందుకు తెప్పించగూడదు? ఆ పని మీకు చేతగాకపోతే చెప్పండి, మేమే చూసుకొంటాము. 'లేబరేటరీ' డిపాజిట్ వసూలు చేయలేదంటూ సంవత్సరం చివర మీ ఇష్టం వచ్చినంత డబ్బు 'ఫైన్' రూపంలో వసూలు చేస్తున్నారు ఎప్పుడయినా కడుపుమండి, ఏదైనా అంటే, 'క్రమశిక్షణకు భంగకరం' అంటారు.

ఎవరు నీచులు?

'మీ తోక తెగ్గోస్తాం, మీ అంతు తేలుస్తాం, అది చేస్తాం, ఇది చేస్తాం' అంటారు. ఎక్కడుందండి న్యాయం? ఇలాంటి పరిస్థితులలో అధ్యాపకులమీద, విద్యాసంస్థలమీద గౌరవం ఎలా ఉంటుంది?' అంతకన్నా తీవ్రంగ అన్నాను.

ఇట్లా మాట్లాడతానని ఊహించని 'హెడ్' మ్రాన్పడిపోయారు. రెండునిముషాల తరువాత తేరుకొని, 'అంతవరకు వచ్చిందన్నమాట వ్యవహారం. సరే. చూస్తాను' అంటూ అడుగువేశారు.

''బ్రేక్ జెన్' విషయం చెప్పారు కారు' అంటూ ప్రభాకరరావు, ఆయన్ను అనుసరించబోయాడు.

'ఆగవోయ్ ప్రభాకర్' అన్న ముకుందరావు గర్జన విని ఆగిపోయారు. అతడితో బాటు హెడ్ కూడా ఆగారు

'తప్పంతా నీదే అనుకో. వారి ఇష్టం వచ్చినట్లు చేసికోనివ్వు. ఎంత 'ఫైన్' వేస్తారో వెయ్యనియ్యి నీ స్నేహితులు నలభైమంది ఉన్నాము. మేమంతా చందాలు వేసికొని ఆ డబ్బు కడతాము' అన్నాడు ముకుందరావు.

అందరివైపు ఒక్క క్షణం తీక్షణంగా చూసి, ముందుకు వెళ్ళిపోయారు 'హెడ్'. 'ప్రిన్సిగారితో చెబుతారేమో. ఆయననే అడగవలసిన నాలుగు అడుగుతాం' అన్నారంతా, కాని ప్రిన్సిపాల్ గారు మమ్మల్నేమీ అడగలేదు.

మిగిలిన ప్రయోగాన్ని ఎలాగో ముగించి బయట పడ్డాము.

మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్ళాను. అమ్మా, నాన్నా ఇంకా వచ్చినట్టు లేదు. భోజనం వడ్డిస్తూ, 'ప్రముఖ పత్రపత్రిక సంపాదకుడి దగ్గర నుండి, నీకు ఉత్తరం వచ్చిందిరా.' అన్నది 'ప్రముఖ' అన్న పదాన్ని ఒత్తి పలుకుతూ.

'ఏమని వ్రాశారు?' ఆత్రుతగా ప్రశ్నించాను.

'ఎందుకంత తొందర? భోజనము కానియ్ చదువుదువుగాని' అన్నది.

త్వరత్వరగా భోజనం ముగించి లేచాను. చేయి కడుక్కొని టవలుతో తుడుచుకుంటూ ఉండగా, సరళ ఉత్తరం తెచ్చియిచ్చింది ఆసక్తిగా చదువసాగాను.

'డియర్ సర్!'

మీ ఉత్తరం అందినది. కళాశాల విద్యార్థులకు, మేము నిర్వహించిన వ్యాసరచన పోటీలో, ద్వితీయ బహుమతి పొంది, ప్రచురింపబడిన మీ వ్యాసానికి, ప్రకటించిన పారితోషికాన్ని, ఇంతవరకు పంపలేకపోయినందుకు చింతిస్తున్నాము. పత్రికా నిర్వహణలో ఉన్న ఆర్థిక ఇబ్బందులు మీకు తెలియనివి కావు. ఒక నెలలోపుగా, మీ బహుమతిని అందచేస్తాము. ఆలస్యమైనందుకు మరోలా భావించవద్దు' అని ఉన్నది ఆ ఉత్తరంలో.

'పాతిక రూపాయలకోసం, ఇంత తాపత్రయం దేనికిరా నీకు? వాళ్ళిచ్చే ఆ పాతిక రూపాయలతో, నీవు లక్షాధికారి వైపోవు. ఇలాంటి పాతికలు ఎన్ని ఖర్చు పెడుతున్నావు నెల ఒకటికి? పారితోషికం నిషేధమైన వాళ్ళకు ఉత్తరాలు వ్రాయడం మానెయ్' అన్నది సరళ, విసుగ్గా కోపంలో.

'పాతిక రూపాయలకోసం కాదు నేను బాధపడతూంట ఆ సంపాదకునిలోని అనీతిని గురించి బాధపడుతున్నాను. ఆయన సంపాదకీయాలు నీవు చదవలేదులా ఉంది. లోకంలో జరుగుతు అన్యాయాలను గురించి, వాటికి కారకులైన వారిని గురించి ఎంతో తీవ్రమైన భాషలో వ్రాస్తూ ఉంటారు మరి. తనలోని లోపాలను గ్రహించ లేరు ఎందుకని? ప్రకటించిన పారితోషకం సకాలంలో అందించకుండా ఆలస్యం చెయ్యడం అవినీతి కాదా? డబ్బు ఎగవెయ్యాలని అనుకుంటున్నారు కాబోలు. బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తిలో ఇంత అవినీతి పేరుకొని ఉంటే, ఒక సామాన్య మానవుని గతి ఏమిటి?' అన్నాను ఉద్రేకంగా.

'ఏమిటో నీ పిచ్చి సిద్ధాంతాలని, ఎవరు చెప్పిన మాట వినిపించుకోవుగదా?' అంటూ తన గదిలోకి వెళ్ళింది సరళ

నేనూ, నా గదికివచ్చి, కుర్చీలో కూర్చున్నాను. ఆ సంపాదకుని విచిత్రప్రవర్తనను గురించి ఆలోచిస్తూ అలాగే కూర్చుండిపోయాను. ఆలోచనలనుండి తేరుకునేప్ప

టికి, ఒంటిగంటన్నర అయింది. విందుకో ఆ పూట కాలేజీకి వెళ్ళాలని పించలేదు. తలనొప్పిగా ఉన్నట్లు అని పించింది. బట్టలు కూడా మార్చుకో కుండా, మంచంమీద వాలిపోయాను.

ఇంతలో, ఫోన్ గణగణ మోగింది. ఆ 'కాల్'ను సరళ 'రిసీవ్' చేసుకుంటుంది లెమ్మని అలాగే పడుకున్నాను. సరళ కూడా నాలాగే అనుకుందేమో, ఆ ఫోన్ అలా మోగుతూనే ఉంది. విసుగ్గా లేచి వెళ్ళి, దానిని అందుకున్నాను.

'నేను భూషణరావుగారి అబ్బాయిని మాట్లాడుతున్నాను. ఏం కావాలి మీకు'

'నేను బాబూ! మేనేజర్‌ను మాట్లాడు తున్నాను.' అవతలినుండి మాహాల్ మేనే జరుగారు పలికారు.

'ఓ మీరా! ఏమిటి విశేషం', అడిగాను కుతూహలంగా,

'విశేషాలు ఏముంటాయి బాబు? ఏదో వ్యాపార గొడవలు తప్ప. అదిసరే, ఇంకా నాన్నగారు రాలేదా' ఆదుర్దాగా అడిగారు.

'రాలేదండి. మేమూ ఎదురు చూస్తు న్నాము వారికోసం' అన్నాను.

'ఉదయానికే వస్తామన్నారు గదండి. ఇంతవరకు రాలేదంటున్నారు ఇప్పుడెలా?' తనలో తానే మాట్లాడుకుంటున్నట్లు చిన్నగా గొణిగారు మేనేజర్.

'ఏమిటలా ఆతృత చెందుతున్నారు? ఏమైన ముఖ్యమైన వ్యవహారాలు ఉన్నాయా?'

'అవునండి, ముఖ్యమైన వ్యవహారమే ఉంది'

'ఆవిషయమేదో, నాకు చెప్పకూడదా?'

'ఇందాక చెప్పానుగదా. వ్యాపారపు గొడవలని అవి మీకెందుకు లెండి?'

'చదువయ్యాక, ఇంటి పట్టునే ఉండి, ఈ గొడవలేగదా నాన్నగారు చూసుకో మంటున్నారు మీరేమో, ఆ గొడవల గురించి పట్టించుకోవద్దంటున్నారు. ఫరవాలేదు. ఆ విషయమేమిటో చెప్పండి. తెలుసుకోవాలని కుతూహలంగా ఉంది' అన్నాను.

ఒక్కక్షణం తటపటాయించి 'పెద్ద రహస్యం ఏమీ కాదు బాబూ. ఈ ప్రాంతానికి కొత్తగా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ వచ్చారు. ఆ అధికారికి స్వాగతం ఇవ్వడానికి, పాత ఆఫీసరుకు వీడ్కోలు ఇవ్వడానికి, సాయంత్రం ఒక 'పార్టీ' ఏర్పాటు చేశారు. దానికి ముందుగానే వసూలుచేశారు, ఆ ఆఫీస్ సిబ్బంది. అది వేరే విషయం. కాని క్రొత్త ఆఫీసరుకు అందాలంటే చాలా ప్రీతి అట. ఆయనను సుముఖుడిగా చేసుకోవడం అవసరంకదూ? ఉత్త చేతులతో వారి దర్శనానికి వెడితే బాగుండదు. నాన్నగారు ఉంటే, ఆలో చించి, ఏదో చేసేవాళ్లం. ఆయన లేరు కదా? ఇప్పుడు ఏం చెయ్యాలో తోచ కుండా ఉంది' అన్నారు

'మనం నిజాయితీగా ఉంటే ఆయనకు భయపడవలసిన అవసరంలేదు గదండి' అడిగారు.

'వ్యాపారంలో నీతికి, నిజాయితీకి స్థానం లేదు బాబూ మీరింకా చిన్నవారు. అనుభవంలేని వారు మీరు ఇలాగే మాట్లాడు తుంటారు. కాని మావంటి వాళ్ళకు తెలుస్తుంటాయి అందులోని కష్టసుఖాలు' అన్నారు.

ఆయన సమాధానం విని బరువుగా నిట్టూర్చాను. ఆయనతో వాదనకు దిగడం అనవసరం అనిపించింది.

'ఎన్ని ముఖ్యవిషయాలలో తన సలహా సంప్రదింపులకోసం వేచిఉండాల్సిన పని లేదని, మీరు ఎలా మంచిదని చేస్తే, అలా చెయ్యమని ఎప్పుడో చెప్పారు గదా నాన్నగారు ఇంకా, మీకు సంశయమెందుకు? ఏదో ఒకటి చెయ్యండి' అన్నాను సంభాషణను తుంచివేస్తూ.

నా గదికి వెళ్ళబోతూ, 'దండాలు బాబుగోరూ' అన్న వ్యక్తిని చూసి ఆగి పోయాను. ఎన్నికల సమయంలో, నాలుగైదుసార్లు మా ఇంటికి వచ్చి నాన్న గారితో మాట్లాడిన సందర్భాలు జ్ఞప్తికి వచ్చినందువలన, అతడిని వెంటనే గుర్తు పట్టగలిగాను.

'ఏం వీరయ్యా? ఇలా వచ్చావు?' సౌమ్యంగా ప్రశ్నించాను.

ఒక్కక్షణం తటపటాయించి, 'పెద్దయ్య గోరు ఉన్నారా బాబూ' అని అడిగాడు.

'లేరు కడపకు వెళ్ళారు.'

నా సమాధానంతో, వీరయ్య ముఖం వాలిపోయింది. ఒక్కనిముషం తరువాత,


'అమ్మగోరు ఉన్నారా' అని అడిగాడు.

'లేరు అమ్మగారు కూడా వెళ్ళారు' అన్నాను.

'అట్లాగా బాబు' నెమ్మదిగా గొణిగాడు. అతడి ముఖంలో విషాదం గూడు కట్టుకొని ఉన్నట్లు అనిపించింది. అతడి వాలకాన్ని చూసి జాలివేసింది.

'ఏదో పనిమీద వచ్చినట్లున్నావు. అదేమిటో చెప్పు. వీలుంటే సహాయం చేస్తాను' అన్నాను.

నా మాటలు వినగానే అతడి ముఖం సంతోషంతో విప్పారింది 'చల్లటిమాట సెలవిచ్చారు బాబూ, అయినా, నా పిచ్చి



గాని, దరకు పెబుపు కడుపున. నన్నాసి పుతాడా' అన్నాడు.

'సరే. పొగడ్తలు తర్వాత అసలు సంగతేమిటో చెప్పు అన్నాను', అతడి పొగడ్తలను స్వీకరించే ధైర్యంలేక.

'ఆ మాటలతో అతడి ముఖం ముడుచుకు పోయింది.

'నాకు పన్నెండేళ్ల కొడుకు ఉన్నాడయ్యా. ఆడి అమ్మ ఏడేళ్ల కిందట సచ్చిపోయింది అడనుంచి అడికన్నీ నేనే. గారాబంగా పెంచుతున్నా. ఏడుదినాలనుండి అడికి జరమొస్తుంది బాబూ. చేతిలో దమ్మిడీ గవ్వలేదు. దరమాసుపత్రికి పోతే, రంగు నీళ్లిచ్చిండ్రు. ఆ నీళ్లకు జబ్బు నయం కాలా. సీనివాస మూరితిగోరి దగ్గరికిపోయి బతిమలాడినా బాబూ, 'నేను పచ్చేలోగా మీ ఋణం తీరుస్తాను. నా కొడుకు జబ్బు నయం చెయ్యండొరా' అని. అదువ కల్లేదు పొమ్మన్నాడు. పొద్దుటి నుంచి, ఒకటే కలవరింత బాబూ నాకు బయిం వేస్తున్నది బాబూ అయ్యగోరి నన్ను అడిగి పది రుపాయలిప్పించమకు పోదమని వచ్చినా అరు లెరంటిరి. మీరుగాని, పది రూపాయలు దయచేయిత్తిరా, మీ మేలు ఈ జనమలో మరసిపోను' అన్నాడు దీనంగా. అతడి కళ్లలో నిలచిన నీటిని చూసి నా హృదయం ద్రవించి పోయింది.

లోపలికి పరుగెత్తి, మా ఫామిలీడాక్టరు గారికి ఫోన్ చేశాను. హఠాత్తుగా జ్వరం వచ్చిందని, టెంపరేచర్ ఎక్కువ ఉందని. వెంటనే బయలుదేరమని.

'ఇప్పుడే వస్తున్నాను' అన్నారు ఆయన.

'డాక్టరుగారు వస్తామన్నారు. ఇక భయపడవలసిన పనిలేదు.' అన్నాను వీరయ్య దగ్గరకువచ్చి.

'ఇక నేం బయంలేదు' అన్నాడు సంతోషంతో ఉప్పొంగి పోతూ.

'ఇంతకూ, ఏ డాక్టరు దగ్గరికి నీవు వెళ్ళింది' అడిగాను అతడు చెప్పిన డాక్టరు పేరు గుర్తుకురాక.

'ఆరేనండి కాపు ఉండే మొగల ఉంటారు. సీనివాస మూరితి. ఆరి దగ్గరికి' అన్నాడు.

'ఓహో' అప్రయత్నంగా అన్నాను.

శ్రీనివాసమూర్తిగారు, ఆ ఊళ్లో పలుకుబడిగల డాక్టరు. బాగా ఆర్జించాడు కూడా. రోటరీ క్లబ్ కార్యవర్గ సభ్యుడు,

ఎవరు నీచులు?

ఇదివరకో రోటరీ క్లబ్ నిర్వహించిన ఉచితవైద్య శిబిరంలో ఎంతోమంది బీదలకు ఆరోగ్యదానం చేశారు. కాని తనంత తానుగా, విషమస్థితిలో ఉన్న ఒక బీదవాడిని ఆదుకోలేకపోయారు ఆయన మరి. వీరయ్య కొడుకుని ఆరోగ్యవంతుడిగా చేసినందువలన ఆయనకు లభించేది ఏమీ ఉండదు. క్లబ్ తరఫున బీదలకు వైద్య సహాయము చేసినప్పుడు, ఆయన సేవలకు ఎంతో ప్రచారం లభించింది. ఇప్పుడలాంటి అవకాశం లేదుకదా?

పది నిముషాల్లో, ఇంటిముందు, డాక్టరుగారి కారు ఆగింది.

చిరునవ్వుతో స్వాగతం చెప్పిన నన్ను చూసి ఆయన ఆశ్చర్యపోయారు.

పరిస్థితినంతా ఆయనకు వివరించి చెప్పాను. 'నిజం చెబితే మీరు రారేమోనన్న అనుమానంకొద్దీ, అబద్ధమాడవలసి వచ్చింది. మరేమీ అనుకోకండి అతడి కొడుకు జబ్బునయం అయ్యేట్లు చూడండి' అని ప్రాధేయపడ్డాను.

'తల్లిలేని పిల్లాడు బాబూ కనికరించండి' అన్నాడు వీరయ్య

ఒక్కక్షణం వీరయ్య ముఖంవైపు, నా ముఖంవైపుచూసి, 'సరే పదండి' అన్నారు. వీరయ్య కొడుకును చూడగానే గతుక్కుమన్నారు డాక్టరుగారు. అనుమాన నివృత్తికోసం, చెయ్యి పట్టుకు చూశారు.

దీర్ఘంగా నిట్టూర్చుతూ, 'ఇక నేను చేయవలసింది, చేయగలిగింది ఏమీ లేదు. నీ కొడుకు నిన్ను వదలి వెళ్లిపోయాడు' అన్నారు వీరయ్య నుద్దేశించి.

డాక్టరుగారి మాటలు విని వీరయ్య గుండెలు బాదుకున్నాడు. 'నన్నొదలి, నీవు కూడా పోయినావా ఒంటరిగా. నేనేమైపోవాలి' అంటూ హృదయవిదారంగా విలపించ సాగాడు.

ఆ దృశ్యాన్ని చూస్తూ, అక్కడ ఉండలేకపోయాను. ఆ ఇల్లులాంటి గూడునుండి బయటపడ్డాను నా వెనుకనేవచ్చిన డాక్టరుగారు 'ఇలాంటి సంఘటనలు ప్రతినిత్యం జరుగుతూనే ఉంటాయి వీటిని గురించి ఆలోచిస్తూ కూర్చుంటే, మనం ఏపనీ చెయ్యలేము' అన్నారు నా భుజం తట్టుతూ.

కాని, బాధపడకుండా ఉండలేకపోయాను. ఇంటికి వచ్చినతర్వాత నౌకరు చేత పది రూపాయలు పంపాను, దహన సంస్కారానికి అంతకంటె నేను చేయగల సహాయం ఏముంది కనుక?

ఆ రాత్రి పడుకోబోయేముందు డైరీ తెరిచాను, ఆ రోజు జరిగిన సంఘటనలను గురించి వ్రాయడానికి.

'ఈ రోజు నా జీవితంలో చాలా ముఖ్యమైనది. ఎన్నో కఠోరసత్యాలు తెలుసుకొనే అవకాశాన్ని కల్పించిన ఈ రోజును, జీవితంలో మరువలేను' అని మొదలు పెట్టాను. మొట్టమొదటిగా, ఉదయం పత్రికలో చదివిన కథలో, రాజకీయనాయకులను గురించి రచయిత వెలిబుచ్చిన అభిప్రాయం స్ఫురణకు వచ్చింది. ఆ కథలో, రాజకీయనాయకులను మాత్రమే దుర్మార్గులుగా వర్ణించాడు రచయిత. కాని, తన స్వార్థంకోసం మంత్రిగారిని అవినీతి మార్గం వైపు మళ్లించబూనిన మామయ్య, విద్యార్థులకు ఆదర్శప్రాయంగా ఉండడానికి బదులు నైతికంగా పతనమైన మాధవరావుగారు, విద్యాసంస్థలను వ్యాపారసంస్థలుగా మార్చుతున్న, ఘరానా పెద్దమనుష్యులకు సహాయం చేస్తూ తన వ్యక్తిత్వాన్ని నాశనం చేసుకొన్న 'హెడ్', గురువిందగింజ సామెతను స్ఫురణకు తెచ్చే విధంగా ప్రవర్తించిన పత్రికా సంపాదకుడు, 'వ్యాపారంలో' నీతికి, నిజాయితీకి స్థానం లేదంటూ ఆత్మవంచన చేసుకుంటున్న మేనేజరు, ఆయన అభిప్రాయముతో ఏకీభవించిన నాన్న, అవినీతి పరుడైన 'కమర్షియల్ టాక్స్ ఆఫీసరు', ప్రచారం లభిస్తేనే తప్ప తన దయాదాక్షిణ్యాన్ని బీదవారిపై ఒలికించ నిరాకరించిన శ్రీనివాసమూర్తిగారు, పరమదుర్మార్గులుగా కనిపించారు, నా కళ్ళకు నాకు తెలియని దుర్మార్గులు ఇంకా ఎందరు ఉన్నారో?

ఈ విషయాలన్నీ ఒక చిన్న కథలా వ్రాశాను డైరీలో.

మంచముమీద వాలి కళ్లు మూసుకున్నాను. హఠాత్తుగా, సురేంద్రనాథ్ బెనర్జీగారు, ఇరవై అయిదు సంవత్సరాల క్రితం చెప్పిన సుభాషితం జ్ఞప్తికి వచ్చింది.

'ప్రజలు గొప్పవారయితే ప్రభుత్వం నీచమయింది కాజాలదు ప్రజలు అల్పులయినప్పుడు ప్రభుత్వం గొప్పది కాజాలదు.' ●

వారఫలం

29-1-1971 శుక్రవారం మొదలు
4-2-1971 గురువారం వరకు

మేషం : కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. విలాస వస్తువులు కొంటారు.

వృషభం : వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

మిథునం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీకృషి రాణిస్తుంది.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం : వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి.. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

సింహం : సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య : ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు. ప్రయాణాలు ఫలిస్తాయి. సజ్జన సాంగత్యం లభించగలదు. వారం మధ్యలో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో, జోక్యం చేసుకోవడం తగదు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

తుల : వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వారంమధ్యలో భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది దైవకార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం : మీకు ముమ్మందు లాభించగల వ్యవహారాల్లో, అభివృద్ధిని సాధించగలరు. వ్యాపారంలో నూతన అవకాశాలు లభిస్తాయి. పోటీవారితో మాట పట్టింపులు తగవు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు.

స్త్రీలకు— ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

ధనుస్సు : సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం : వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు— వినోదకాల క్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.


కుంభం : మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో మీప్రయత్నాలు ఫలిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మీనం : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు.

—మహేష్



రచన: కె. యల్. నారాయణ. అనకాపల్లి

మనమందరం ఉపన్యాస వేదికలు విడిచి కార్యరంగంలోకి దూకవలసిన సమయం ఇది.

మల్లెలు ఎర్రగులాబీలు



యర్రం చంద్రశేఖరం

జరిగిన కథ

లక్ష్మయ్యగారొక మోతుబరి రైతు శాంత ఆయనకి ఏకైక కుమార్తె. తల్లిదండ్రులు లేని మేనల్లుడు రామాన్ని చిన్నప్పటినుండి తనే పెంచి పెద్ద చేస్తాడు. లక్ష్మయ్య గారికి గుండె జబ్బు వస్తుంది ఆయనకు శ్రమ యివ్వకుండా వుండటానికి రామం చదువు హెచ్. ఎస్. సి. తో ఆపేసి వ్యవసాయపు పనులు చూసుకుంటాడు. అతను పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగా వుంటాడు. శాంతను కాలేజి చదువుకు పంపిస్తారు. కాలేజిలో ఆమెకి శారద అనే బీదవిద్యార్థిని స్నేహితురాలవుతుంది శారద విషాదగాథ శాంతను కదిలించి వేస్తుంది.

3

'నిత్యం తెల్లవారుజామునే లేచి ఇంటి పనులన్నీ చేస్తూ గడిపేదాన్ని. రాత్రి అందరూ పడుకున్న తర్వాతే పడుకునేదాన్ని. ఈ విధంగా పది పదిహేను రోజులు గడిచిపోయాయి. నా చదువుమీద ఆశ వదులుకున్నాను. ఈ కొద్దికాలంలోనే అటు అన్నపూర్ణమ్మగారి. యిటు శ్రీపతిగారి ఆదరాభిమానాలను చూరగొన గలిగను. ఒకరోజు శ్రీపతిగారు నన్ను పిలిచారు.

'అమ్మాయీ! నీవు ఎనిమిదవ తరగతి చదువుతున్నట్లు చెప్పిన విషయం ఈ రోజే గుర్తుకు వచ్చింది ఒకవేళ నీవు చదువుకోవాలను కుంటే చదివిస్తాను.'

'నాకు అంత అదృష్టమా బాబు గారూ...! అయినా నాకు చదువెందుకు? అమ్మగారికి,మీకు సేవచేస్తూ గడుపుతాను.'

'లేదమ్మా ... నీకు చదువుకోవాలని ఉత్సాహంగా ఉంటే మొహమాటం లేకుండా చెప్పు. తప్పకుండా చదివిస్తాను.'

'నాకంతే చదువుకోవాలని ఉత్సాహంగానే ఉంది.'

'అలాగయితే నిన్ను తప్పకుండా చదివిస్తాను. రేపే మనయింటికి దగ్గరలో ఉన్న గర్ల్స్ హైస్కూలు హెడ్మిస్ట్రెస్‌తో మాట్లాడి అన్ని ఏర్పాట్లూ చేస్తాను.'

'మీ ఈ ఋణం ఈ జన్మలో మరిచి పోలేనండీ...!'

'అంత మాటెందుకమ్మా? ఎవరికి ఎవరు ఋణపడతారో నిర్ణయించే శక్తి మనకెక్కడిది? అంతా ఆదైవనిర్ణయం!'

'శ్రీపతిగారితో ఆ సంభాషణ జరిగిన తర్వాత నాకు వేయి యేనుగుల బలం వచ్చింది. నేనుకూడా చదువుకొని మర్యాదగా జీవించగలననే ఆశ మళ్లీ కలిగింది నాలో...! వారు అన్నమాట ప్రకారం నన్ను హైస్కూలులో చేర్పించారు. ఇంట్లో అన్నపూర్ణమ్మగారికి అన్నివిధాల తోడ్పడుతూనే నా చదువు సాగిస్తూ ప్రశాంతంగా రోజులు గడపసాగాను. మూడుమాసాలు గడిచాయి. అంత ఉదార హృదయుంగల ఈ దంపతులకు ప్రభాకరం లాంటి కుమారు డెలా కలిగాడో నా కర్థం కాలేదు. శ్రీపతిగారు చెప్పిన 'దైవనిర్ణయం' అనే పదం నాకు పదేపదే గుర్తుకు వస్తూండేది.

'శ్రీపతిగారిది లక్షల ఆస్తి. ఒక్కడే కుమారుడు కావడంవల్ల గారాబంగా పెంచుకున్నారు. అందువల్ల ప్రభాకరం ఎవరిమాటా వినకుండా పెడసరంగా తయారయ్యాడు. వారికి ప్రభాకరం గురించిన చింతతప్ప వేరే ఏ చింతా లేదు. అతి గారాబంవల్ల పూర్తిగా చెడిపోయాడు. అతనికి డబ్బు విలువ తెలియదు. విచ్చలవిడిగా ఖర్చు చేసేవాడు. ఎవరినీ లక్ష్య పెట్టేవాడు కాదు. ప్రతివారితోనూ దురుసుగా ప్రవర్తిస్తూండే వాడు. అతని ఈ ప్రవర్తన అతని తలిదండ్రులను మానసికంగా ఎంతో కృంగదీసేది. నాతో కూడా చాలాసార్లు అలాగే ప్రవర్తించాడు. అతని ప్రవర్తన తెలిసిన నేను మెదలకుండా ఊరుకొనేదాన్ని. ఒకటి రెండు సార్లు నాపట్ల దురుసుగా ప్రవర్తించడం చూసిన శ్రీపతిగారు అతనిని గట్టిగా మందలించారు. ఆ కారణంగా నాపై కోపం ఏర్పడింది ప్రభాకరానికి. అతని వల్ల నాకు ప్రమాదమేమీ కలగకుండా చేయమని ఆ దైవాన్ని ప్రతిరోజూ ప్రార్థిస్తూ ఉండేదాన్ని.' అని నిద్ర మత్తుతో ఆవలించింది శారద.

'ఆపేశావేం...? కథ యిప్పుడిప్పుడే రక్తి కడుతూంది. త్వరగా చెప్పు!' అంది శాంత.

'అబ్బ...! ఇక ఈరోజు ఓపిక లేదే! మరెప్పుడైనా చెబుతాను.'

'ఊహూ ... లాభంలేదు ఇప్పుడు చెప్పాల్సిందే! నిద్ర లేచిపోయింది. ఎలాగూ మళ్లీ యిక నిద్రపట్టదు.' పట్టు బట్టింది శాంత

'సరే...! అలాగే చెబుతాను.' అని ఒక దీర్ఘమైన నిట్టూర్పువిడిచి మళ్లీ ప్రారంభించింది 'మూడు సంవత్సరాలు ప్రశాంతంగా ఆ యింట్లోనే గడిచి పోయాయి. నేను హెచ్. ఎస్. సి. పస్టుక్లాసులో ప్యాసయ్యాను అదే సంవత్సరం ప్రభాకరం వాడా క్లాసు నెంతో కష్టంమీద పూర్తిచేయడానికి చేసిన ప్రయత్నంలో అది మూడవది. ప్రభాక

దాన్ని నేను అర్థం చేసుకున్నాను. అతను అలా చెడుగా ప్రవర్తించడానికి అతని దుష్ట స్నేహితులే కారకులని ఊహించాను. చాలా తెలివైనవాడు. శ్రద్ధగా చదువుతే ఫస్టుక్లాసులో పాసుకాగల తెలివితేటలున్నాయి. కాని దుస్సాంగత్యం వల్ల చదువంటే పూర్తిగా నిర్లక్ష్యం ఏర్పడింది. తలిదండ్రులు గట్టిగా మందలించలేకపోయేవారు. వారి బాధ చూడలేక ఒకసారి ప్రభాకరంతో మాట్లాడుదామని అతను ఒంటరిగా ఉన్న సమయంలో అతని గదికి వెళ్లాను. నేను వెళ్ళేసరికి ఏదో చవకబారు సెక్సు నవల చదువుతూ ఉన్నాడు.

'చినబాబూ...! మీతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాలనివచ్చాను. అనుమతిస్తారా...?' భయపడుతూ ప్రశ్నించాను. పుస్తకం ప్రక్కన పెట్టి నావైపు అసహ్యంగా చూస్తూ 'నాతో నీకేంమాటలు? వెళ్లు...హద్దు మీరుతున్నావు.'

'నేనేమీ హద్దుమీరి ప్రవర్తించడం లేదు. మీరు మీ తలిదండ్రులకు ఒక్కగానొక్క కుమారులు. వారి ఆశలన్నీ మీమీదే ఉన్నాయి ... మీరిలా చదువుపై శ్రద్ధ చూపించకుండా యిష్టం వచ్చినట్లు స్నేహితులతో...'

'ఆపు...ఎవరిచ్చారు నీకీ అధికారం...? నన్ను హెచ్చరించేంతవరకు వచ్చిందే వ్యవహారం! నా విషయంలో నాన్నగారుకూడా యిలా జోక్యం కలిగించుకోలేదు. నీవెంతటి దానివి...నాతోమాట్లాడడానికి. నాయిష్టం వచ్చినట్లు నడుచుకుంటాను...ఇదంతా నా డబ్బు......నా యిష్టం...... అవును ! పేనుకు పెత్తనమిస్తే తలంతా చెడకొరికిందట! నాన్నగారు నిన్ను చేరదీసి బుద్ధి తక్కువ పని చేశారు.' కోపంతో ముఖం కందగడ్డలా చేసుకొని అన్నాడు ప్రభాకరం. నేను ఊరుకోలేకపోయాను. శ్రీపతి గారిని అంతమాట అనడం నాకెంతో బాధ కలిగించింది.

'బాబూగారూ! ఏమిటిది? పెద్ద... చిన్న తారతమ్యం ఉండక్కర్లా ? పెద్దవారిని ఎంత మాటపడితే అంతమాట అనవచ్చా...? నన్ను ఎన్నైనా అనండి ... తిట్టండి...బాధపడను 'దయచేసి మీరు మాత్రం నడవడిని మార్చుకోండి.' దీనంగా అతని కళ్లల్లోకిచూస్తూ ప్రాధేయపడుతూ అన్నాను.

కోపంతో రెచ్చిపోయాడు. 'యూ సిల్లీ గర్ల్! నా ముందు యింత ధైర్యంగా ఎవ్వరూ మాట్లాడి ఎరుగరు... ఎన్ని గుండెలు నీకు ...?' అని కోపంతో గర్జిస్తూ, ఎర్రబడిన ముఖంతో నా దగ్గరకు వచ్చి చాచి లెంపకాయ కొట్టాడు. అలా జరుగుతుందని మొదటే ఊహించిన నేను చలించలేదు. రెండవ చెంప చూపిస్తూ 'చినబాబూ! మీకు కోపం తీరకపోతే ఈ చెంపపై కూడా కొట్టండి' అని అతని కళ్లల్లోకి సూటిగా చూశాను. తడబడి తల దించుకున్నాడు.

'మీరు కొట్టినందుకు నేను బాధపడను...నిజం నిష్ఠురంగా ఉంటుంది. ముఖప్రీతి మాటలు తీయగా ఉంటాయి. వివేకంగలవారు ఆ రెండింటి తారతమ్యాన్ని గ్రహిస్తారు. అంతకన్న ఎక్కువ నేను ఏమీ చెప్పలేను' అని అక్కడినుండి వెళ్లిపోయాను. వెళ్లే ముందు ఒక్కసారి అతని ముఖంలోకి చూశాను. మనిషిలో ఏ మార్పు రాలేదు. ఏమీ జరగనట్లు పుస్తకం చదవడంలో లీనమయ్యాడు. అంత అందమైన ఆ యువకునికి, అటువంటి కఠినమైన హృదయాన్ని అమర్చిన ఆ



బ్రహ్మాపై విసుగు కలిగింది నాకు. అతను మంచి ప్రవర్తనగలవాడై ఉన్నట్లయితే పూవుకు తావి అబ్బినట్లు ఉండేది. కాని దురదృష్టవశాత్తు అలా జరగలేదు' అని శారద ఒక్కసారి బరువుగా ఊపిరి పీల్చి మళ్ళీ ప్రారంభించింది.

'నాకూ ప్రభాకరానికి మధ్య జరిగిన సంభాషణ తర్వాత ప్రభాకరం నాపై త్రాచుపాములా పగపట్టాడు. ఎన్నిసార్లో నాపై నేరాలను మోపుతూ నన్ను దోషిగా నిరూపించాలని ప్రయత్నించాడు. నేను జాగ్రత్త పడడంవల్ల అతని ప్రయత్నాలు విఫలమయ్యాయి. దాంతో మరీ రెచ్చిపోయాడు. అతను ఆ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడన్న విషయం నేను మరిచిపోలేదు. నన్ను దోషిగా నిరూపించి యింటినుండి తరిమాలనే ప్రయత్నం అతను మానలేదు. ఆ విధంగా సంవత్సరం గడిచిపోయింది.

'శ్రీపతిగారు సహృదయులు ఆదర్శమూర్తులు కావడంవల్ల చదువుపై నాకు గల శ్రద్ధను గ్రహించి పి. యు. సి. లో చేర్పించారు. ఆ సంవత్సరం ఎంతో కష్టపడి చదివాను. శ్రీపతిగారు అన్నపూర్ణమ్మగారు నన్ను ఎంత ఆదరించినా ప్రభాకరం దానికి తట్టుకోవడం కష్టమని గ్రహించాను. శ్రీపతిగారింట్లో యిక ఎక్కువ కాలం ఉండలేమోనని ఊహించుకున్నాను. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని భయపడుతూండేదాన్ని. రిజల్ట్స్ వచ్చాయి. ఆ రిజల్ట్స్ నాకు కొండంత ధైర్యాన్నిచ్చాయి. ఫస్ట్ క్లాస్‌లో ప్యాసయ్యాను. శ్రీపతిగారు అన్నపూర్ణమ్మగారు ఆ రోజు వారింట్లో పండుగ చేశారు. కాని ఒక్కటే విచారం. మా అందరి సంతోషంలో ప్రభాకరం కూడా పాల్గొని ఉన్నట్లయితే ఆనందంతో పొంగిపోయేదాన్ని. కాని అలా జరగలేదు. మా అందరికీ సంతోషకరమైన ఈ విషయం అతనిలో అసూయను పెంపొందించింది. అతనికి పి. యు. సి లో అన్ని సబ్జక్ట్సు పోయాయి. నేను డిస్టింక్షన్‌లో ప్యాసవడం... అతను ఫేలవడంతో రావట్లు అతనికిగల క్రోధావేశాలు యినుమడించాయి.

'శ్రీపతిగారు నన్ను బి.ఎ.లో చేర్పించడంతో ప్రభాకరం మరీ రెచ్చిపోయాడు. ఒక

మల్లెలు...

రోజు తండ్రి కొడుకులు మాట్లాడుకుంటూ ఉండగా వారి సంభాషణ విన్నాను.

'నాన్నగారూ! ఆ దరిద్రపుగొట్టు మొహం చదువుకోసం వేలకువేలు ఖర్చు పెడుతున్నారు. ఇది మీకు న్యాయమేనా...?'

'ఏమిట్రా నీవంటున్నది? ఆ అమ్మాయి దరిద్రపుగొట్టు ముఖమా? వేలకువేలు ఆ అమ్మాయికోసం నేను ఖర్చుచేస్తున్నానా? ఒరేయ్! తనకు లేదని ఏడుస్తే ఒకకన్ను పోయిందట! ఎదుటివానికి ఉన్నాయని ఏడిస్తే మరొక కన్ను పోయిందట! అలా ఉంది నీ వరుస. నీవు కష్టపడి చదివి ప్యాసు కాలేవు. సరిగదా ఒకరిని చూసి ఓర్వలేకపోతున్నావు. ప్రేమ కొద్దీ గారాబంగా పెంచి నిన్ను మేమే చేతులారా చెడగొట్టాం. అందుకు అనుభవిస్తున్నాం...నీలో ఎప్పటికైనా మార్పు రాకపోతుందా అని ఎదురు చూస్తున్నాం. అది ఈ జన్మలో జరిగేలా తోచడంలేదు. ఇక శారద విషయమంటావా...? ఆమె ప్రతి సంవత్సరం మంచి మార్కులతో ప్యాసౌతూ స్కాలర్‌షిప్‌లు పొందుతూ ఉంది. ఈ మూడు నాలుగు సంవత్సరాలలో మనము ఆమెకు చేసిన ఆర్థిక సహాయం చాలా కొద్ది...! ఈ నాలుగు సంవత్సరాలకు కలిపి ఆ అమ్మాయి చదువుకు ఖర్చైన మొత్తం వందలలో ఉంటుంది. మంచిబట్టలకు పైకం నేనిస్తానన్నా తీసుకోవడం లేదు. నిరాడంబరంగా గడుపుతూ, అమ్మకు అన్నివిధాలా సాయంచేస్తూ ఉంది. ఈ కాలపు అమ్మాయిలలా వేషాలు వేయడంలేదు. సినిమాలు చూడడంలేదు. షికార్లకు వెళ్ళడం లేదు. అటువంటి ఆ అమ్మాయిమీద జాలిపడక కత్తిగట్టాలని చూస్తావా? ఒరేయ్ ప్రభాకరం! ఆ అమ్మాయి దిక్కులేని పిల్ల. శ్రద్ధగా చదువుకుంటూ ఉంది. ఏలాగూ నాలుగు సంవత్సరాలు ఆమెకు ఆశ్రయమిచ్చాము. ఇంకా చదువుతే 2, 3 సంవత్సరాలు చదువుతుంది. ఈ సంవత్సరం రాష్ట్రానికంతటికీ ప్రథమురాలుగా ప్యాసైంది. స్కాలర్‌షిప్‌లు యింకా అధికంగా రావచ్చు.'

'మీరు మొదటినుంచీ యింతే! ఆమెనే వెనకేసుకు వస్తున్నారు' అని చిన్న బుచ్చుకొని వెళ్ళిపోయాడు.

'మూడుమాసాలు గడిచిపోయాయి. ప్రభాకరం నన్ను సాధించే ప్రయత్నాలు ఏమీ చేయకపోవడంవల్ల తండ్రిగారి మాటలు పనిచేశాయేమోనని ఊహించాను. మనసు కాస్త కుదుటపడింది. శ్రీపతిగారి గదికి ఎదుటఉన్న గదే నాకు యిచ్చారు. ఒకరోజు కూర్చొని చదువుకుంటున్నాను. గడియారం కొట్టిన పన్నెండు గంటలు లెక్కపెట్టాను. క్వార్టర్లీ ఎగ్జామినేషన్సు సమీపించడంతో ప్రతిరోజూ నేను అంత రాత్రివరకూ కూర్చొని చదువుకుంటున్నాను. పన్నెండు కావడంతో అప్పుడే పడుకుందామనే ఉద్దేశంతో లేస్తున్నాను మెట్లమీద చప్పుడు వినిపించింది. అంతరాత్రపూట ఆ చప్పుడు ఎందుకౌతుందో నా కర్థంకాలేదు. అనుమానంతో గది బయటికివచ్చి తొంగి చూశాను. ప్రభాకరం మేడపైనుండి క్రిందికి వస్తున్నాడు. ఇంతరాత్రపూట ఏం చేస్తాడో తెలుసుకుందామని ఒక్కపక్కగా నక్కి గమనించసాగాను. మెల్లిగా తన తండ్రి గదిలోపలికి వెళ్ళాడు ప్రభాకరం. నాకు కాళ్ళూ చేతులు వణకడం ప్రారంభించాయి. ధైర్యం కూడదీసుకొని చప్పుడు కాకుండా నెమ్మదిగా అడుగులో అడుగు వేస్తూ శ్రీపతిగారి గదిముందు నిలబడి మెల్లిగా డోర్ కర్టెన్ తొలగించి చూశాను. ఆశ్చర్యం కలిగింది. అతను శ్రీపతిగారి తలగడక్రింది నుండి తాళం చేతులు తీశాడు. ప్రభాకరం చేయబోతున్న పని నాకు అర్థమైంది. అతని తండ్రి కొంతకాలంగా అతనికి కోరినంత డబ్బు యివ్వడం లేదు. అందువల్ల దొంగతనం చేయడానికికూడా అతను వెనుకాడడంలేదు. ఇనప్పెట్టె తాళం తీసి వేయిరూపాయలకట్ట ఒకటి తీసి పెట్టుకున్నాడు. ఇక ఊరుకోలేకపోయాను గదిలో లైటువేసి ప్రభాకరం వైపు నడిచాను. శ్రీపతిగారు గాఢనిద్రలో ఉన్నారు. హఠాత్తుగా నన్నుచూసిన ప్రభాకరం తెల్లబోయాడు.

'చినబాబూ...! చివరకు ఈ పనికూడా చేస్తున్నారా? రేపు ఈ సంగతి బైటపడితే మీకు పదుగురిలో ఎంత అప్ర

తివ్వ!... ? అదేమన్నా ఆలోచిస్తున్నారా...? దయచేసి ఆ డబ్బు మళ్ళీ ఆ ట్రిజోరీలో ఉంచి తాళం వేయండి. ఈ విషయం మనిద్దరి మధ్యనే గుప్తంగా ఉండిపోతుంది.' పెదబాబుగారు లేస్తారేమోనన్న భయంతో మెల్లిగా అన్నాను.

'ఛ... ఫో...నా డబ్బు నేను తీసుకోవడం దొంగతనమెలా ఔతుంది...?'

'అది మీ డబ్బే కావచ్చు...! కాని తీసుకుంటున్న పద్ధతి మాత్రం సక్రమమైనది కాదు.'

'పోతావా...పోవా...?'

'నా బొందిలో ప్రాణముండగా పోను. మీరు నా ప్రాణం తీసినా బాధపడను గాని నా కళ్ళముందు మీరిలా పతనమైపోతూ ఉండడం నేను చూసి సహించలేను.'

'సరే! అంత బుద్ధిమంతురాలవైతే నీవే ఈ డబ్బు లోపల పెట్టి తాళం వెయ్యి.' అని ఆ డబ్బు నా చేతికిచ్చాడు. అంతవరకు జరిగిన సంభాషణంతా తగ్గు స్థాయిలోనే జరిగింది. ఆనాలోచితంగా ఆ డబ్బు నా చేతికి తీసుకున్నాను. అదే నేను చేసిన పెద్ద పొరపాటు. డబ్బు చేత పట్టుకొని ట్రిజోరీవైపు రెండడుగులు వేశాను. అంతే...!

'నాన్నా దొంగ.. దొంగ...శారద దొంగతనం చేస్తూ ఉంది.' అని బిగ్గరగా అరుస్తూ నా చేతిని పట్టుకున్నాడు. శ్రీపతిగారు ప్రభాకరం కేకలకు ఉలికి పడి లేచారు. మా యిద్దరివైపు చూశారు. పరిస్థితి అర్థం చేసుకొని నన్ను ఆపాదమస్తకం ఏహ్యభావంతో చూడసాగారు. ఆ చూపులలోని భావం గ్రహించిన నేను విలువిలా కృంగిపోయాను. నా కాళ్ళ క్రింది భూమి గిర్రున తిరుగుతున్నట్లు తోచింది. ప్రభాకరం చేసిన మోసానికి నా మనసు చలించిపోయింది. తల వంచుకున్నాను.

శ్రీపతిగారు తీవ్రస్వరంతో 'ఏమమ్మా! నీ విలా చేస్తావని కలలో కూడా తలచలేదు. పాముకు పాలుపోసి పెంచినట్లుంది మా పని. నీ వెంత అడిగితే అంత కాదనకుండా యిచ్చేవాణ్ణికద! ఇలా ఎందుకు చేశావ్...?'

'వారి నోటినుండి వెలువడిన ప్రతి మాట నా హృదయానికి శూలంగా తగిలింది. నే నెందుకు జీవించి ఉన్నానా అని అనిపించింది ఆ క్షణంలో నాకు. నిజం చెబుదా మనుకున్నాను. కాని వెంటనే మనసు మార్చుకున్నాను. ఆ యింటి గౌరవ ప్రతిష్టలు కాపాడడానికి ఆ చేయని నేరాన్ని మౌనంగా నానెత్తిన వేసుకున్నాను. ఆ నోట్లకట్ట శ్రీపతి గారి చేతికిచ్చి మాట్లాడకుండా నిల్చున్నాను. మెలుకువ వచ్చి అన్నపూర్ణమ్మ గారుకూడా అక్కడికి వచ్చారు. మొదట్లో వారు నమ్మలేదు. కాని శ్రీపతిగారు వివరించి చెప్పినతర్వాత నమ్మారు.

'పిల్లవాడు నీ గురించి చెబుతూనే ఉన్నాడు. నేను వాడి మాటలు లెక్కచేయలేదు. తగినట్లు బుద్ధి చెప్పావమ్మా!' అని బాధ పడుతూ అన్నారు శ్రీపతిగారు. ఇక అక్కడ నిల్వలేకపోయాను. ఏడుస్తూ నా గదికి వెళ్ళాను. నా గురించి వాళ్ళు మాట్లాడుకుంటున్నవన్నీ వినిపిస్తూ ఉన్నాయి. నేను ఊహించుకున్న ఆ ప్రళయం రానే వచ్చింది. ఇక లాభం లేదు. ఇక ఈ యింట్లో ఉండడానికి నేను తగను. అని అనుకుంటూ ఉండగా ప్రభాకరం మాటలు వినిపించసాగాయి.


'మర్యాదగా వెళ్ళిపొమ్మని రేపు ప్రొద్దున్నే చెబుతాను. మీరు అడ్డుపడకూడదు. ఈ యింట్లో ఆ అమ్మాయి ఉంటే నేను ఉండను. ఆ తర్వాత మీ యిష్టం!'

'అంత మాటెందుకురా బాబూ! కులగోత్రాలు, పరువు మర్యాద యిలేని ఆ అమ్మాయికోసం కన్నకొడుకువైన నిన్ను దూరం చేసుకొనే మూర్ఖులంకాము నీ యిష్టం వచ్చినట్లు చేయి. నేనేమీ మాట్లాడను' అన్నారు శ్రీపతిగారు.

'అవును!' అని సమర్థించారు అన్నపూర్ణమ్మగారు.

'నాకు ఆ యింటితో ఋణం తీరిపోయిందని ఊహించాను ఆ తెల్లవారుజామునే ఆ యింటినుండి బయట పడ్డాను. శ్రీపతిగారిపేర ఒక ఉత్తరం వ్రాసి వారి ఆఫీసు గదిలో టేబులుపై ఉంచాను ఒక నెలరోజులుమాత్రం వేరే ఒక గది కిరాయికి తీసుకొని అందులో ఉన్నాను, వయసులో ఉన్న యువతి ఒంటరిగా గడపడం ఎంత కష్టమో ఆ నెల రోజులలో నాకు అర్థమైంది. ఆరోజా నీవు ఫీజు చెల్లిస్తూ ఉంటే పదిరూపాయలనోటు క్రిందపడింది. తీసి నీకిచ్చాను. ఆ సంఘటనతో మన యిద్దరికీ పరిచయం కలిగి, క్రమంగా పెంపొందింది. ఆ కష్టసమయంలో నీవు నన్ను ఆదుకున్నావు.

'నాకు ఒక్కటే అనుమానం. రెండవ సారి అంటున్నానని బాధపడకు. మీ పెద్ద వారికి ఈ విషయం తెలియజేయడం మన



ఉద్రేకకే క్షమించు; చివరి మనను కష్టపడినా నేను సహించలేను.' తన వివరాలన్నీ చెప్పి అలసటగా కళ్ళు మూసుకుంది శారద.

'ఎంత విషాదగాథ ఇది...? ఒక చిన్న సందేహం! అప్పుడెప్పుడో జరిగిన సంఘటనలన్నీ పొల్లుపోకుండా అంత జాగ్రత్తగా చెప్పుకు వచ్చావు. అవన్నీ నీకెలా గుర్తున్నాయే...? నీ జ్ఞాపకశక్తిని మెచ్చు

కు ల్లె లు...

కోవాలి. సరే...! జరిగిందేదో జరిగింది. ఇకముందు నీవేమీ బాధపడకు. ఎక్స్‌కర్షనుకు వెళ్ళివచ్చిన తర్వాత మనమిద్దరమూ మా ఊరు వెడదాం. అక్కడ మా బావ నీ కరుణామయగాథనంతా విని తప్పక సాయం చేస్తాడు.'

'శాంతా! నా జీవితంలో జరిగిన సంఘ



శానరి దీవుల్లో సెలవుల్ని గడపటానికి వచ్చిన అందాల తార జేనెట్ పియర్స్ (– రాఫెన్)

టనలన్నీ ఎంతో విషాదకరమైనవి. వాటిని మరచిపోలేకపోతున్నాను. పేదరాలిగా పుట్టించిన ఆ భగవంతుడు నన్ను అభిమానవతిగా రూపొందించకపోతే ఎంతో బాగుండేది. మాట పడలేను. పడినమాట మరిచిపోలేను. ఎప్పుడూ జరిగిన సంఘటనలకు బాధపడుతూ ఉంటాను. ఎక్స్‌కర్షన్‌కు, ఆతర్వాత మీ ఊరికి రావడానికి నా కెందుకో భయంగా ఉందే...!'

'ఎందుకే భయం...? అన్నీ నే చక్కబరుస్తాగా! మరొక్క సందేహం! ప్రభాకరమే దొంగతనం చేశాడని నీవు తేలికగా ఋజువుచేయగల అవకాశాలున్నా ఆ నేరాన్ని నీ నెత్తిన ఎందుకు వేసుకున్నావు?'

'అవన్నీ నాకు తెలియకకాదు శాంతా...! అప్పటికే అతని ప్రవర్తనకు బాధపడుతున్న ఆ దంపతులను మరీ ఈ విషయంలో కృంగతీయించబుద్ధి పుట్టక ఆ నేరాన్ని నా నెత్తిన వేసుకున్నాను. ఆ పుణ్యదంపతులు ఏమాత్రం బాధపడినా నామనసు వికలావికలమైపోతుంది. దొంగ అనే మచ్చ రాకూడదని యిలా చేశాను. నేను ఆ యింటినుండి మౌనంగా బయటపడడంతో నాపై మోపబడిన ఆ నేరం ఇంకా బలపడుతూందని నాకు తెలుసు. అయినా వారికింక నా ముఖం చూపించడం యిష్టంలేక, కనీసం వారివద్ద చివరిసారి సెలవు తీసుకోకుండానే యింటినుండి వచ్చేశాను. అంతకాలం వారింట్లో ఉండి, వారి ఉప్పుతింటూ ఆవిధంగా రావడం నాది పొరపాటే! అయినా గత్యంతరం లేక అలా చేయవలసి వచ్చింది. ఆ తర్వాత మనసులో ఎంతో బాధపడ్డాను.'

'సరే! ఇక పడుకుందాం...! చాలా ప్రొద్దుపోయింది...ఓ...మైగాడ్....నాలుగు దాటింది.' అని తన చేతిగడియారాన్ని మూసుకుంటూ బెడ్‌మీద పడుకుంది శాంత. శారదకూడా అలసటతో నిట్టూరుస్తూ నిద్రకుపక్రమించింది.

* * *

అది శ్రీపతిగారి ద్రాక్షతోట. హైదరాబాదు నగరానికి పదుమైళ్ల దూరంలో ఉంది. ఒకరోజు ప్రభాకరం తన స్నేహితులతో ఆ తోటకు వెళ్ళాడు. వారి ఏకతో

ఆ తోట కళకళలాడుతూ సందడిగా ఉంది. రిజల్ట్సు వచ్చాయి. గత సంవత్సరం అన్ని సబ్జక్ట్సులో తప్పిన ప్రభాకరం ఈసంవత్సరం థర్డ్ క్లాసులో ప్యాసయ్యాడు. అందుకు కారణం పరోక్షంగా శారద. శారద ఎంతో ఘనంగా రాష్ట్రానికంతటికి ప్రథమురాలిగా ప్యాసవడం ప్రభాకరానికి చురకలాగా తగిలి అతనిలో మంచి ప్రోత్సాహాన్ని కలిగించింది. కులాసా కాలక్షేపాలు మానకున్నా రోజుకు గంటా రెండు గంటలు చదువుమీద శ్రద్ధ చూపుతున్నాడు, కనుక రెండవసారే ప్యాసు కాగలిగాడు. ఆ విషయం అతనిలో ఎంతో ఉత్సాహాన్ని రేకెత్తించింది. తండ్రిని ఒప్పించి డబ్బు తీసుకొని తన ద్రాక్ష తోటలో పిక్నిక్ ఏర్పాటు చేయించాడు. తన కారులో కొందరు, మరొక స్నేహితుని కారులో కొందరు ఉదయం ఏడు గంటలవరకే తోట చేరుకున్నారు.

ప్రభాకరం గర్ల్ ఫ్రెండ్ మిస్ రోజా. ప్రభాకరం స్నేహితులంతా విచ్చలవిడిగా ప్రవర్తించేవారే! సిగ్గు, పవిత్రత, వినయ విధేయతలు మొదలైన వాటి విలువలు తెలియనివారు. పాశ్చాత్య నాగరికత పూర్తిగా జీర్ణించుకోలేక, ఇటు భారతీయ సాంప్రదాయాలను పాటించడం ఏమాత్రం యిష్టం లేక రెంటికీ చెడ్డ రేవళ్ళలా త్రిశంకు స్వర్గంలో వ్రేళ్ళాడుతుంటారు.

వారి వేషధారణ, ప్రవర్తన ఎంతో అసహ్యంగా ఉంది. మనం జన్మించిన గడ్డ ఎటువంటిది? మన సంస్కృతి సభ్యతలు ఎలాంటివి ...? అనే విషయాన్ని ఆలోచించకుండా వారు ఎంతో ఉన్నతస్థాయి నుండి అథః పాతాళానికి దిగజారి పోతున్నారు.

ఉదయం ఎనిమిదిన్నరవరకు అంతా ఫలహారాలు చేశారు. కొద్దిసేపు సమిష్టిగా కబుర్లు చెప్పుకున్నారు. ఆ తర్వాత ఆడ, మగ జంటలుగా విడిపోయి కబుర్లలో పడ్డారు.

ఇది మన సాంప్రదాయానికి పూర్తిగా విరుద్ధం. వయసులో ఉన్నవారు, ఎటువంటి రక్తసంబంధం లేనివారు, అవివాహితులైన స్త్రీపురుషులిద్దరు కలిసి ఏడడుగులు వేస్తే వారు జీవిత భాగస్వాములౌతారని మన శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. అటువంటి పవిత్రదేశంలో జన్మించినవారు ఇటువంటి నీచకార్యాలు చేయడానికి ఎందుకు బిడియపడడం లేదో, ఎవరికీ అర్థంకాని ఎవరూ మార్పు తీసుకురాలేని గడ్డుసమస్యగా తయారైంది. నేటి నాగరికత విష వాతావరణాన్ని సృష్టించుకొని దానికి నవ్య నాగరికత అనే ముసుగును చాటుచేసుకొని యిటువంటి అప్రాచ్యపు పనులు చేయడం పరిపాటైంది. నాగరికత...! ఎవరి నాగరికతలు వారివి. మన భారతీయ నాగరికతను ఏ యితర దేశస్థులైనా పాటిస్తున్నారా? పాటించడం లేదు. అటువంటప్పుడు మన నాగరికతను మరిచిపోయి పాశ్చాత్య నాగరికతను పాటించడంలో అర్థమేమిటి? ధ్యేయమేమిటి? అర్థం, ధ్యేయం లేకుండా మనం గుడ్డిగా అనుసరిస్తున్న ఆ నాగరికతకు తుది ఎప్పుడో?



జట్లు జట్లుగా విడిపోయిన ఆ జంటలు తమకు తోచిన కులాసా కాలక్షేపాలలో మునిగి తేలుతున్నారు. కొందరు కేరమ్సు ఆడుతున్నారు. మరికొందరు రింగ్ను ఒకరిచేతినుండి మరొకరికి విసురుతున్నారు. వేరే కొందరు జట్లుగాచేరి రాక్ అండ్ రోల్ నృత్యం ప్రారంభించారు. ఒకటే గోల. ఒకరిమాటలు మరొకరికి వినిపించడంలేదు. ఒకరిమీద వేరొకరు పడుతూ, ఒకరినవ్వులో మరొకరు అకారణంగా పాలు పంచుకుంటూ అర్థంలేని కబుర్లు చెప్పుకుంటూ అసభ్యతతో ప్రవర్తిస్తున్నారు.

మెల్లిగా రోజా ప్రభాకరంలు ఆ నృత్యంలో పాల్గొన్నారు. కుప్పిగంతులు వేస్తూ, అర్థంలేని పాటలతో గొంతు చించుకుంటూ అంతా ఒకగంట నృత్యం చేశారు. అలసిపోయారు. పదకొండైంది. అది ఎండాకాలం. వీరి చేష్టలకు చిటపటలాడుతూ, యివన్నీ చూడలేక మబ్బులను చాటుచేసుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నాడు రవి. ఎక్కడా మేఘాలు కనుపించక పోవడంతో ఎటూ తోచక మండిపడుతున్నాడు. అందరికీ ఒళ్ళంతా చెమటలు కారిపోయాయి. రొప్పుతూ, రోజుతూ, టవల్సుతో చెమటలు తుడుచుకుంటూ తోటలో ఉన్న చిన్న బంగళాలోకి చేరారు వారంతా. వారు ధరించిన ఆ దుస్తులు వారినే చీకాకు పరుస్తున్నాయి.

మిత్రులంతా విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత భోజనం ఏర్పాట్లు జరిగాయి. టేబులు మీల్సు. స్పూన్సు, ఫోర్క్సు, నైవ్స్, తినే వస్తువులు తక్కువ. ప్రక్కన ఉండే ఆడంబరాలు ఎక్కువ. నాగరికత పేరుతో అర్థాకలితో లేవడం. ఇన్ని యిబ్బందులున్న ఆ ఆచారాలను పాటించకపోతే ఏం?

సందడితో భోజనాలు ముగించారు. ఒకటే కబుర్లు ఎక్కడెక్కడ జరిగే వ్యవహారాలన్నీ భోజనాలవద్దే చర్చకు వస్తాయి. భోజనం చేసేటప్పుడు మనం భుజించే ఆ ఆహారాన్ని ప్రకృతి ద్వారా

మవికు లభింపజేస్తున్న ఆ సర్వేశ్వరార్పణంగా వించి ఆ అర్పణ తర్వాత భుజించడం హిందువులమైన మన ఆచారం. తీసుకునే ఆహారం ఒంటబట్టాలంటే వశౌనాన్ని పాటించడం చాలా అవసరం. కాని అవన్నీ పాత ఆచారాలుగా, పనికిరాని అనాగరికపు పాత అలవాట్లుగా నేటి యువకులకు తోస్తున్నాయి.

భోజనాల తర్వాత అంతా రెండు మూడు

మల్లెలు..

గంటలు ఒళ్లు మరిచి నిద్రపోయారు. షుమారు నాలుగింటికి మెల్లిగా ఒక్కొక్కరు మేల్కొన్నారు. రోజా ప్రభాకరంలు మిగతావారి నందరినీ వదిలి చాలా దూరం వెళ్లారు. ఆ ద్రాక్షతోట చాలా పెద్దది. కొంత భాగంలో పూల మొక్కలు; వేరే పండ్లచెట్లు వేయించారు శ్రీపతిగారు. ఎవరికీ కనపించకుండా ఒక పూలపొద చాటుగా విశ్రాంతిగా కూర్చున్నారు యిద్దరూ. తన వెంట వైటుహార్సు బ్రాందీ యితర రకాల డ్రింక్సూ తెచ్చింది రోజా. తను తాగింది వాటిని ప్రభాకరానికి చూపిస్తూ 'డియర్! నీవు కూడా తాగు. ఎంతో మజాగా ఉంటుంది. బాహ్య ప్రపంచాన్ని మరిచిపోయి స్వప్నలోకాలలో హాయిగా విహరించవచ్చు. వాహ్! ఆ ఆనందాన్ని అనుభవించాలేగాని మాటలతో ఎంతని చెప్పగలను...?' అంది.

'వద్దు రోజా...! నా కలవాటు లేదు.'

'డియర్..మనం చేస్తున్నవన్నీ ఒకప్పుడు మనకలవాటు లేనివే...! ఏ వయసుకవి, ఏ సందర్భానికవి అలవరచుకోవడం బుద్ధిమంతుల లక్షణం. డియర్... ! నీ వింకా పసివాడివి కాదు పాలు తాగడానికి ఈ వయసులో యిలాంటిదే తాగాలి. జీవిత మాధుర్యాన్ని చవిచూచి తరించాలి. ఈ తరుణం దాటిపోతే ఆ తర్వాత మనం చేయగలిగిందేమీ ఉండదు. ఇప్పుడున్న ఈ ఉత్సాహం అంతకన్నా ఉండదు. ఉమర్ ఖయ్యాం శిష్యుడవుగా నీవు యింకెప్పుడు మారుతావ్... ? మధువు...మగువ ...ఈ రెండూ జీవితాదర్శాలుగా ఉండేవి ఆ మహాపురుషుడికి?' అంటూ బ్రాందీ కలిపిన కూల్ డ్రింకు ప్రభాకరం నోటికి అందించబోయింది.

'ప్లీజ్...వద్దు. ఆ వాసనకే నా వళ్లంతా గలవరిస్తూ ఉంది. నేను భరించలేను. ప్లీజ్...ప్లీజ్ వద్దు. దయచేసి ఈ విషయంలో మాత్రం బలవంతం చేయకు' జాలిగా రోజా కళ్లల్లోకి చూస్తూ ప్రాధేయపడుతూ అన్నాడు ప్రభాకరం.

'హోస్...! ఇంతేనా ప్రభాకర్...నాకోరికలన్నీ చెల్లిస్తానని మాటిచ్చావ్! ఇంత చిన్న కోరికకు వెనుకకు పోతున్నావ్...! నీ మాటలన్నీ నీళ్లమీది వ్రాతల్లా ఉన్నాయి. నిన్ను జీవితాంతం నమ్మేదెలా ?' మూతి బిగించి, చిరుకోపం ప్రదర్శిస్తూ ముఖం వేరే ప్రక్కకు త్రిప్పుకొని కూర్చుంది.

బ్రాందీ తన ప్రభావాన్ని చూపిస్తూ ఉంది రోజాలో. కైపెక్కి ఎర్రబడిన కళ్లు, కోపంతో రాగరంజితమై తాజా కమలాఫలాల్లా మెరిసిపోతున్న ఆ బుగ్గలు, కమలాసలాల తొనలను గుర్తుకు తెస్తున్న ఆ పెదిమలు ప్రభాకరంలో ఉద్రేకాన్ని

లేదేదీ కవితా వస్తువు

ఏదో వ్రాయాలన్న వ్యధ,
కలంద్వారా నలుగురితోనూ
మాట్లాడాలన్న కోరిక
నామదిలో మెదలుతున్నయ్.
కాని, యేమీ వ్రాయలేక పోతున్నాను
కదల నంటోంది నాకలం.
కరిగి పోతోంది కాలం.
ప్లాటుకోసం వెతుకుతోంది మనసు.
పాత్రలకోసం పరుగిడుతోంది కలం.
నవ్యతకోసం తహతహలాడే నామనసు
వెరైటీ కావాలని ఆరాటపడే నా కలం
రెండూ విసిగి విసిగి వేసారిపోయినయ్.
ఏప్లాటుతట్టినా పాతగానే కనిపిస్తోంది.
ఏ పాత్రను తీసుకున్నా వద్దంటోంది
కలం.
ప్రేమకథలతో మోహం మొత్తి
పోయింది పాఠకలోకం.
విషాదగాథలతో విసుగెత్తేరు జనం.
వర్ణాంతర వివాహాలు వెక్కిరింత
పెడుతున్నాయ్.
మేనరికాల ముచ్చట్లు మరీ పాతగా
ఉంటున్నాయ్.
బావామరదళ్ల సరసాలు,
అత్తా కోడళ్ల కలహాలు—
అనటానికి వీల్లేదు.
ఎంజీవోల కడగండ్లు,
ఆఫీసర్ల దుండగాలు
విని విని, విరక్తి చెందేరు పాఠకులు
అపార్థాలు, అనుమానాలు
అనవాయితీగా అప్పుడూ ఉన్నాయ్.
కాలేజి కథలు వ్రాస్తే
కాలక్షేపం బటానీలని కసురుతారు.
రాజకీయాలు వ్రాయ బోతే
రోజూ చూసే భాగోతమేగా! అంటారు.
బిగువైన కథ నల్లితే
సినిమా ఛాన్సు కోసమా? అంటూ
కళ్లెగరేస్తారు.
సెక్సు కథలు వ్రాస్తే.
వెంపలు వాయిస్తా మంటారు.
భార్యని హింసించే భర్తలు,
ఇప్పటికే బోరు కొట్టేస్తున్నారు.
భర్తను లొంగదీసుకునే భార్యలను
బరితెగించినవాళ్లని తిడుతున్నారు.
దేవదాసులు, సిన్సియర్ లవర్సు
మరీ స్టీరియో టైపు ప్రేమికులయ్యారు
వేడకళ్లాపి, పేలాలు, జల్లెళ్లు, చేటలు
గొబ్బిళ్లు, ముద్దబంతులు, మూకుళ్లు
వగైరా, వగైరా మాండలీక పదాలతో
కూడిన.
తెలుగుదనం ఉట్టిపడే కథలతో
పులిత్రేన్పులు వస్తున్నాయ్ పాఠకులకు.
సూపర్ సెట్ మావ్ ఓ హెన్రీలను
సొంతం చేసుకుని వ్రాసిన
కాపీ కథలతో కడుపుబ్బిపోతోంది జనానికి.
మరి నేనిప్పుడు ఏం వ్రాయాలి?
ఏం వ్రాద్దామన్నా, అన్నీ ఒకసారి
ఎక్కడో, ఎప్పుడో,
చదివినదే, విన్నదేనని తోస్తోంది.
ఏ వస్తువు తీసుకున్నా
సెకండ్ హాండ్ గానే కనిపిస్తోంది.
ఆఖరికి, కుక్కపిల్ల, సబ్బుబిళ్ల
అగ్గిపుల్ల,
అవికూడా కవితావస్తువులైనాయ్
ఇక నాకు మిగిలినదేముంది?
అంటూ నిట్టూర్చింది నా మనసు.
నిలవలేక పడిపోయింది నా కలం.

—పరిమళా సోమేశ్వర్.

ఉత్సాహాన్ని రెచ్చగొట్టాయి. గత్యంతరం లేక 'డియర్...! నీవలా అలిగితే నేను భరించగలనా? సరే! అలాగే కానివ్వు. నీ యిష్ట ప్రకారమే సేవిస్తాను' అని రోజాను సంతోషపరుస్తూ తనవైపుకు త్రిప్పుకున్నాడు.

విస్కీ పూర్తిగా తలకెక్కిన రోజా 'డియర్... అ...లా...దా...రి...కి...రా...! చూడు...నే...ను గాలిలో...ఎ...లా...తే...లి...పో...తు...న్నానో...?' తడబడుతూన్న మాటలతో ప్రభాకరంపై తూలిపడుతూ ఆ ద్రవాన్ని అతనిచేత త్రాగించింది. కాదనబోగా ఉక్కిరిబిక్కిరౌతూ ఎంతో బాధపడుతూ త్రాగాడు. పదిహేను నిముషాలలో ఇద్దరూ ఒకే స్థితికి వచ్చారు.

వీరి చర్యలకు మండిపడుతూ పగలంతా గడిపిన భాస్కరుడు నీరసంగా, నిస్సహాయుడుగా మాతృగర్భం లోపలికి జారబడుతున్నాడు. సాయంకాలమవడం వల్ల చల్లగాలి వీస్తూ ఉంది. ఆ సమయంలో ఆతోట ఎంతో అందంగా ఉంది.

త్రాగుడు ఒక ప్రమాదకరమైన అభ్యాసం. దానికి లోబడి, దాని కఠోర విషజ్వాలలనుండి బయటపడినవారు చాలా అరుదు. లోబడడం ఎంతో తేలికైనపని. కాని బయటపడడం మాత్రం అతి క్లిష్టమైన సమస్య. ఇలా ఎన్ని కుటుంబాలో నాశనమయ్యాయి. ఎందరి జీవితాలో రోగగ్రస్తమయ్యాయి.

స్నేహితులంతా రోజా, ప్రభాకరంల కోసం తోటంతా వెదికి, వెదికి చివరకు వీరున్న ప్రాంతానికివచ్చి వీరిని తీసుకు వెళ్ళారు.

రాత్రి ఏనిమిదిగంటలకు అంతా తిరుగు ప్రయాణమయ్యారు. ఉదయం ఉన్న ఉత్సాహం ఆనందం ఎవరి ముఖాలలో చూసినా మచ్చుకు కూడా కనుపించడం లేదు. ఏ వ్యక్తికైనా ఒక మంచికార్యం చేసిన తర్వాత కలిగే ఆ తృప్తి, ఆ ఆనందం చెడుకార్యం చేసినప్పుడు కలుగదు. అది చెడ్డపని అని ఆ వ్యక్తికి తెలిసినప్పటికీ, పరిస్థితుల ప్రభావం అతని వివేచనాశక్తిని జయించి అతని మెడలు వంచి చేయిస్తుంది. అందువల్ల మానసికంగా ఎంతో బాధపడుతూనైనా, చేయరాని కార్యాన్ని చేస్తాడు. ఆ పని చేసినందుకు మనసులో బాధపడుతూ ఉంటాడు.

(ఇంకా ఉంది)



జ్ఞానవృద్ధులు — ధర్మపథం

******** ఉలుసు వెంకటరమణయ్య**

'వృద్ధులు' అనే మాటకు సూటిగా 'ముసలివారు' అనే అర్థమే చటుక్కున స్ఫురిస్తుంది. కాని, దానికి 'వృద్ధిని పొందిన వారు' అనేదే తగిన అర్థం. వయస్సులో ఇతరులకంటె వృద్ధిపొంది ఉండడంవల్ల ముసలివారికి 'వృద్ధు'లనే పేరు వచ్చింది. వయస్సులో పెద్దవారు కావడంవల్ల వారు 'వయోవృద్ధులు' కాగలరు.

అనేక విధాలుగా వృద్ధిపొందడం సహజం. కాబట్టి వయోవృద్ధులే కాకుండా ధర్మవృద్ధులు, విద్యావృద్ధులు, జ్ఞానవృద్ధులు, ధనవృద్ధులు మొదలైనవారున్నూ ఉన్నారు.

ధర్మాచరణలోగొప్పవారు ధర్మవృద్ధులు. విద్యలు ఎక్కువగా తెలిసినవారు విద్యావృద్ధులు. ఎక్కువ ధనం సంపాదించేవారు ధనవృద్ధులు. గొప్పజ్ఞానం కలవారు జ్ఞానవృద్ధులు.

పార్వతీదేవి శివుని గురించి చేసిన తపస్సు మరెవ్వరికీ ఆచరింప సాధ్యం కాని అతికఠినమైనది. ఆమె తపశ్చర్యను చూడడానికి మహామునులుకూడ వచ్చారనీ, ధర్మవృద్ధుల విషయంలో వయస్సు లెక్కకు రాదని మహాకవి కాళిదాసు చెప్పాడు. పార్వతి వయస్సులో చిన్నదయినా, నియమాన్ని బట్టి 'ధర్మవృద్ధ' ధర్మవృద్ధులకు గౌరవం ఎక్కువ.

ధనాన్ని బాగా సంపాదిస్తున్నవారు కొందరుంటారు. అట్టివారు ధనవృద్ధులు. బాగా ధనాన్ని సంపాదించేవారికి—సాధారణంగా త్యాగబుద్ధి ఉంటుంది. వారు ఎన్నో దానాలు చేస్తారు. ఎన్నో సంస్థలను పోషిస్తారు. అందువల్ల ధనవంతులను అందరూ గౌరవిస్తారు. నిజానికి వారికున్న గౌరవమే ఎక్కువ.

వయస్సులో వృద్ధులైనవారికి కూడా సమాజంలో గౌరవం లేకపోలేదు. అట్టివారికి విద్య లేకపోయినా—లోకానుభవం ఉంటుంది. పుస్తకవిద్యకంటె అనుభవం మేలైనది. అట్టివారివల్ల అనేకమైన మంచి విషయాలను తెలుసుకోవచ్చును. చదువుకోనంతమాత్రాన—నిరక్షరాస్యులైన వృద్ధులను తక్కువగా చూడకూడదు.

పోతే — విద్యావృద్ధులున్నారు. వారు వయస్సులో చిన్న అయినా విద్యలో గొప్పవారు. వారు ఎక్కడనుండినా—దేశ, విదేశాల భేదం లేకుండా—వయోవృద్ధులవల్ల కూడా మన్నన పొందుతారు. వయోవృద్ధులకుండే గౌరవంకంటె విద్యావృద్ధులకు ఉండే గౌరవం అధికం.

ఇక మిగిలినవారు జ్ఞానవృద్ధులు. వీరికిన్ని వయస్సుతో నిమిత్తం లేదు. అందరికంటెనూ వీరు గొప్పవారు. ధనవృద్ధులకు కీర్తి వచ్చిందంటే—వారి త్యాగం వల్లనే! వారికి ఇతరములతో సంబంధం లేదు. వయోవృద్ధులకుండేది లోకానుభవం మాత్రమే! ధర్మవృద్ధులకు తమ ఆచరణమే ప్రధానం. విద్యా, జ్ఞానాల ప్రసక్తి అక్కరలేదు. విద్యావృద్ధులున్నారంటే—వారికి విద్య బాగా వచ్చి ఉండవచ్చును. కాని, జ్ఞానం లేకపోవచ్చు. చదువుకున్న మూర్ఖులు ఎందరో ఉంటారు.

అయినా ఇవన్నీ లోకానికి సంబంధించినవి! పరమాత్మను గురించినజ్ఞానమే జ్ఞానమనీ, ఆ జ్ఞానం సమగ్రంగా ఉన్నవారును జ్ఞానవృద్ధులే వృద్ధులందరిలోనూ ఉత్తములని విజ్ఞుల అభిప్రాయం. ఈ విషయాన్నే—

> 'ధనవృద్ధా వయో వృద్ధాః
> విద్యావృద్ధాస్తథైవ చ
> తే సర్వే జ్ఞాన వృద్ధస్య
> కింకరాః శిష్యకింకరాః'

అనే శ్లోకం స్పష్టపరుస్తున్నది.

'లోకంలో ధనవృద్ధులూ, వయోవృద్ధులూ, విద్యావృద్ధులూ — ఇలాటి వృద్ధులు ఉన్నారు. వారందరూ జ్ఞానవృద్ధులకు సేవకులు! వారికే కాదు. వారి శిష్యులకుకూడా సేవకులు!' అని దీని అర్థం. అంటే వారందరికంటే జ్ఞానవృద్ధులే గొప్పవారని అభిప్రాయం.

కోరిక

నందం రామారావు
గుంటి పుండరీకాక్షయ్య



ఒక కథ జరగాలంటే ఏదో ఒక సంఘటన జరగాలి.

సంఘటన జరగాలంటే పాత్రలు కావాలి. ఈ కథలో ప్రధాన పాత్రలు రెండు—

సుందరి బంతిపువ్వులా వుంటుంది, దీపంలా వుంటుంది.

గులాబీల పరిమళంలా వుంటుంది. తాజాగా వుంటుంది.

అందంగా వుంటుంది. మనసు అంత కంటే అందం వుంటుంది.

ఈ బంతి పువ్వుకీ, వెన్నెల రేఖకూ మెచ్చిన భర్త చలపతి.

చలపతి బక్కపలచగా వుంటాడు. పొరుగా వుంటాడు. సుందరంటే అమితమైన ప్రేమ. ఆ ప్రేమకోసం అతను చాలావమ్ము చేశాడు.

అడుగో చలపతి గదిలో చదువుకుంటున్నాడు.

ఆ గదిలోకి మల్లెల వాసనతో సుందరి వయ్యారంగా వొచ్చింది. వొచ్చి—

'నా మాట కొంచెం వింటారా!' అన్నది.

చలపతి పేజీ తిప్పేడుగానీ మాట్లాడలేదు.

'ఏవండోయ్! మిమ్మల్నేనండీ బాబూ!'

'నాకేం చెవుడు కాదు!'

'మరి మాట్లాడరేం?'

'నోరు పెద్దదని' పుస్తకం మూస్తూ అన్నాడు.

'ఊహు' అన్నదేగాని, సుందరికి ఎలా చెప్పాలో తెలీలేదు. భర్త ముఖంలోకి చూస్తుండి పోయింది.

'మాట్లాడు ఫ్రెండ్! ఏవిటలాచూస్తావ్. బోనెక్కిన సాక్షిలా.'

'మరి...నేను...'

'అమ్మవు కాబోతున్నావా?'

'ఛా. అదేం కాదు'

'మరేంకాదు!'

'మీరనుకునేదేం కాదు'

'పర్లా చెప్పు ప్రాణేశ్వరీ'

'మీరేం అనుకోరుగా'

'ఎవరనుకున్నా అనుకోకపోయినా నేనేం అనుకోను. సరేనా?'

సుందరి సిగ్గుపడిపోయి తలొంచుకుని—!

'ఊ కు...'

'చంద్రమండలానికి టిక్కెట్ కొనమంటావా! వివిధరత్నాలతో పొదిగిన హారాన్ని నీ మెడలో అలంకరించమంటావా? పదంతస్తుల మేడకట్టించి, ఆ మేడ చుట్టూ నందనవనాన్ని మరపించే వుద్యానవనాన్ని పెంచి, ఆ మేడలో కాపురం పెడదామంటావా?' చలపతి నవ్వుతూ సుందరి చుబుకాన్ని పైకెత్తి అన్నాడు.

'నాకేం అంత కోర్కెల్లేవు. వున్నదల్లా ఒకే ఒక కోరిక.'

'ఏవిటో?'

'మంచి అందమైన చీర కొనుక్కోవాలనుందండి!'

'ప్స్! ఈ మాత్రానికి ఇంత బిల్డప్ వేస్తావ్? తప్పకుండా కొందాం'

చలపతి అన్నాడేగానీ ఆ చీర కొనాలంటే అంతడబ్బు అతన్దగ్గర లేదు! వుండదు కూడను!

'ఆ చీర ఎక్కడ చూశావ్! ఎంతట?'

'మనెదురింటిపిల్ల కట్టుకుంటే చూశానండి. ఆ చీరంటే నాకెంతో యిష్టం. ఎంచక్కా చందనంరంగులో తెల్లజరీపూలు మెరిసిపోతూ చాలా చాలా బావుందండి. మీకిష్టమైతే కొనుకుందాం.'

'అంత బావుందా!'

'చాలా బావుందండి.' ఆమె కట్టుకున్న చీర మీకూ చూపిస్తా నోరోజు'

'అమ్మడూ! నీకు నచ్చితే నాకూ నచ్చినట్టే. నీ కిష్టమైన నిన్నలరించిన ఆ చీరను తప్పకుండా కొందాం. ఓ.కె.?'

అప్పుడు సుందరిముఖంలో గులాబీలు పూశాయి. ఆ గులాబీలను దగ్గరకు తీసుకోవడానికి చలపతి ముందుకు వంగాడు. సుందరి బోల్డు సిగ్గుపడిపోతూ కళ్ళు మూసేసుకుంది.

*   *

సమయం సాయంత్రం. రోడ్డుమీద జనం పనున్నా లేకపోయినా హడావుడిగా చాలా హడావుడిగా పరుగెడుతున్నారు. రిక్షాగంటలూ, కారు హారన్లూ కంగారు పెడుతున్నాయి. ఎటు చూసినా జనం... జనం తోసుకోవడం, ఒకర్నొకరు రాసుకోవడం, సినిమా మైమై పోయింది. అదుల్ట్స్ బండికి ప్రేమ ఉంద

కరంగారు. ఆడపిల్లచుట్టూ తిరిగే కుర్ర వారూ...ఎక్కడచూసినా జనం ... ఒకటే జనం ... బలిసినవాళ్ళూ, బక్కవాళ్ళూ, పన్నవాళ్ళూ, లావెక్కినవాళ్ళూ కార్లలో వెళ్ళేవారూ, సైకిల్ తొక్కేవారూ, నడిచే వారూ—తిరుపతి కొండమీదున్న రద్దీలా ఒకటే సందడి.

సుందరి పెంకుటిల్లు తాలూకు అరుగు మీద నుంచునుంది. ఆమె చలపతికోసం ముచ్చటగా ఎదురు చూస్తోంది. ఆయ నింకా రావడం లేదు! తొందరగావస్తే బావుణ్ణు అనుకుంది.

పెళ్ళయిన ప్రతిభార్యా మొగుడు తొంద రగా రావాలనే కోరుకుంటుంది. ఆ కోరి కలో—గర్వం వుంటుంది. వేడికోలుంటుంది, బిరుసుతనం వుంటుంది. జాలుంటుంది.

చలపతి బయటకు వెడుతుంటే సుంద రిలో గర్వం లేదు. బిరుసుతనం లేదు. జాలుంది. అభ్యర్థనుంది!

ఆయనాఫీసుకు వెళ్ళే ప్రతిరోజూ చిర్న వ్వుతో చొక్కానవరిస్తూ అంటుంది.

'తొందరగా వచ్చేయండి. మీరెళ్ళింతే నాకేం తోచదు. ఎప్పుడూ మీ ఎదుటే కూర్చోవాలనుంటుంది. త్వరగా వస్తే రుగా?'

'ఏమిటో దేవిగారు ఊహిస్తున్నారు. మీ కావాలేమిటి?'

'నాకేం వద్దుగాని. మీరు మట్టుకు ఆఫీసవదలగానే వచ్చేయండి. ఏమండోయ్ మిమ్మల్నే! వచ్చేప్పుడు మల్లెపూలు తీసుకురండి!'

'నేను ఎదుటే వున్నాను. ఎందుకలా బిగ్గరగా అరుస్తావ్!'

'అరవకపోతే మరచిపోతారని. మీ ఆఫీసు లెవరొచ్చినా బిగ్గరగా కేకలేస్తుంటే అప్పుడైనా నా మాట మీ క్కుర్తుంటుందని' పకపకా నవ్వేసింది.

నీ మల్లెపూలకోసం మా ఆఫీసరెవ రినీ తిట్టకపోతే చివరకు నన్ను తిట్టు మంటావ్. అవునా?'

'అయ్యొయ్యో నా ఉద్దేశం అది కాదండి'

'నీ ఉద్దేశం ఏదైనా తొరగా వచ్చే స్తాను. మల్లెపూలు తెస్తాను. నీ తలలో తురుముతాను. ఇంతకూ రాణీగారి స్పెషల్ ఏమిటో?'

'మీ రొచ్చిన తర్వాత చూస్తారుగా!'

'యూనిసిల్క్ గర్ల్!'

సుందరి పమిట చెంగుతో ముఖం తుడుచుకుంది. కళ్ళింతవి చేసుకుని చూస్తోంది. పమిట చెంగుతో ముఖం తుడుచుకున్నంత మాత్రానా, గుమ్మం ముందు నిలబడి చూస్తున్నంతమాత్రానా, కళ్ళు వాచేలా చూసినంతమాత్రానా ఆయ నొస్తాడా? ఆయనున్న ఆఫీసుకు రావడానికి ఆయనేం అమెరికా ప్రెసిడెంటుకాదు. విమానాలున్న కోటీశ్వరుడూకాదు. కనీసం చిన్నకారున్న ఆఫీసరు కూడా కాదు. ఆయనొట్టి గుమాస్తా మనిషి. ఆయన్ను కోసం తప్పుకుని నిరాశచెంది, కళ్ళంట కన్నీళ్ళు పెట్టుకునేవాళ్ళూ మనిషి అంతేత ఆయన కాలేదు!

సుందరిదృష్టి హఠాత్తుగా మారి పోయింది. ఇప్పుడామె కళ్ళముందు భర్త కనిపించడం లేదు! ఎదురింటి అంతస్తుల భవంతి కనిపిస్తోంది. ఆ భవంతి ముందున్న తోట కనిపిస్తోంది. ఆ తోటలోవున్న కారూ, బొమ్మకుక్క—ఇల్లరికం యిచ్చిన అల్లుళ్ళ లెవిగా, హుందాగా నిలబడి వున్నాయి!

అదిగో మెట్లమీదనుంచి దోషాలం లాంటి హాండ్‌బాగ్‌ను వూపుకుంటూ, రాగాలు తీసుకుంటూ నాజూగ్గా దిగుతోంది సునీత. సునీత—మల్లెమొగ్గలా వుంటుంది. వెన్న కాచిన నేతిలా వుంటుంది. గులాబ్‌జామ్‌లా వుంటుంది. చెవులకు సైకిల్ చక్రాల్లాంటి రింగులు వేలాడుతున్నాయి. రెండు జడ లల్లామా ఒక జడలోవున్న ఒకే గులాబీ—బీటే కానిస్టేబుల్ దగ్గరకొచ్చి కన్ను గీటిన సుందరాంగిలా వుంది.

ఆమెకారు దగ్గరకొచ్చి హుందాగా నుంచుంది. సెంటువాసనతో గుబాళిస్తున్న కర్చీఫ్‌తో సున్నితంగా ముఖం తుడుచు కుంది. ఎవరికోసమో ఎదురు చూస్తున్న ట్టుగా నుంచునుంది.

పడమటి ఆకాశం కొన్నివందల ఇళ్ళు మండుతున్నట్టుగా వుంది. సూర్యగోళం—ఈస్ట్‌మన్ కలర్ పిక్చర్‌లో రాక్షసుడు కక్కుకున్న రక్తంలా వుంది. లేతెండ—చెట్లమీదా, డాబాలమీదా, పూరి గుడిసెల మీదా, కార్ల మీదా, మనుషులమీదా పడుతుంది. కొన్ని కాంతి కిరణాలు సునీత శరీరంమీదా, ఆమె కట్టుకున్న [illegible] ప్రకాశిస్తున్నాయి. ఆమె కట్టుకున్న చీర గొప్ప ఖరీదు గలది. ఆ చీరనిండా వెండిజరీతో వేసిన పువ్వులున్నాయి. చీరకు లైటాకు పచ్చ బోర్డరుంది. అటువంటి చీరలను సామాన్యులు కట్టలేకపోయినా, కలలో ఇంతకంటే ఎక్కువ ఖరీదుగలవే కట్టగలరు! అకలలు ఇష్టమైనవి వస్తుంటాయి గనుక ఇబ్బందుండదు!

ఈ అందమైన చీరనే [illegible] అరుగుమీద నుంచున్న సుందరి చూసింది. సుందరి మనసు చుట్టూ సునీత కట్టుకున్న చీర శింగారించుకుంది. ఆ చీర సుందరికి చాలా ఇష్టం.

ఇష్టమనే అభిరుచిలో చాలా తేడా లున్నాయి. కొందరికి ఇష్టమంటే — ఆ ఇష్టమనే దాన్ని చూస్తే చాలు సంతృప్తి! మరికొందరు తాత్కాలికంగా ఆ ఇష్టాన్ని పొందుతారు. ఆ తర్వాత దిగులు కలుగుతుంది. మరికొందరిలో అలా కాదు! ఆ ఇష్టాన్ని సొంతం చేసుకోవడం తోనే ఆనందపడతారు.

సుందరి చిన్నప్పట్నుంచి చీర కొనుక్కో వాలని [illegible] అనుకుంది. అనుకున్నది అనుకోవడంగానే వుండిపోయింది. కట్టుకోలేక పోయింది!

పెళ్ళికాని రోజుల్లో ఆ చీరను కట్టు కుంటానంటే ఇంట్లో తిట్టేవాళ్ళు— నీ కన్నుడే చీరలెందుకూ? అని.

పెళ్ళికాని పిల్లలు చీరలు కట్టకూడ లేదా! అనుకుంది. ఆ మాటని అమ్మ దగ్గర అనలేకపోయింది. ఆ రోజున ఆమె కళ్ళలో కన్నీళ్ళు నిలిచాయి!

పెళ్ళినాడయినా కొనుక్కుందామని ముచ్చటపడింది.

మొగుడు దగ్గర ముచ్చట తీరిందిగాని చీర ముచ్చట తీరలేదు! ఆమె కోర్కెను ఆలకించినవారు లేరు! ఆ చీరను కొనవ్వం దుకు పెళ్ళినాటికి స్ట్రైక్‌చేద్దామనుకుంది. అమ్మా, నాన్నా, అన్నయ్యా, అక్కయ్యా అందర్నీ శపించేసింది. శపించినా చీర ఆమె దగ్గరకు రాలేదు!

సుందరి మళ్ళీ ఎదురింటి భవంతికేసి చూసింది.

లేతెండలో ఆ చీర ఇంకా ప్రకాశిస్తోంది. ఆ చీరలో సునీత అత్యద్భుతమైన సౌందర్య

'ఈవేళా వెలిగిపోతారేది?'— ఆ చీర కట్టుకున్నందువల్లనే సునీత అందంగా కనిపిస్తోంది. అదే చీరను తను కట్టుకుంటే— సిగ్గుపడిపోయింది.

చీర మడతలు నలిగిపోతాయేమోనంత సునిశితంగా కార్లో కూర్చుంది సునీత. ఆమె కళ్ళకు చలువ కళ్ళజోడుంది. చూస్తుండగానే కారు కదిలి గేటు దాటిపోయింది.

సుందరి నిట్టూర్చింది.

'రెండు నిముషాల్లో ఆ భవంతిలోనుంచి మల్లికొచ్చింది. మల్లిక ఆ ఇంటి పనిమనిషి. ఆ పనిమనిషికి సుందరంటే చాలా ఇష్టం.

'అవునమ్మగారూ! ఇలా కూర్చున్నారేంటి?' అన్నది మల్లిక. సుందరికి ఎక్కడలేని సంతోషం కలిగింది మల్లికను చూడగానే. సునీత కట్టుకున్న చీర ఖరీదు అడిగి తెలుసుకోవచ్చును.

'మీ అమ్మగారు ఎక్కడికి వెళ్ళేది! అన్నది సుందరి.

'గొప్పగొప్పోళ్ళందరూ ఈ సమయంలో ఎక్కడకెడతారమ్మగారూ! క్లబ్బుకి. సునీతమ్మగారి కేవిటండీ? డబ్బూ, నగలూ, చీరలూ, కారూ అన్నీ వున్నాయ్. మొగుడే లేడు!

'ఇవన్నీ ఎందుగ్గానీ ఒకటడుగుతా చెప్పవే? ఇవేళ మీ అమ్మగారు కట్టుకున్న చీర ఖరీదు ఎంతుంటుందే?'

మల్లిక ఫకాల్ని నవ్వింది. నవ్వి—

'మీ కెందుకండీ అటువంటి చీరలు అందం తక్కువోళ్ళగ్గానీ. మీరు దీపంలా వుంటారు. అదేవిటండీ అలా నవ్వుకుంటున్నారు. చలపతిబాబుగారికోసమా చూస్తున్నారు?'

'అదికాదే ఆ చీర బావుంటే అడిగాను.'

'వాళ్ళ నాన్న కాశ్మీర్‌నుంచి తీసుకొచ్చారటండి. నాలుగొందల నలభై రూపాయలట. ఆ చీరంటే సునీతమ్మగారికి చాలా ఇష్టమండి. గొప్పగొప్పోళ్ళింటికీ, పార్టీలకూ వెళ్ళేటప్పుడే ఆ చీర కడుతుంది. అదిగో చలపతిగారొస్తున్నారండి. వెడతానమ్మగారూ.' మల్లి గబగబా వెళ్ళిపోయింది.

'ఏం శ్రీమతీ తీరుబడిగా వుంటున్నావ్. నాకోసమేనా?'

కోరిక

'మీకోసమేంకాదు. మీరేం అలా పులకలాట పడనక్కర్లా!'

'మరెందుకు వుంటున్నట్టో'

'నిజం చెప్పమంటారా?'

'అబద్ధాలుకూడా నేర్చుకుంటున్నావా!'

'అయితే వినండి. మీకు లోగడ చీర గురించి చెప్పామకదూ!'

'అవును. ఆడవాళ్ళు చీరలూ, నగలు గురించేగా చెప్పేది?'

'ఊ. మీ మగమహారాజులు తక్కువ తిన్నారా?'

'తక్కువ తిన్నవాళంతా పెళ్ళాంచేతులో కీలుబొమ్మేగా.'

'చాల్లేండి. ఇలా అయితే అసలు చెప్పనే చెప్పను.'

'అయితే నీ యిష్టం.' చలపతి కోపం కళ్ళబోస్తాడు.

సుందరి అతని కెదురుగా గుమ్మం దగ్గర నిలని—

'పేరు చెప్పండి' అన్నది.

'సుందరనే గులాబీకి తుమ్మెదను.'

'గులాబీ కేంకావాలో తెలుసా?'

'తుమ్మెద కావాలి. అంతేగా?'

'ఇప్పుడదేంకాదు. చీర కావాలి'

'ఇప్పుడందుకా ఆవరు నుంచునుండి బావుంది. లోపలకు దయచేయండి.' చలపతి నవ్వుతూ ఆమె చేతులు పట్టుకున్నాడు.

'అయ్యో ఇదేవిటండీ.........'

ఆ రాత్రి భోజనంచేసింతర్వాత సుందరి వంటిల్లు సర్ది గదిలోకొచ్చింది. చలపతి పడుకుని నవల చదువుకుంటున్నాడు

'ఈ నవల ఇంకెన్నిరోజులు చదువుతే పూర్తవుతుంది?' అన్నది.

'మీ రచయిత్రి రాసిందాయే అప్పుడే పూర్తవుతుందా?' అన్నాడు నవ్వుతూ.

'అయితే లైటార్పేస్తున్నాను,' అంటూ స్విచ్ తీసేసింది.

ఇప్పుడా గదిలో అస్పష్టంగా వెలుగుంది. కిటికీలోంచి వెన్నెల పడుతోంది. చల్లని గాలి. సుందరినీడ పొడవుగా గోడమీదపడి కదుల్తోంది.

చలపతి పుస్తకం మూసేసి దిండు కింద పెట్టాడు. సుందరి అతనిప్రక్కన కూర్చుని అన్నది—

'ఇవేళ ఆలస్యం చేశారేం?'

'అనుకోకుండా ఆఫీసులో పనెక్కువైంది. ఎంత తొందరగా రావాలనుకున్నా వీలు కాలేదు నీకు మల్లెపూలుకూడా తీసుకురాలేక పోయాను.'

'మల్లెపూవులాటి మనసు మీకుంది. నాకదే చాలు.'

'చీర కొనుక్కోవాలని ముచ్చటపడ్డావ్ ఖరీదెంతో తెలుసుకున్నావా?'

సుందరి మాట్లాడలేదు. భర్త తలో వెంట్రుకలు చిందరవందర చేస్తూ వూరుకుంది.

'మాట్లాడవే?'

'అసలీ జీవితంలో కొనగలమా నేను?' అన్నది నవ్వి.

'అంత ఖరీదా!'

'నాలుగొందల నలభై రూపాయలట.'

'ఇంతేగదా! నాకొచ్చే రెండునెల్ల జీతం. నీ కిష్టమైన ఆ చీరను మనం తప్పకుండా కొనవలసిందే.'

'ఎలా!'

'రేపటినుంచి ఇద్దరం ఇంకా ఎక్కువ కష్టపడదాం. నాలుగొందలు సంపాదించడం పెద్ద కష్టమేంగాదు. అంచేత, సుందరిదేవిగారూ! మీరుకూడా నాతో భాగం పంచుకోవాలి. ఓ. కె.'

'యస్. యువర్ ఆనర్.'

'నాకొచ్చే రెండువందల రూపాయల జీతం ఇంటి అద్దె, ఇంటి ఖర్చూ - నా ఖర్చూ మొత్తం బొటా బొటీగా సరిపోతుంది గనుక, ఆఫీసైన తర్వాత నేను ఇంకోపని చూసుకుంటాను. తమరేమో ఇంటిదగ్గర చదువుకుంటూ కూర్చోక ఆదాయం వచ్చే కుటీర పరిశ్రమ లాటిది చేస్తారు. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్టేనా!'

అప్పుడు సుందరి కళ్ళల్లో, ముఖంలో కోటికాంతులు చోటు చేసుకున్నాయి. భర్త గుండెలమీద చేతితో సున్నితంగా నిమురుతూ—

నేను అదృష్టవంతురాలను!' అన్నది.

* * *

నీతిగా, నిజాయితీగా డబ్బు సంపాదించడానికి ఈ లోకంలో చాలా మార్గాలున్నాయి.

ఈ కథలో చలపతి, సుందరి డబ్బెలా సంపాదించిందీ నేను రాయడంలేదు. రాసి పేజీలు పెంచడం నా కిష్టం లేదు. వాళ్లు కావాలనుకున్న డబ్బు సంపాదించారు.

*   *   *

ఆ వేళ సుందరి మనసు మనసులో లేదు.

కట్టబోయే చీరమీదుంది.

ఎన్ని సంవత్సరాల కోరిక ఫలించబోతోంది?

తలచుకుంటుంటే ఆశ్చర్యంగా వుంది. ఆశ్చర్యంగా వుండదు మరి. వుంటుంది.

చందనం రంగు చీర. చీరనిండా వెండి పువ్వులు. అందమైన పచ్చ బోర్డరు. మెత్తని సిల్కుచీర. జారిపోయే సిల్కు చీర. కట్టుకుంటే అందం పెరిగిపోయే ఖరీదైన సిల్కుచీర. హుందాను పెంచే సిల్కుచీర.

సాయంత్రం ఆరు గంటలు కావస్తోంది. సుందరి అరుగుమీద నుంచుని భర్తకోసం ఎదురుచూస్తోంది. ఇంకొన్నేపట్లో తను కోరుకున్న చీర వచ్చేస్తుంది. అబ్బా! ఈయనింకా రాడేమిటి? ఇప్పుడామె ఆరాటం—కొత్తగా పెళ్లయి గదిలో కెళ్ళబోతున్న పెళ్లికూతురులా వుంది.

ఎదురింటి భవంతిలో సునీత కనిపించడం లేదు. ఆమె కారూ లేదు! ఏ పార్టీకో వెళ్లుంటుంది. గొలుసుతో కట్టబడిన పులిలాంటి కుక్క వల్మందు తిన్న దానిలా ముడుచుకు పడుకుంది. ఇప్పుడా భవంతిమీద పూర్తిగా వెలుగూ చీకటీకాని సంధ్య చీకట్లు ఆవరించుకుంటున్నాయి.

చలపతి ఇంకా రాలేదు. సుందరి చూస్తూనే వున్నది అతని కోసం. అరుగో ఆయన కనిపిస్తున్నారు. వస్తున్నారు. చేతిలో పాకెట్‌కూడా వుంది. వాచ్చేశారు.

'ఇంత ఆలస్యం చేశారేమండి?'

'అంత ఖరీదయిన చీరకు ఆలస్యం కాకుండా ఎలా? పద పద — తొందరగా భోజనం చేద్దాం!' అన్నాడు చలపతి హుషారుగా.

ఇద్దరూ లోపలికొచ్చారు. చలపతి కుర్చీలో కూర్చున్నాడు. సుందరి అతని ప్రక్కనే నుంచుని పాకెట్ విప్పబోయింది. చలపతి ఆమెను వారిస్తూ—

'ఈ పాకెట్ విప్పబోయే ముందు నీకో ముఖ్యమైన విషయం చెప్పాలి. నీకు చెప్పకుండానే చేసేశాను.'

'ఏమిటో?'

'ఇది నువ్వు కోరుకున్న చీర కాదు. అవును సుందరీ! ఎందుకూ ఆశ్చర్యపోతావ్? కూర్చో చెబుతా!'

*   *   *

చలపతికి వేళ ఆనందంగా వుంది.

అతను లాటరీలో లక్షలు సంపాదించలేదు.

కొన్ని లక్షలకు వారసుడూ కాలేదు!

అతను నాలుగొందల అరవై రూపాయలకు అధికారి. నాలుగు నెల్ల శ్రమ ఫలితం. ఆ ప్పుడతని జేబులో అవి భద్రంగా వున్నాయి. ఇంకొన్నేపట్లో వ్యాపారి ఐరన్‌సేఫ్‌లో ఒక మూలగా పడుంటాయి.

అతనిప్పుడు భార్య కోరిక తీర్చబోతున్నాడు.

అందమైన, ఖరీదైన గొప్పవాళ్లు కొనగల చీరను కొనబోతున్నాడు. ఆ చీరలో సుందరి—కారం జీడిపప్పులా వుంటోంది. జున్ను ముక్కలా వుంటుంది!

చలపతి మళ్లీ జేబు తడువుకున్నాడొకసారి. నిండుగా వుంది జేబు. గబగబా నడుస్తున్నాడు.

'ఒరేయ్ చలపతీ!'

అతని కెదురుగా శంకరం వున్నాడు. శంకరం యాపిల్‌పండులా లేడు! గడ్డం పెరిగి, కళ్లు లోతుకుపోయి, ముఖం పీక్కుపోయి నిద్ర లేని వాడిలా వున్నాడు. నడుం విరిగిన చెట్టులా వున్నాడు.

'నువ్వటా శంకరం! రారా కాఫీ తాగుదాం.'

'ఇప్పుడు కాఫీ తాగలేనురా.'

'అదేం?'

'అదంతేరా, చలపతీ! నువ్వు నాకు సహాయం చెయ్యాలిరా.'

'చెప్పరా!'

'నా భార్య హాస్పిటల్లో వుంది. ప్రొద్దుటినుంచీ స్పృహ లేదు. నెలలు నిండాయి. డాక్టరు ఆపరేషన్ చెయ్యాలంటున్నాడు.' శంకరం కళ్లల్లో కన్నీరు తిరిగింది. గొంతు బొంగురుపోయింది. ఆ పైన మాట్లాడలేకపోయాడు. కర్చీఫ్‌తో

ముఖం తుడుచుకున్నాడు.

'పిచ్చిశంకరం! ఈ మాత్రానికే ఇదైపోవాలిరా? ఇటువంటి సమయాల్లో మనిషికి కావలసింది ఏడుపు కాదురా. ధైర్యం. పదపద ముందు కాఫీతాగుదాం' శంకరం చేతిని పట్టుకుని హోటల్‌కు లాక్కెళ్లాడు.

'పొద్దుటనుంచీ అప్పు కోసం తిరుగుతున్నా. నాలాటి పేదవాడికి అప్పెవరిస్తారా? ఇప్పుడు నా బ్రతుక్కి ఖరీదెంతో తెలుసా? రెండు రూపాయలు. జేబులో ఉన్న ఈ రెండు రూపాయలూ ఐపోతే... చావు బతుకుల మధ్య వున్న నా భార్యా, ఐదేళ్ళ పాప, మూడేళ్ల బాబూ, ముసలితల్లి అందరం ఒక్కసారిగానే కట్టకట్టుకుని చచ్చిపోతాం. నిజంరా చలపతీ! సగటు మనిషి ఇంతకంటే ఇంకేమీ చేయలేడు! పేదరికం మనిషిని తినేస్తుందిరా...'

'ఇప్పుడవన్నీ ఎందుకురా. నీ భార్యకొచ్చిన ప్రమాదం ఏమీ వుండదు.'

'చలపతీ! నీదగ్గర డబ్బుండదని నాకు తెలుసు. అయినా అడుగుతున్నా, నువ్వు అప్పిప్పించగలవ్. నాకిప్పించు. వడ్డీతో సహా ఇచ్చుకుంటాను. నాకీ సహాయం చెయ్యిరా. నీ పేరు చెప్పుకుని నా భార్యను బతికించుకుంటాను. నా భార్యా, పిల్లలూ, నేనూ అందరం నీకు ఋణపడుంటాం. నీ పేరు చెప్పుకుని నా ఇంట్లో దీపం వెలిగించుకుంటారా!'

అప్పుడుచలపతి డబ్బిప్పించ లేనన్లేదు! ఒక స్నేహితుడికి సహాయం చేయబోతున్నందుకు సంతోషించాడు. గుండెల నిండా ఆనందం నింపుకుని అన్నాడు.

'నువ్వు నా బెస్ట్ ఫ్రండ్‌వి. చెప్పు ఎంత కావాలి?'

శంకరం ఆశ్చర్యంగా, సుఖంగా అతని ముఖంలోకి చూశాడు.

'అప్పునా! నీక్కావలసిన డబ్బు నా దగ్గరుంది. నేనిస్తాను!

'చలపతీ! నిజమా ఇది!'

'ఒరేయ్ ఫూల్! హాస్యాలాడ్డానికిది సమయమనుకుంటున్నావా? చెప్పు. నీకెంత కావాలి?'

శంకరం మాట్లాడలేక పోయాడు. అతానికిదంతా అయోమయంగా వుంది.

'మాట్లాడరా!'

'నువ్విచ్చే అప్పును వెంటనే తీర్చలేనురా. రెండు నెల్లయినా పడుతుంది'

'హాష్! దీనికా! ఫర్వేదు. వున్నప్పుడే యివ్వు. వో. కె?'

రెండొందలు కావాలిరా. డాక్టర్ ఆపరేషన్ చేసినందుకు నూటపాతిక. ఆపైన మందులు......'

చలపతి జేబులోనుంచి డబ్బుతీసి లెక్కపెట్టి—

'తీసుకో' అంటూ అతని చేతిలోపెట్టి మళ్లా అన్నాడు—

'పదహాస్పిటల్‌కు నేనూ వస్తాను'

అప్పుడు శంకరం కళ్లల్లో కన్నీళ్లు నిలిచాయి. వస్తున్న సంతోషాన్ని దిగమింగుకుంటూ గద్గదికంగా అన్నాడు—

చలపతీ! ఇవేళ నాకు అమృతం పోశావురా. నువ్వుదేవుడివి. నీ మంచి మనసు నాకు దారి చూపించింది. నీ కాలికింద వల్లిలా బతుకుతారా. నీ సహాయం మరచిపోలేను' చలపతి చేతులను ఆప్యాయంగా పట్టుకున్నాడు.

* * *

చాలామంచిపన్జేశారు. కష్టాల్లోవున్న ఒక స్నేహితునికి సహాయం చేశారు. మంచి పని చేయడానికి నాకు చెప్పాలా? మీరు భలేవారండి' అన్నది సుందరి నవ్వుతూ.

'నీముచ్చట తీర్చలేకపోయాను సుందరీ!'

'ముచ్చట ముందా! బ్రతుకు ముందా! తెలిసి సమాధానం చెప్పకపోతే......' పకపకా నవ్వేసింది.

'ఇదేం చెట్టెక్కిన భేతాళుని కథ కాదు.'

'కాదు గనుకనే అంటున్నాను. ఇప్పుడామెకెలా వుందండి?'

'ఫర్వేదన్నాడో డాక్టరు. ఈపాటికి ఆపరేషన్ చేసుండొచ్చు మనలాటి మనుషులకు కష్టాలొస్తే భరించడం ఎంతకష్టమో శంకరాన్ని చూస్తే తెలుస్తుంది. అతని దుఃఖాన్ని చూడలేకపోయాను.

'అవునండి! సమయానికి మన చేతిలో డబ్బుందిగనుక సరిపోయింది. లేకపోతే, పాపం అతని స్థితి ఎలా వుండేదో.'

'నాకిప్పుడు సంతోషంగావుంది సుందరీ, నీ కోరిక తీర్చకుండాచేసనందుకు నువ్వెంత బాధపడి పోతావోనని అనుకున్నాను. సన్నర్థం చేసుకున్నావ్ నాకంతేచాలు.'

'రేపు మీతో హాస్పిటల్‌కు నేనూ వస్తాను. శంకరంగారి భార్యను చూస్తాను.

ఉమ్మంటారా?'

'కాదు డార్లింగ్! నిన్ను రావద్దన్నది దానికిదేం బాల్‌రూమ్ డాన్స్ కాదు. గనుక, రేప్రొద్దునే వెడదాం.'

* * *

అనుకున్న సమయానికి, డబ్బివ్వడానికి అతనేం బ్యాంకర్ కాదు! అంతమాత్రాన చలపతి డబ్బు ఎగ్గొట్టాడనికాదు శంకరం కాస్త ఆలస్యంగా ఇచ్చాడంతే!.

'ఒరేయ్ చలపతీ! నీ చేతిమహిమ గొప్పదిరా. నా భార్య బతికి కులాసాగా వుంది. పుట్టినబాబు బొద్దుగా, ఎర్రగా ముద్దొస్తున్నాడ్రా. నువ్వు చేసిన ఈ సహాయానికి మేమేం నీకివ్వలేకపోయినా బాబుకు నీ పేరు పెట్టుకున్నాం.'

'ఏమిట్రా ఇలా మాట్లాడుతున్నావ్? నా పేరు పెట్టడమేమిటి?'

శంకరం నవ్వి అన్నాడు—

'కష్టాల్లో ఆదుకున్న నీపేరు పెట్టుకోక ఆ దేవుడిపేరు పెట్టుకోమంటావా!'

చలపతి ఇంటికొచ్చేసరికి సుందరి కిటికీలో కూర్చుని మేజోళ్ళల్లుకుంటోంది.

'దేవిగారికో శుభవార్త!'

సుందరి తలెత్తి నవ్వుతూ—

'నాకు శుభవార్తలతే మీక్కాదు గనుకనా?' అన్నది.

'చూడు!' అంటూ జేబులోంచి డబ్బు తీశాడు.

'ఈ డబ్బెక్కడదండీ?'

'శంకరం మన బాకీ ఇచ్చేశాడు. గనుక, రేప్రొద్దున మహారాజశ్రీ ఈ చలపతిగారు రాణీగారికిష్టమైన ఆ చీరను తీసుకొస్తారు. ఆ చీరలో రాణిగా ఎలావుంటారో తెలుసా?'

'ఆ చీర నాకొద్దండి'

'ఆలస్యమైందని కోపమా డియర్?'

అప్పుడు సుందరి గంభీరంగా ఐపోయి దృఢమైన స్వరంతో అన్నది—

'అంత ఖరీదైన చీర నాకొద్దు. అంత డబ్బుపెట్టి కొనగల తాహతు మనకులేదు'

'ఇప్పుడు డబ్బుందిగా'

'అగరాగే వుండనివ్వండి. అవసరంలో ఉపయోగపడుతుంది. ఈ డబ్బే లేకపోతే ఆనాడు శంకరంగారికి సహాయం చేయగలిగేవారా? ఆ చీర లేకపోతే మనకొచ్చే నష్టం ఏంలేదు'

'వీల్లేదు. కొనవలసిందే, నీ ముచ్చట తీరే సమయానికి నువ్విలా అడ్డుపడటం బావుండలేదు.'

'అవునండి. ఈ డబ్బువల్ల మనకు చాలా ఉపయోగముంది. ఒకవేళ చీర కొన్నా ఏం సుఖం చెప్పండి. ఆ చీరను చెక్కపెట్టెలో పెట్టుకోలేక నానాయాతన పడాలి. ఏ చిమ్మటలో, బొద్దింకలో తినేస్తాయనుకోండి. అప్పుడా చీర విలువ ఎంతుంటుం దంటారు!

'సుందరీ!'

'మీకు దణ్ణం పెడతాను. నామాట వినండి. ఇంకో నాలుగునెలల్లో శంకరంగారికొచ్చిన అవసరమే మనకు రాదనే నమ్మకం ఏవిటి? అటువంటి స్థితేవొచ్చి నేను హాస్పిటల్లో జాయినయితే-మందులు కొనడానికి డబ్బులేక, ఎవరినీ అప్పడగలేక, దిక్కు తోచక రోడ్లంట తిరుగుతారా? అటువంటి స్థితి ఎందుకు తెచ్చుకోవాలి?'

ఆమె కంఠం చలిలా వణికింది. కనుకొలుకుల్లో కన్నీళ్లు నిలిచాయి.

చలపతి భార్యకేసి ఆశ్చర్యంగా చూస్తూండిపోయాడు.

'ఏమిటండీ అలా అయిపోయారు? ఆ డబ్బు తీసుకెళ్ళి పెట్టెలో పెట్టండి. ఆ తర్వాత తీరుబడిగా నా కళ్లల్లోకి చూద్దురుగాని'

చలపతి లోపలకెళ్ళాడు.

సుందరి కిటికీ దగ్గరకొచ్చి బయటకి చూసింది.

ఎదురింటి భవంతి కనిపిస్తోంది.

ఆ భవంతి లోపల నుంచి సునీత వస్తోంది. ఆమె నీటుగా ముస్తాబయింది గొప్పదయిన ఖరీదయిన చందనం రంగు చీరెతో మెరసిపోతోంది. కొత్తరకం హేండ్ బాగ్ నూపుకుంటూ వయ్యారంగా హంసలానడుస్తోంది. బహుశా, ఏడిన్నర్‌కో వెడుతూ వుంటుంది.

సునీత గేటులో కొచ్చింది. అక్కడామె కోసం కారు సిద్ధంగా వుంది. డ్రైవర్ వినయంగా నుంచున్నాడు సునీత చీర మీద లేతెండ కిరణాలు పడి ఆ చీర ధగధగా ప్రకాశిస్తోంది. గాలికి పమిట చెంగు ఆడుకుంటోంది.

సుందరి కిటికీలోంచి ఇదంతా చూసింది. కారులో కెక్కుతున్న సునీతనూ మెరిసిపోతున్న ఆమె చీరనూ చూసి సుందరి నవ్వుకుంది! ●

డాక్టర్ కబుర్లు

అతిమూత్ర వ్యాధి కల వారికి సహాయం

మీకు తెలిసిన వారికెవరికయినా డయాబిటిస్ లేక అతిమూత్రవ్యాధి ఉందనుకోండి, వారికి ఇన్సులిన్ తీసుకునే అలవాటు ఉందనుకోండి, ఒకసారి ఎప్పుడో ఈ మందు మోతాదు మించి తీసుకొనటం వల్ల విపరీతమయిన లక్షణాలు ఏవయినా కనిపించాయనుకోండి— అప్పుడు మీరు ఏమి చెయ్యాలి?—

అసలు ఈ లక్షణాలు ఎటువంటివి? ఇన్సులిన్ ఎక్కువ పుచ్చుకుంటే వచ్చేవి— అకస్మాత్తుగా జబ్బు చేసినట్లు అనిపించటం, బలహీనంగా అయి పోవటం, పాలిపోవటం, చర్మం తడిపడటం లేదా చెమటలు పట్టటం ఇవికాక నాడివేగం పెరుగుతుంది. కంటిపాపలు పెద్దవి అవుతాయి. చేతులూ, కాళ్లూ కొట్టు



కొనటం కూడా జరగవచ్చు.

మనిషికి స్పృహ ఉంటె వెంటనే మిఠాయి బిళ్ళ, పంచదార, పళ్లరసం ఇటువంటి తియ్యటి వస్తువుని దేనినయినా తినిపించాలి. ఈ సంగతి ఎందరో అతిమూత్ర వ్యాధిగ్రస్తులకి తెలుసు కాబట్టి వారి జేబుల్లో తీపి వస్తువు ఏదో ఉంటుంది. దానిని వెలికితీసి తినిపించవచ్చు. జేబులో లేకపోతే చేతిసంచీలలో చూడవచ్చు!]

తెలివితప్పిపోతే డాక్టరుని పిలవటం మంచిది. ఇటువంటప్పుడు తాగటానికి ఏదీ ఇవ్వరాదు— ఎందుకంటే, పొలమారి శ్వాస చెడిపోవచ్చు.

కొందరు పంటికీ, బుగ్గకీ మధ్యభాగంలో చక్కెర కొంత పెడతారు, లేదా కొన్ని చుక్కల చక్కెర కలిపిన నీళ్ళని అదే భాగంలో పోస్తారు. ఈ చర్యలవల్ల చైతన్యం తిరిగిరావచ్చు. రాకపోతే డాక్టరు కొన్ని స్పెషల్ మందులు ఇవ్వవలసి ఉంటుంది.

[హెచ్. ఎల్. హెర్షెన్‌సాన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వనితాలోకం వ్యాసరచన పోటీ!

'కుటుంబ నియంత్రణ ఉద్యమం ఎలా సాగుతోంది?'

మొదటి బహుమతి రు. 250
రెండవ బహుమతి రు. 200
మూడవ బహుమతి రు. 150

ముగింపు తేదీ 30—1—1971

భూగోళంమీద మానవజాతి సంఖ్య ఇప్పుడు పెరుగుతున్నట్లు పెరిగితే త్వరలోనే ఒకరినొకరు తినవలసి వచ్చేటంత భయంకర పరిస్థితి ఏర్పడగలదని నిపుణులు హెచ్చరిస్తున్నారు!

భారతప్రభుత్వం, దేశంలో ఎందరో ప్రముఖులు ఈ హెచ్చరింపుని పాటిస్తున్నారు. పెద్ద పెట్టున 'కుటుంబనియంత్రణ' పద్ధతులద్వారా జనాభా పెరుగుదలని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నారు. 'పరిమిత కుటుంబం' ఉద్యమం మనదేశంలో కొంతకాలంగా సాగుతోంది.

* ఇది ఎంత బాగా సాగుతోంది?
* మన ప్రజలలో అధిక సంఖ్యాకులు కుటుంబ నియంత్రణ సిద్ధాంతాన్ని స్వీకరిస్తున్నారా?
* కుటుంబ నియంత్రణకోసం ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతులు ప్రజలకి నచ్చుతున్నాయా?
* కుటుంబ నియంత్రణ ప్రచారం ఎలాగ ఉంటోంది?
* కొందరన్నట్లు కుటుంబనియంత్రణ ఉద్యమం పద్ధతులు స్వైర[illegible]కి తోడ్పడుతున్నాయా ?
* కుటుంబనియంత్రణ ఉద్యమాన్ని మరింత విజయవంతం చెయ్యటానికి అవసరమయిన విధానాలు ఏమిటి?

ఈ ప్రశ్నలకి సమాధానాలు ప్రపంచానికంతటికీ ముఖ్యమయినవే; అతిబీద దేశమయిన భారతదేశానికి మరింత ముఖ్యమయినవి! భారతదేశం వనితాలోకం వాటిని పరిశీలించాలి!

తగిన సమాధానాలు సూచించాలి!

ఈ వీలు కల్పించటానికే ఆంధ్రసచిత్ర వారపత్రిక వనితాలోకానికి వ్యాసరచన పోటీ ఒకటి ఏర్పాటు చేస్తున్నాము.
వనితాలోకం ఈ పోటీలో పాల్గొని దానిని విజయవంతం చెయ్యగలదని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. ఈ వ్యాస రచన పోటీ వనితలకే పరిమితము. పురుషులు ఇందులో పాల్గొనరాదు.
2. వ్యాసాలు రెండు అరఠావు పేజీలని మించరాదు. [ఒక అరఠావు అంటే రెండు ఎక్సెర్‌సైజు నోటుబుక్కు పేజీకి రెండింతలు.]
3. కాగితానికి సిరాతో ఒకవయిపు మాత్రమే రాయాలి.
4. వ్రాత ప్రతిమీద వనితాలోకం వ్యాసరచన పోటీకి అని స్పష్టంగారాసి ఉండాలి. రచయిత్రి పేరు, పూర్తి చిరునామా ఉండాలి.
5. కవరుమీద వనితాలోకం వ్యాసరచన పోటీ అని స్పష్టంగా రాసి ఉండాలి. పోటీవ్యాసాలని సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7 తంబుచెట్టివీధి, మదరాసు 1 కి పంపాలిగాని వ్యక్తుల పేర పంపరాదు.
6. వ్రాతప్రతులు ఎట్టి పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు.
7. పోటీలో తుది నిర్ణయం ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుప బడవు.
8. రచనలు స్వంతమయి ఉండాలి; అనుకరణలూ, అనువాదాలూ పంపరాదు.
9. ముగింపు తేదీ 30—1—1971.
10. వ్యాసరచన పోటీ ఫలితాలు 26—3—71 తేదీ ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము.



'దసరా బుల్లోడు'లో పద్మనాభం, నాగేశ్వరరావు

చిత్రసమీక్ష :

గ్రామీణ వాతావరణంలో గ్లామరస్‌గా చిత్రీకరించిన రంగుల చిత్రం

దసరా బుల్లోడు

మంచికథలు, సాధనసామగ్రి వుండాలే గాని ప్రపంచస్థాయి చిత్రాలు తీయగల దర్శకులు మనకూ వున్నారని జగపతి ఆర్ట్ పిక్చర్స్‌వారి దసరాబుల్లోడు చిత్రం చూసిన తర్వాత అనిపిస్తుంది.

కథ ఇద్దరమ్మాయిలూ ఒకబ్బాయి కథే అయినా—దానికి నిండయిన తెలుగు వాతావరణం కల్పించి—ప్రకృతి సౌందర్యంతోపాటు నటీనటుల అందచందాల 'పింగిళ్ళ' విరిగిన కెమెరాతో చిత్రీకరించి—సొగసైన లొకేషన్సులో మంచి—పైగా రంగులదిమి—భారీ తారాగణంతో నిర్మించి—ఈ చిత్రంమీద ప్రేక్షకులకు మోజు పెంచిన జగపతి నిర్మాతలు బహుధా ప్రశంసనీయులు.

దర్శకత్వం, కెమెరావర్క్, నటీనటుల సామర్థ్యం, చిత్రీకరణ, సంగీతం—ఏ కోణంలోనుంచి చూసినా ప్రతిభావంతంగా వున్న ఈ చిత్రంతో మొట్టమొదటిసారిగా దర్శకత్వం చేపట్టి అగ్రశ్రేణి దర్శకుల శ్రేణిలో చేరుకున్న వి. బి. రాజేంద్రప్రసాద్ కృషి ఎంతయినా అభినందించ తగ్గది.

వయసుతో సంబంధంలేని హుషారైన నటుడు నాగేశ్వరరావు. చిత్రం చిత్రానికి ఏఎన్నార్‌లో గ్లామరు, ఉత్సాహం ఇనుమడిస్తున్నట్టుగా ఈ చిత్రం చూసిన తర్వాత అనిపిస్తుంది. గోపాలుడులాంటి పాత్రలో అతను మెచ్చుకొనదగిన నటన చూపి తీరవలసిందే. అంత మధురంగానూ నటించారు. వాణిశ్రీలో 'కొత్త' అందాలు కనిపిస్తాయి ఈ చిత్రంలో. ఆమె నటనతోపాటు రంగుల్లో కమ్మని విందుగా కనిపించిన ఆమె అందచందాలు ఒక ప్రత్యేక ఆకర్షణ! అలాగే చంద్రకళ నింతో హృద్యంగమంగా నటించింది. ప్రేమమయిగాను, త్యాగమూర్తిగాను ఆమె అభినయం సంపన్నంగాను ఉన్నతంగాను వున్నందున ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంటుంది. పాత్రకి సానుభూతితో పాటు ఈ చిత్రం ద్వారా ఆమె నటనకి ప్రేక్షకులనుంచి మంచి గుర్తింపు లభిస్తుంది.

బాధ్యతగల అన్నగారి పాత్రలో గుమ్మడి విశిష్టమైన నటన కనబరిచారు. కొంత కొత్తదనమున్న పాత్రలో యస్. వి. రంగారావు అద్వితీయంగా ప్రకాశించారు. సూర్యకాంతం, నాగభూషణం మంచి వినోదాన్ని అందించారు. పద్మనాభం హాస్యం బాగున్నది. అంజలీదేవి, ఛాయాదేవి, ఝాన్సీ, రాధాకుమారి, రావికొండలరావు మొదలైనవారు ఇతర ముఖ్య పాత్రలని పోషించారు.

దసరా ఉత్సవాలతోపాటు చక్కని గ్రామీణ వాతావరణంలో నిర్మించిన దసరాబుల్లోడికి కె. వి. మహదేవన్ సంగీతం విశేషాకర్షణ, సాహిత్యం, సంగీతం పోటాపోటీగా పాటల్ని రసవంతం చేశాయి. అన్నిపాటలూ అందరినీ ఆకర్షిస్తాయి. ఆత్రేయమాటలు చిత్రానికి మరింత ఆకర్షణ కూర్చాయి.

ఎస్. వెంకటరత్నం కెమెరా కొత్తపోకడల్లో నడిచి ఉత్తమస్థాయిలో నిలిచింది.

శతదినోత్సవాలకి పేరొందిన జగపతి బ్యానర్‌మీద విడుదలైన దసరా బుల్లోడు—బ్యానర్ విలువను కాపాడుతూ ఇంతకు మించిన జనాదరణను సంపాదించి పెడతాడని వేరే చెప్పక్కర్లేదు. దర్శకనిర్మాత వి. బి. రాజేంద్రప్రసాద్ మరిన్ని ఉత్తమ చిత్రాలకు దర్శకత్వంకూడా వహించడానికి దసరాబుల్లోడు చేయూత నిస్తాడని ప్రత్యేకించి చెప్పతగ్గ ఈ చిత్రం లక్ష్మీ ఫిలింస్ విడుదల.

—సీతారామ్ ●

"హీరోయిన్ పాత్రలనే ఒప్పుకుంటాను" - విజయలలిత



'రౌడీరాణి' చిత్రం ద్వారా తనకొక ప్రత్యేకస్థానాన్ని యేర్పరచుకున్న విజయలలితను 'కూతురే కోడలు' సెట్లో కలిసాను.

అందరి సహకారమే నా విజయం

ప్ర: రౌడీరాణి' విజయానికి మీరే కారణమంటాను. అవునంటారా?

జ: నేను అంతటి స్వార్థపరురాలినను కున్నారా. నిర్మాతల ధైర్యం, దర్శకుని నైపుణ్యం, కెమెరామెన్ ప్రతిభ, తోటి కళాకారుల సహకారం, ప్రేక్షకుల అభిమానం, నా అదృష్టం కలిసి యీ చిత్రాన్ని విజయవంతం చేసాయనడం వుచితం.

ప్ర: పై చిత్రంలోని మీ నటనను గూర్చి ప్రేక్షకులవద్దనుండి యెలాంటి వుత్తరాలు వచ్చాయి?

జ: రోజూ వంద వుత్తరాలవరకు యింకా వస్తూనేవున్నాయి. ప్రతి వుత్తరం నేనే చదువుతున్నాను. నా నటనాప్రతిభను, నా ధైర్యసాహసాలను మెచ్చుకుంటూ కొందరు, 'అయ్యో పాపం, నీకెంత కష్టం కలిగింది, నీవు యెలా వోర్చుకోగలిగావమ్మా, ఆ దుర్మార్గులను నీ వొక్కదానివి యెంత సాహసంగా యెదిరించావమ్మా' అంటూ మరికొందరు వ్రాస్తున్నారు. ఇకపై చిన్న పాత్రలు వెయ్యకండి అని హెచ్చరిచ్చే వుత్తరాలు వస్తున్నాయి.

ప్ర: మీరు మీ అభిమానుల సలహాను పాటించదలిచారా?

జ: ముమ్మాటికీ; ఇకపై హీరోయిన్ పాత్రలనే ఒప్పుకుంటాను.

వాంప్ రోల్స్ వెయ్యను

ప్ర: అంటే వాంప్‌గాని, డ్యాన్సింగ్ క్యారెక్టర్‌గాని వెయ్యరన్నమాట?

జ: నేను డ్యాన్సింగ్ పాత్రలు వెయ్యడం మాని చాలా రోజులైంది. ఇకపై వాంప్ రోల్స్ అంగీకరించను.

ప్ర: మీకు హిందీ ఫీల్డునుండి చాలా ఆఫర్స్ వచ్చాయట? నిజమేనా?

జ: వస్తున్నాయండి. మంచిపాత్ర అయితేనే ఒప్పుకోవాలనుకుంటున్నాను.

ప్ర: మీరు స్టంట్ దృశ్యాల్లో నటించడానికి 'డూప్'ను పెట్టుకుంటారా? లేక మీరే?

జ: స్టంట్ మాస్టర్ సలహా ననుసరించి నేనే ఫైట్ చేస్తాను. 'రౌడీరాణి' చూడలేదా. రివాల్వర్ ఫైరింగ్, ఛేజింగ్, హార్స్ రైడింగ్‌లో యెక్కడా 'డూప్'ను పెట్టలేదు

నాలుగు గంటలు మూర్ఛ

ప్ర: అలాంటి దృశ్యాల్లో పాల్గొన్న మీకు దెబ్బలేమీ తగలలేదా?

జ: ఒకటా, రెండా: ఒళ్ళంతా గాయాలే. ఒక రోజు నాలుగు గంటలసేపు స్పృహతప్పి పడిపోయాను. తెలివికు వచ్చేసరికి హాస్పిటల్ బెడ్‌మీద వున్నాను. సత్యనారాయణ నన్ను జీప్‌కు తగిలించి యీడ్చుకు వెళ్ళే ఘట్టంలో శరీరమంతా రక్తమయంగా కనిపించింది. రక్తాన్ని కళ్ళచూడగానే, మైకం వచ్చింది.

ప్ర: మీరు ప్రతిరోజూ ఎన్నిగంటలకు నిద్ర లేస్తారు? ఎప్పుడు సెట్లో వుంటారు?

జ: వేకువజామున నాలుగు గంటలకు నిద్రలేస్తాను. [illegible]యిదింటికి స్నానంచేసి, అయిదున్నరకు పూజచేసి, ఏడుగంటల కల్లా మేకప్‌తో సెట్లో రెడీగావుంటాను.

తీరిక రోజుల్లో

ప్ర: షూటింగు లేని రోజున ఏం చేస్తారు?

జ: మా అక్కగారి పాపతో ఆడుకుంటాను. సినిమా పాటలు రేడియోలో వింటాను. అభిమానులకు వుత్తరాలు వ్రాస్తాను. స్నేహితులకు ఫోన్‌చేస్తాను. షాపింగుకు వెళతాను.

ప్ర: మీరు యింటిపట్టున వుంటే ఏ డ్రస్సు వేసుకుంటారు?

జ: నైట్‌గౌన్ వేసుకుంటాను.

బ్రవున్ టైగర్

ప్ర: మీరు పెంచుతున్న కుక్కపిల్ల పేరు, రంగు చెప్పగలరా?

జ: టైగర్ (పేరు), బ్రవున్ (రంగు).

ప్ర: మీరు చేసేది షవర్‌బాతేనా? మీరు వాడేసోపు ఏది?

జ: షవర్‌బాతే, 'సింథాల్, సాండల్ వుడ్' వుపయోగిస్తాను.

వంకాయపులుసంటే యిష్టం

ప్ర: మీరు ఎక్కువగా ఇష్టపడి తినే అయిటమ్ ఏది?

జ: వంకాయ పులుసు అంటే చాలా యిష్టం.

ప్ర: కారు డ్రయివింగ్ వచ్చా?

జ: షుమారుగా వచ్చు. సిటీలో అంటే కాస్త భయమే.

ప్ర: మీరు కొలిచే దేముడెవరు?

జ: విఘ్నేశ్వరుడు, వెంకటేశ్వరుడు, ఈశ్వరుడు.

ప్ర: మీరు బాగా జరుపుకునే పండుగలేవి?

జ: తెలుగు సంవత్సరాది, వినాయక చవితి.

ప్ర: ఆభరణాలు పెట్టుకునే అలవాటుందా?

జ: లేదండి. ఒక్క చైను మాత్రమే ధరిస్తాను.

ప్ర: లాకెట్ గొలుసేనా?

జ: అవును. శ్రీకృష్ణుడి విగ్రహం వున్న లాకెట్ నా గొలుసులో యిమిడ్చి

(64వ పేజీ చూడండి)

సినిమా

డి. వి. ఎస్. లో రామారావు-వాణిశ్రీ

మంగమ్మశపథం, గండికోట రహస్యం చిత్రాలను నిర్మించిన శ్రీ డి. వి. ఎస్ రాజు ఫిబ్రవరి 15 న ఒక సముజ్వల సాంఘికాన్ని ప్రారంభిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వాన్ని కె. విశ్వనాథ్ నిర్వహించే ఈ చిత్రానికి టి. వి. రాజు సంగీతాన్ని, లాల్ ఛాయను, కళాధర్ శిల్పాన్ని చేపట్టారు. చిత్రంలో ఏడుపాటలుంటాయి. అన్నిపాటలను నారాయణరెడ్డి వ్రాశారు. ఫిబ్రవరి 6 నుండి 10 లోపల పాటలన్నీ రికార్డు చెయ్యబడుతాయి చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎన్. టి. రామారావు; వాణిశ్రీ, జగ్గయ్య, దేవిక, రాజనాల, అల్లు రామలింగయ్య, రాజబాబు పోషిస్తారు.

విఠల్ ప్రొడక్షన్స్‌లో విజయద్వయం

'యు పీపుల్
మైడియర్ ఎంగ్ పీపుల్
కావాలా యిచ్చుకోవాలి
మైలవ్‌యాజ్ ఎ సాంపిల్'

ఈపాటను నారాయణరెడ్డి వ్రాసారు. ఎల్. ఆర్. ఈశ్వరి సత్యం అధ్వర్యంలో జనవరి 9 న గోల్డెన్‌లో పాడింది. ఈపాట విఠల్ ప్రొడక్షన్స్‌వారి 'మిస్టరీ' చిత్రంలో వినిపిస్తుంది. ఈచిత్రానికి కథ మాటలను బెంపో రావు రచించారు. బి. వి. శ్రీనివాస్ నిర్మిస్తున్న ఈ క్రయిమ్ థిల్లర్‌ను కె. ఎస్. ఆర్. దస్ డైరెక్టు చేస్తున్నారు. చిత్రంలోని ముఖ్య భూమికలను విజయలలిత, జ్యోతిలక్ష్మి కిస్‌మిస్, విజయచంద్రుడు, సత్యనారాయణ, రాజబాబు-రావు గోపాలరావు. సి. హెచ్. క్రిష్ణమూర్తి ధరిస్తున్నారు. ఈ చిత్రంయొక్క షూటింగు జనవరి 27 న ప్రారంభమవుతుంది. అన్నపూర్ణా ఫిలిమ్స్ విడుదల.



కూతురు లాయర్, అని తెలుసుకుని ఆనందిస్తున్న తండ్రి.
('నిండుదంపతులు' లో ఒక దృశ్యం.)

సినిమా

గౌరీశేష పిక్చర్స్‌లో జగ్గయ్య, విజయనిర్మల

ప్రముఖ నిర్మాత ఎస్. భావనారాయణ కుమారుడు ఎస్. వి. నరసింహరావు గౌరీశేషు బ్యానర్‌ను స్థాపించి, ప్రథమ ప్రయత్నంగా ఒక ప్రయోజనాత్మక సాంఘిక కథను తెరకెక్కించే యేర్పాట్లను పూర్తి చేసారు. ఈ కథకు ఆదివిష్ణు సంభాషణలను నియమించారు. వరప్రసాదరావు డైరక్షన్‌లో తయారయ్యే యీ చిత్రంలో యిద్దరు బాలనటులు ముఖ్యభూమికలను ధరిస్తున్నారు. 'నేటి పిల్లలు రేపటి పౌరులు; పిల్లలు దైవస్వరూపులు; పిల్లలు సత్యసంధులు' అనే కథాంశంగొన్న ఈచిత్రానికి సత్యం సంగీత సారధ్యాన్ని, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తారు. చిత్రంలో కనిపించే ప్రధాన పాత్రలను జగ్గయ్య, గుమ్మడి, కృష్ణంరాజు, నాగభూషణం, అల్లురామలింగయ్య, రాజబాబు, మిక్కిలినేని, విజయనిర్మల, సూర్యకాంతం, హేమలతలు పోషిస్తారు. నవయుగ విడుదల.

విజయలక్ష్మి మూవీస్‌లో శోభన్, వాణిశ్రీ

'ఆడజన్మ' నిర్మాత జి. వి. ఎస్. రాజు ఫ్రిబవరినుండి మరొక చక్కటి ఫ్యామిలీ సెంటిమెంట్స్ నిండిన చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించారు. ఈ చిత్రానికి వి. రామచంద్రరావు దర్శకత్వాన్ని, కన్నప్ప ఛాయను, రమేష్‌నాయుడు సంగీతాన్ని నిర్వహిస్తారు. కథ, మాటలు భమిడిపాటివి. చిత్రంలో కనిపించనున్న ముఖ్యపాత్రలను శోభన్‌బాబు, సావిత్రి, వాణిశ్రీ, నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు పోషించగలరని తెలుస్తూంది.

ఒకే ఊళ్ళో వియ్యమందుతున్న హీరోలు!

వెండితెర ధ్వజస్తంభాలుగా విరాజిల్లుతున్న నాగేశ్వరరావు, రామారావులు ఒకేవూరికి వియ్యంకులుగ వెళ్లబోతున్నారు. ఆ వూరి పేరు కారంచేడు. నాగేశ్వరరావుగారి కూతురికి అత్తగారిల్లు, రామారావుగారి కుమారునికి మామగారిల్లు 'కారంచేడు' కావడం ఒక విశేషం. ఇద్దరు హీరోలకి వియ్యం ఒకేఊళ్లో కుదరడం ముదావహం.

—టి. ఆర్. ఎస్.

నవభారత్ మూవీస్‌లో అక్కినేని, కాంచన

ఈ సంస్థకు పి వి. సుబ్బారావు అండ్ పి. ఎస్. ప్రకాశరావు అధినేతలు. కథ, మాటలు గొల్లపూడి. తాతినేని రామారావు దర్శకత్వంలో జనవరి 16న షూటింగు ప్రారంభమైంది. సంగీతాన్ని



'మిడతంభొట్లు' లో ఒక దృశ్యం, రమాప్రభ, పద్మనాభల అభినయం.


వాలన పోషణ సరిగా చెయ్యండి
పిల్లలకు బోర్న్‌విటా ఇవ్వండి!
MONITOR
పిల్లల శక్తి చదువుల్లో ఆటల్లో త్వరగా హరింపు అయిపోతుంది. శక్తిని తిరిగి సమకూర్చటానికి ప్రతి దినం వారికి బోర్న్‌విటా ఇవ్వటం మంచిది. క్యాడ్‌బరిస్ తయారుచేసిన రుచికరమైన కోకో, పాలు, మాల్ట్ మరియు పంచదారల సంతులిత మిశ్రమం-బోర్న్‌విటా.
శక్తి, ఉత్సాహం మరియు
రుచికోసం క్యాడ్‌బరిస్ బోర్న్‌విటా!
Cadbury's
Bournvita
the ideal food drink for strength and vigour
450g net



'విచిత్ర దాంపత్యం'లో విజయనిర్మల ఆలోచనలు !

కలవతిరావు; ఛాయను, కళావిన్ని జి. వి. సుబ్బారావు నిర్వహించే యీ సాంఘికం లోని ముఖ్యపాత్రలను నాగేశ్వరరావు, సావిత్రి, పద్మనాభం, రామకృష్ణ, సత్య నారాయణ, ధూళిపాళ, సాక్షి రంగారావు, కాంచన, సూర్యకాంతం, రాజశ్రీ, అనిత పోషిస్తున్నారు. లక్ష్మి ఫిలింస్ విడుదల.

సినిమా పి. ఎస్. ఆర్. లో రామకృష్ణ

'విక్రమార్క విజయం'లో టైటిల్ రోల్‌ను ప్రతిభావంతంగా పోషించిన రామకృష్ణ జేమ్స్‌బాండ్ పాత్రను పి.ఎస్.ఆర్. పిక్చర్స్‌లో పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు. పింజల నాగేశ్వరరావు నిర్మిస్తున్న యాక్షన్ థ్రిల్లర్‌లో విజయలలిత నాయిక. ఇతర పాత్రల్లో సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, జ్యోతిలక్ష్మి కనిపిస్తారు. ఛాయను దేవరాజు, సంగీతాన్ని సత్యం నిర్వహిస్తారు.

సినిమా డైరీ

● జనవరి 5 నుండి 14 వరకు శాంతినిలయం వాహినిలో వైకుంటరామశర్మ ఆధ్వర్యంలో జరిగింది. శోభన్‌బాబు, ఎస్వీరంగారావు, చంద్రకళ, అంజలీదేవి, రావికొండలరావు, రాధా కుమారి, బేబిడాలీ పాల్గొన్నారు.

● హీరో క్రిష్ణ సమర్పిస్తున్న రెండవ చిత్రం యొక్క షూటింగు జనవరి 9 నుండి 11 వరకు కె. ఎస్. ఆర్. దాసు సారధ్యంలో వాహినిలో జరిగింది. క్రిష్ణ, విజయనిర్మల, సత్య నారాయణ, రామదాసు, ప్రభాకరరెడ్డి, జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

● విశ్వభారతి పిక్చర్స్ యొక్క అవుట్‌డోర్ మహాబలిపురం సమీపాన జనవరి 10 నుండి 13 వరకు జరిగింది. కె. ప్రత్యగాత్మ దర్శకత్వంలో నాగేశ్వరరావు, జమున, గుమ్మడి నటించారు.

● పూర్ణా ఆర్ట్ పిక్చర్స్ కూతురే కోడలు చిత్రం శ్రీఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.

● అన్నపూర్ణా ఫిలింస్ [పంపిణీ సంస్థ] విజయవాడలో జనవరి 14 న కోలాహలంగా ప్రారంభమైంది. కొన్ని వేలమంది యీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

● పి. ఎస్. ఆర్. పిక్చర్స్ నిర్మించే జేమ్స్‌బాండ్ చిత్రానికి కె. ఎస్. ఆర్. దాసు దర్శకుడు. నాయిక విజయలలిత. నాయకుడు రామక్రిష్ణ.

● అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రానికి పవిత్ర జీవితం అని పేరు పెట్టారు. శ్రీ డి. మధుసూదనరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి వి. మధుసూధనరావు దర్శకుడు.

● శ్రీ నాగదుర్గా ప్రొడక్షన్సు వారు నిర్మిస్తున్న శ్రీ దేవయాని కథ చిత్రానికి సంభాషణలు శ్రీ చిల్లర భావనారాయణ సమకూరుస్తున్నారు. నిర్మాత శ్రీ డి. చెన్నారెడ్డి.

శ్రీకృష్ణాంజనేయయుద్ధంలో రామారావు

'బాలనాగమ్మ' చిత్రనిర్మాతల్లో ఒకరయిన డి. ఎస్. రాజు, 'శ్రీకృష్ణాంజనేయ యుద్ధం' అనే పౌరాణిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సముద్రాల రామానుజాచార్య సంభాషణలను, టి. వి. రాజు సంగీతాన్ని సమకూర్చే ఈ చిత్రానికి సి. ఎస్. రావ్ దర్శకుడు. ముఖ్యపాత్రను ఎన్. టి. రామారావు పోషిస్తారు.

మీకు తెలుసా?

శ్రీ ఎం ఎస్ రెడ్డి 'నలదమయంతి' చిత్రాన్ని కలర్‌లో తీస్తారట నాయకుడు ఎన్. టి. రామారావు

శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ 'బంగారుబాబు' చిత్రాన్ని నిర్మిస్తారు. నాయకుడు నాగేశ్వరరావు.

హీరో క్రిష్ణ సమర్పించే రెండవ సాంఘికం పూర్తి రంగుల్లో నిర్మించబడుతూవుంది.

నిర్మాత సాంబశివరావు (నందమూరి) కుమారుడు మోటర్ యాక్సిడెంట్‌కు గురి అయ్యాడు (కాకినాడలో) ఇప్పుడు కోలుకుంటున్నాడు.

రవిచిత్రవారి క్రయిమ్ థ్రిల్లర్‌కు 'రివాల్వర్ రాణి' అని పేరు పెట్టారు.

చిరంజీవి చిత్రవారి 'పెంకిపిల్ల' చిత్రానికి బి. పద్మనాభం (హాస్య నటుడు) దర్శకుడు.

* * *

'ప్రేమజీవులు' చిత్రాన్ని (రషస్) కవి నారాయణరెడ్డిగారితో జనవరి 8 న ఫిలిమ్ ఛేంబర్‌లో చూచాను. ఈ చిత్రంలో నన్ను ఆకర్షించిన అంశాలు రెండున్నా

కటి ఎడిటింగు; రెండు రాజశ్రీ, నటన.

దర్శకత్వంలో మంచి స్పీడు వుండడమే గాక పాటల చిత్రీకరణలో ప్రత్యేకమైన నేర్పు కనిపించింది. రాజశ్రీ 'ప్రేమజీవులు' చిత్రంలో ఉన్నతమైన నటన్ను ప్రదర్శించింది. ఇప్పటివరకూ ఆమె నటించిన పాత్రలన్నింటికంటె 'ప్రేమజీవులు'లోని నాయికపాత్ర ఆమెకు ప్రేక్షకుల్లో ప్రత్యేక గౌరవాన్ని సంపాదించి పెడుతుంది. హీరో కృష్ణ చాలా అందంగా కనిపించాడు. బరువైన భూమికను కాంతారావు సునాయాసంగా నటించాడు. మనిషికి ప్రేమానురాగాలు యెంత అవసరమో, త్యాగనిరతికూడా అంతే అవసరమనే నీతిని ఈ చిత్రం ప్రబోధిస్తుంది.



'విచిత్రప్రేమ'లో రాజశ్రీ, రవిచందర్.

* * *

'శ్రీకృష్ణ విజయము' చిత్రం జనవరి 11 న విడుదలైంది. ఈ చిత్రంలో వసుంధర పాత్రధారిణి జయలలితకు బ్రహ్మాండమైన అప్లాస్ వచ్చింది. ఆమె మాట్లాడిన ప్రతిమాటను, ఆమె వేసిన ప్రతి అడుగును, ఆమె నవ్విన చిలిపినవ్వును ప్రేక్షకులు కరతాళధ్వనులతో స్వీకరించారు.

జమునకు అక్కినేని కాంప్లిమెంట్

ఇటీవల హీరో నాగేశ్వరరావును కలిసినప్పుడు, చిత్రపరిశ్రమకు సంబంధించిన అనేక విషయాలను గురించి చర్చించాను. ఆయనతో మాట్లాడుతుంటే, టైం సంగతే మరచిపోతాం. వాదనలేని చర్చకు ఎప్పుడూ రాదనే సిద్ధాంతం ఆయనది. ఏ సమస్య తీసుకున్నా, అక్కినేని దానిపై



వైజయంతిమాలకి కొయ్యతో చేసిన దీపపు సెమ్మెలని బహూకరిస్తున్న వాణిశ్రీ.

వాణిశ్రీ యింటికి వైజయంతిమాల విజయం

జనవరి 14న పెద్ద పండుగ. ఆరోజు వాణిశ్రీకి మాటాడేందుకేదు. ఉదయం అంతా బిక్కీన్లు యివ్వడంతో సరిపోయింది సాయంత్రం సినిమాకు వెళ్దామనుకుంది. ఇంతలో స్టార్టు చెయ్యబోతుంటే, మరొక పెద్దకారు వచ్చి ఆగింది. ఎవరబ్బా అని వాణిశ్రీ బావ ఆర్. కె. రాజు గేటుదగ్గరికి వచ్చారు. వైజయంతిమాల, ఆమె భర్త డాక్టర్ బాలిగర్లను చూచి విస్తుపోయాడు.

వాణిశ్రీ గేటు దగ్గరికి వచ్చి వైజయంతిని, వారిని సాదరంగా ఆహ్వానించింది. వైజయంతిమాల వెండుగా నవ్వుతూ 'మీనటన గురించి చాలా విన్నాను. మీరు అద్భుతంగా నటిస్తారని తెలిసింది. మీకు నా శుభాకాంక్షలు' అంటూ యింట్లోకి అడుగు పెట్టింది.

అతిథులు అవకాయను, ఆవడలను రుచి చూచారు. గంటసేపు తమాషా కబుర్లతో కాలం గడిపారు.

వాణిశ్రీ యిచ్చిన రెండు ఉడెన్ లాంప్సను వైజయంతి స్వీకరించింది. ఆమె యిచ్చిన కుంకుమ, తమలపాకులు, అరటి పండ్లను తీసుకుని 'విష్ యు గుడ్ స్పీడ్' అంటూ నిష్క్రమించింది.

—తిరుమల

సుదీర్ఘవర్ణనలు వెయ్యగలరు. ఆయన చెప్పేవన్నీ సమంజసంగా వుంటాయి. ప్రతి వ్యక్తిలోని మంచితనాన్నే, గొప్పతనాన్ని ఉన్నదున్నట్లుగా చెప్పే స్వభావం ఆయనది. నటి జమున 'పుత్తడిబొమ్మ' పూర్ణమ్మ' లాంటి చక్కటి చిత్రాలు నిర్మించారు. 'నా 'మాతృదేవత' నటి జమునగారు. చెల్లెలు లాంటిది. నా 'ప్రతిమ' కుటుంబ ముఖ్యమే

సినిమా

కాదు—చక్కటి గృహిణి కూడా' అని అన్నారు.

శ్రీ వెంకటేశ్వర వైభవం

ఈ చిత్రాన్ని చూచే అదృష్టం కలిగింది, 11 రీళ్ళున్న యీ చిత్రంలో తిరుమలగిరివాసుని వైభవమహిమ కన్నులపండువుగా చిత్రీకరించబడింది. సుప్రభాతం దగ్గర్నుండి, శయనింపుసేవవరకు జరిగే పూజాకార్యక్రమాన్ని, దీపధూపనైవేద్య ఆరాధనలను చూస్తుంటే మన హృదయం భక్తిపారవశ్యంతో పులకరిస్తుంది. ఆ ఏడుకొండలవాడిని చూడడానికి వేయికళ్ళయినా చాలవేమో. ఆ వెంకటాచలపతికి ఎంత బంగారం వుంది, ఎన్ని అమూల్యమైన ఆభరణాలున్నాయి— అబ్బబ్బ— ఆయనకున్న అలంకరణను వర్ణించడానికి మాటలు చాలవు. తొమ్మిదవ శతాబ్దంనుండి నేటివరకు ఆ దేవునికున్న ప్రాశస్త్యం, ప్రాభవం ఎంతటిదో 'శ్రీ వెంకటేశ్వర వైభవం' చిత్రం చూస్తే తెలుస్తుంది. తిరుమలకొండపైకి యెక్కడం యెలా? అక్కడ వెలసియున్న పుణ్యప్రదేశాలు ఎన్ని? అనేది అంశాలను తెలుసుకోగలం యీ చిత్రం చూస్తే. స్వామివారికి జరిగే ఉత్సవాలు, ఆయనకు జరిపే అర్చనలు, ఆయనకు నైవేద్యం యిచ్చే ప్రసాదాలు, ఆయనకు యిచ్చే మొక్కుబడులు తెలుసుకోగలం. దేవాలయంపైనున్న శిల్ప కళావైభవాన్ని, పావనాలవస్థల మహాత్మ్యాన్ని భక్తకోటికి చిత్రరూపంగా చూపిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ చంద్రశేఖరరెడ్డి కృషిని అభినందించాలి.

కృష్ణకోసం వేచి ఉన్న విజయశ్రీ

అది ఒక అధునాతనమైన క్లబ్బు. ఆ క్లబ్బులో నవనాగరిక దుస్తుల్లో తళతళ మెరసిపోతూ వుంది, ఒక అందాల యువతి. ఆమె ఎవ్వరు విజయశ్రీ అని తెలిసింది. ఆమె వయ్యారంగా నిలబడి, వెటకారంగా ఒక ఆజానుబాహువును చూస్తూ నిలబడింది ఆమె చిలిపి చూపులు విసురుతూ, విలాసంగా అటు యిటు విహరిస్తూ వుండింది. అంటే ఎవరికోసమో నిరీక్షిస్తుందన్న మాటేగా.

హీరో క్రిష్ణ 'టక్‌టక్'మంటూ శబ్దం చేస్తూ క్లబ్బులోకి వచ్చాడు. కోపంగా

జయశ్రీని సమీపించాడు. ఆ దిమ్మ నా యువకుడ్ని చూడగానే విజయశ్రీ ముఖం ఆనందంతో నిండిపోయింది. అతగాడ్ని తన ఆటపాటలతో అలరించింది.

'ఏమో, కోపమో

నేను చేసింది నీ కోసమే' అంటూ హీరో క్రిష్ణను తన బిగికౌగిలిలో యిముడ్చుకోవాలనుకున్న సమయంలో 'కట్' అన్న శబ్దం వినిపించింది. ఆ శబ్దం దర్శకుడు కె. వి. ఎస్. కుటుంబరావుది. ఈ నృత్యం మనోహరబాబు నిర్మిస్తున్న 'నమ్మకద్రోహులు' చిత్రంలో హైలైటుగ వుంటుంది.



ఇద్దరూ అతివాకేనా ? 'నమ్మక ద్రోహులు' చిత్రంలో రాజబాబు, చంద్రకళ.

రెగ్యులేషన్ ఏమైంది ?

ఇటీవల నిర్మాతలందరూ కలసి ఒక నటిగాని నటుడుగాని ఒకే సమయంలో తొమ్మిది చిత్రాలవరకే నటించాలి అనే రెగ్యులేషన్ను నిర్ణయించారు. ఈ కమిటీ చెప్పినట్లు యెవరయినా ఆచరిస్తున్నారా అని వాకబు చేశాను. నాగేశ్వరరావు, రామారావులు తప్ప తదితరు లందరికీ సగటున పండ్రెండు చిత్రాలున్నట్లు తెలుసుకోగలిగాము. ఈ రెగ్యులేషన్ పెట్టుటవల్ల నష్టపోయింది నిర్మాతలనికూడా తెలుసుకున్నాము. ప్రతినటి, నటుడు విపరీతంగా డిమాండ్ చేస్తున్నారు. ఎవ్వరు యెక్కువ డబ్బు యిస్తే, వాళ్లకు ప్రాముఖ్యత యిస్తున్నారు. ఆర్టిస్టులు తమ ... పెంచుతున్నారేగాని ఏం ...

నమ్మకాల్ని నిలుపుకోవాలి

కొత్త తారం వలెనే ఇవాళ దర్శకులు కొత్త వారు అనేక మంది చలన చిత్ర పరిశ్రమ లోకి అడుగు పెట్టారు. వారందరి పైనా పరిశ్రమా, ప్రేక్షకులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వారినుంచి ఉత్కృష్టమైన చిత్రాలు వస్తాయనే భావిస్తున్నారు. ఇందుకు మచ్చుకి, నటి వహీదా రెహమాన్ ఇటీవల కొత్త దర్శకులపై వెలిబుచ్చిన అభిప్రాయం విప్పుడు ఎంతో ముచ్చట వేస్తుంది.

వహీదా అనుభూతి

ఈ మధ్య లొకేషన్స్‌లో 'త్రిసంధ్య' షూటింగు పూర్తి చేసుకుని కేరళనుంచి తిరిగి వచ్చారు వహీదా రెహమాన్. ఆ చిత్రంపై ఆమెలో రేకెత్తిన భావాలను గురించి, ఒక ఆంగ్ల పత్రిక విలేఖరితో మాట్లాడుతూ 'ఆ చిత్రంమీద ఎలాంటి అనుభూతి కలిగిందో నేను ఖచ్చితంగా నిర్వచించలేను. మామూలు చిత్రాలకు మించినదీ కొంత భిన్నమయినదీ, అని తెలుసుకోగలిగాను. ఆచిత్రం ఫలితాలను చూడాలని నా కెంతో ఆతృతగా ఉంది—' అన్నారు వహీదా!

'త్రిసంధ్య' కథ: విశేషాలు

త్రిసంధ్య హిందీ, మళయాళ భాషల్లో, ఏకకాలంలో రాజమార్ బోస్ దర్శకత్వంలో నిర్మించబడ్డది. ఈ రెండు భాషల్లోను వహీదా రెహమాన్ నటించారు. ఆమె ఒక మళయాళ చిత్రంలో నటించడం ఇదే మొదటిసారి. ఈ చిత్రంలో చెప్పుకోదగిన తార ఆమె ఒక్కరే! 26 రోజుల్లో రెండు షెడ్యూల్స్‌లో నిర్మించారీ చిత్రాన్ని.

బాల్యంలో ప్రమాదానికి గురి అయి పక్షవాతంతో బాధపడుతున్న బావపట్ల తన మమతానుబంధాలను పెంచుకున్న ఒక విధవ స్త్రీ చుట్టూ తిరుగుతుంది, యీ చిత్రకథ! ఈ కథ వహీదా రెహమాన్‌కు ఎంతో నచ్చింది. అందుకే చాలా తక్కువ మొత్తానికి యీ చిత్రంలో నటించేందుకు అంగీకరించారామె.

అసాధారణ దృక్పథం కలిగిన చిత్రం

అసాధారణ దృక్పథం కలిగిన యీ చిత్రం— ముఖ్యకథ నలుపు తెలుపుల్లోను ఫ్లాష్‌బ్యాక్ రంగుల్లోను తీశారు. 'త్రిసంధ్య దర్శకుడు రాజమార్ బోస్‌పై ఆమె కెలాంటి అభిప్రాయం ఉన్నది? ఆయన అనుభవజ్ఞుడైన దర్శకుడు కాదు, ఆ శాఖకి కొత్తవాడు.

'ఆయన నేను నటించిన 'షాగూన్' చిత్రానికి కథ రాశారు. అంతవరకే ఆయన గురించి నాకు తెలుసు — అంటూ 'కాని, దర్శకుడుగా ఎంతో శ్రమ పడే వ్యక్తి, తను తీసే ప్రతి షాట్‌ని ఎంతో స్టడీ చేశారనీ, వాటిని చక్కగా ప్లాన్ చేసుకున్నారనీ నాకు 'అనిపించింది' చెప్పారామె.

ఎందుకు అవకాశం ఇవ్వకూడదు

త్రిసంధ్య మాత్రమే కాదు, ఇప్పుడామె నటిస్తున్న కొన్ని చిత్రాలకుకూడా కొత్తవారే దర్శకత్వం నెరపుతున్నారు. ఈ విషయం మీద ఆ ఆంగ్ల పత్రిక విలేఖరి 'కొత్త దర్శకుల చిత్రాల్లో నటించడం ఆర్టిస్ట్‌గా మీ స్టేటస్‌కి ఎఫెక్ట్ అవుతుందని మీరు ఆలోచించలేదా?' అని ప్రశ్నించాడు.

'అనుభవజ్ఞులయిన కొందరు పాత దర్శకులు తియ్యగా, ఈ మధ్య విడుదలయిన కొన్ని చిత్రాలలో నేను నవ్వుల పాలయ్యానని మీరు ఆలోచించలేదా? అంటూ' ఆ ప్రశ్నను త్రిప్పికొట్టారామె.. 'కనుక మనం కొత్తవాళ్ళకు ఎందుకు అవకాశం యివ్వకూడదు? వాళ్ళు తీసే చిత్రాలు చెడుగా ఉండవని నేను హామీ యివ్వగలను'—అన్నారు. వహీదా రెహమాన్.

నిలుపుకోవాలి మరి

ఆమె మాటలు చూస్తే కొత్త దర్శకులపై ఎంతటి ఆశ, నమ్మకం ఉన్నాయో ఆమెలో బోధపడుతుంది. ఆమెలోనే కాదు. పరిశ్రమలోని అందరి కళ్ళూ వారి మీద ఉన్నాయి. వారిపట్ల ఎన్నో నమ్మకాల్ని ఏర్పరచుకున్నారు. పరిశ్రమ ప్రేక్షకులు కలలుగనే ఆదర్శవంతమైన అద్భుత చిత్రాలు తీసి ఆ నమ్మకాల్ని నిలుపుకోవాలి వారు.

— మోహన్‌కుమార్

సినిమా

దారులు తను పెట్టుబడిని యిక్కు చెయ్యడం లేదు. రెండు సంవత్సరాల క్రితం చిన్న బడ్జెట్ పిక్చర్‌కి అయిదులక్షలు అయితే, యిప్పుడదే పిక్చర్‌కి ఏడు లక్షలు దాకా అవుతుంది. ఏడులక్షలు పెట్టి పిక్చర్ తీస్తే, గారంటీ ఒక్క లక్షలు కలెక్టు చెయ్యాలి లేకపోతే నిర్మాతకు అసలు కూడా మిగలదు. ఇదీ నేటి సినిమా పరిశ్రమలో వున్న వాస్తవ పరిస్థితి

—శ్రీనివాస్ ●

అవీ.. ఇవీ:

ప్రముఖ ఐంద్రజాలికుడు పి. సి. సర్కార్ మరణం

తన అద్భుతమైన ఇంద్రజాలంతో ప్రపంచాన్నంతటినీ ఆశ్చర్యానందాలలో ముంచెత్తిన ప్రముఖ ఐంద్రజాలికుడు ప్రొఫెసర్ పి. సి. సర్కార్ ఈ నెల 6 వ తేదీన జపాన్‌లో మరణించారు. ఆయనకి 61 సంవత్సరాలు. 1964 లో భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో ఆయన్ని సన్మానించింది. శ్రీ సర్కార్ రాయల్ ఏషియాటిక్ సొసైటీలో ఫెలోగా వ్యవహరిస్తూ రెండుసార్లు అమెరికా 'స్ఫింక్స్ గోల్డ్ ఏవార్డ్'ని అందుకున్నారు. శ్రీ సర్కార్ మంచి రచయిత కూడా. ఇంద్రజాలంపై డజను పుస్తకాలదాకా ఆయన రాశారు.

...విజయలలిత

(56 వ పేజి తరువాయి)

వాన్నాను.

స్నో పౌడరు వాడను

ప్ర: మీరు వుపయోగించే టాయిలెట్స్‌ను చెప్పగలరా?

జ: కుంకుమబొట్టు, స్నో, పౌడరు, లిప్‌స్టిక్‌లాంటి టాయిలెట్స్ జోలికిపోను.

ప్ర: ప్రేక్షకులకి మరొక మంచి హీరోయిన్ దొరికినట్టేనా?

జ: ఆ మాటను నా అభిమాన ప్రేక్షకులు అంటే అంతకంటే నాకు కావలసిందేముందండీ. అంతా ఆ దేవుడి ఆజ్ఞ ప్రకారం మంచయినా, చెడయినా జరుగుతూ వుంటుంది.

ఇంటర్‌వ్యూ—శ్రీనివాస్ ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.